జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | సోమవారం, 26 మే 2025 | సంపుటి: 18 | సంచిక: 79 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , వైశాఖ మాసము , ఉత్తరాయణము ,వసంత రుతువు , సూర్యోదయం : 05:55 AM , సూర్యాస్తమయం : 06:36 PM. దిన ఆనందాది యోగము : కాల దండ యోగము , ఫలితము: అపశకునములు , ప్రమాద సూచనలు.

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## దేశంలో పెరుగుతున్న కరోనా కేసులు

పలు రాష్ట్రాల్లో కేసులు నమోదు

దేశంలో మళ్లీ కొవిడ్-19 కేసులు కలకలం సృష్టిస్తున్నాయి. కరోనా కారణంగా శనివారం ఇద్దరు ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు వెల్లడించారు. మరోవైపు పలు రాష్ట్రాల్లో కేసులు నమోదు సంఖ్య

మిగతా1 2లో..

## తెలుగు రాష్ట్రాలకు వందే భారత్ స్లీపర్ రైళ్లు..!

తెలుగు రాష్ట్రాలకు కొత్త వందే భారత్ స్లీపర్ రైళ్లు రాబోతున్నాయ్. దేశవ్యాప్తంగా వందే భారత్ రైళ్లకు విశేష ఆదరణ లభిస్తున్న నేపథ్యంలో, కేంద్రం వీటి సేవలను మరింత విస్తరించేందుకుర రెడీ అయింది. త్వరలోనే వందే భారత్ స్లీపర్ రైళ్లు దేశ ప్రజల అందుబాటులోకి రానున్నాయ్. ఇందులో భాగంగా తెలుగు రాష్ట్రాలకు

మిగతా 2లో..

# సైనిక దళాల పారాక్రమం అద్భుతం

ఆపరేషన్ సిందూర్ తో భారతీయుల్లో పెరిగిన ఆత్మవిశ్వాసం

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు

ఎన్‌డీఏ పాలిత రాష్ట్రాల సీఎంలు, డిప్యూటీ సీఎంలతో భేటీ

మోదీ నాయకత్వాన్ని ప్రశంసిస్తూ సమావేశంలో తీర్మానం

ఆపరేషన్ సిందూర్ సందర్భంగా సైనిక దళాలు చూపిన పరాక్రమాన్ని, ఆ సమయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వాన్ని ప్రశంసిస్తూ ఎన్‌డీఏ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం ఓ తీర్మానాన్ని ఆమోదించింది. దీనిని ప్రతిపాదించిన మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిందే ఆపరేషన్ సిందూర్ భారతీయుల ఆత్మవిశ్వాసాన్ని పెంచిందని కొనియాడారు. ప్రధాని మోదీ ఎల్లప్పుడూ సైనిక దళాలకు మద్దతుగా నిలిచారని పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా ఉగ్రవాదులకు, వారిని పెంచిపోషిస్తున్న వారికి గట్టి గుణపాఠం చెప్పినట్లు తెలిపారు. ప్రధాని నరేంద్రమోదీ సారథ్యంలో చేపట్టిన ఆపరేషన్ సిందూర్, జాతీయ కుల గణనపై తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించినట్లు జేపీ నడ్డా చెప్పారు. ఆపరేషన్ సిందూర్‌లో సైనికదళాలు ప్రదర్శించిన ధైర్య సాహసాలను, పరాక్రమాన్ని ఈ సమావేశం ప్రశంసించినట్లు తెలిపారు.నీతీశ్ కుమార్ ప్రభుత్వం అందరికంటే ముందే చేసిన తీర్మానాన్ని దృష్టిలో ఉంచుకొని జాతీయ కులగణనపై తీర్మానం ఆమోదించాం. ప్రధాని మోదీ నిర్ణయాన్ని ప్రశంసించటంతోపాటు మద్దతు ఇవ్వాలని తీర్మానించాం. ఈ విషయాన్ని రాజకీయం చేయటం లేదని ఈ తీర్మానం ద్వారా స్పష్టంచేశాం. మిగతా 12లో..




## ఢిల్లీలో వర్ష బీభత్సం

ఈదురుగాలులతో కూడిన కుండపోత వర్షం

- నీట మునిగిన కార్లు, బస్సులు
- హైదరాబాద్‌లోనూ కుండపోత వర్షం
- ఈదురుగాలులతో వాన బీభత్సం
- లోతట్టు ప్రాంతాల్లో భారీగా వరద
- విస్తరిస్తున్న నైరుతి రుతుపవనాలు
- మరో మూడు రోజులు భారీ వర్షాలు!



దేశ రాజధాని దిల్లీని భారీ వర్షాలు ముంచెత్తాయి. శనివారం రాత్రి నుంచి ఈదురుగాలులతో కూడిన కుండపోత వర్షం కురిసింది. వర్షానికి పలు చోట్ల లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ప్రధాన కూడళ్లు జల దిగ్బంధంలో చిక్కుకుపోయాయి. అనేక ప్రాంతాల్లో రహదారులు నీటమునగడంతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. ధౌలా కువాన్, సుబ్రోతో పార్క్, నానక్ పురాలో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. దిల్లీ కంటొన్మెంట్ లోని లోతట్టు ప్రాంతాల్లో భారీగా వర్షం పడటంతో ఓ బస్సు, కారు వరద నీటిలో చిక్కుకుపోయాయి. ఈదురుగాలులతో కూడిన వర్షానికి అక్బర్ రోడ్డు సమీపంలో చెట్లు నేలకొరిగాయి. ఈ కారణంగా విద్యుత్ సరఫరాకు ఆటంకం ఏర్పడింది.ప్రతికూల వాతవారణం వల్ల దిల్లీకి పలు విమానాల రాకపోకలకు మిగతా 2లో..



# ముహూర్తం కుదిరింది?

పీసీసీ పదవుల భర్తీకి రంగం సిద్ధం

కేసీ వేణుగోపాల్‌తో సీఎం, పీసీసీ అధ్యక్షుడు భేటీ

పీసీసీ కార్యవర్గ కూర్పుపై గంటకు పైగా చర్చ

మంత్రివర్గ విస్తరణపైనా చర్చ!!

ఢిల్లీ లోథీ రోడ్డులోని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి(సంస్థాగత వ్యవహారాలు) కేసీ వేణుగోపాల్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ భేటీ అయ్యారు. ఈ భేటీలో ప్రధానంగా మంత్రి వర్గ విస్తరణ, పీసీసీ కార్యవర్గ కూర్పుపై గంటకు పైగా చర్చించారు. ముందు నుంచి పీసీసీలో బాహుబలి(జంబో) కమిటీకి ప్రాధాన్యమిస్తారనే ప్రచారం జరిగినా.. తాజా భేటీ సందర్భంగా 10-15% కోత విధించాలని కేసీ వేణుగోపాల్ సూచించినట్లు తెలిసింది. నలుగురు వర్కింగ్ ప్రెసిడెంట్ల విషయంలోనూ సామాజిక న్యాయాన్ని పాటించాలని ఆయన సూచించారని సమాచారం. ఇక తెలంగాణ మంత్రివర్గ విస్తరణ కూడా దాదాపుగా ఓ కొలిక్కి వచ్చినట్లు కనిపిస్తోంది. వారంరోజుల్లో మంత్రివర్గ విస్తరణతోపాటు.. పీసీసీ పదవుల భర్తీకి సంబంధించిన అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉన్నట్టు కాంగ్రెస్ వర్గాల ద్వారా తెలిసింది. కేసీ వేణుగోపాల్‌తో భేటీ సందర్భంగా కొత్తగా మంత్రివర్గంలో ఐదుగురికి చోటు కల్పించడంపై చర్చించినట్లు వర్గాలు చెబుతున్నాయి. కుల గణన, బీసీ రిజర్వేషన్లకు పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్ పార్టీ, అదేబాటలో మంత్రివర్గ విస్తరణలోనూ సామాజిక న్యాయాన్ని పాటించాలని నిర్ణయించినట్లు సమాచారం. ఐదు మంత్రి పదవుల్లో రెడ్డి సామాజిక వర్గానికి ఒకటి ఇవ్వాలని ఇప్పటికే నిర్ణయించగా, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు అవకాశం కల్పించాలని యోచిస్తున్నట్టు సమాచారం. అయితే.. ఓ సామాజిక వర్గానికి సంబంధించిన పదవిపై మాత్రం సందిగ్ధత నెలకొన్నట్టు ఏఐసీసీ వర్గాలు చెబుతున్నాయి. ఓసీ కేటగిరీలో రెడ్డి సామాజిక వర్గం నుంచి ఇద్దరికి అవకాశం కల్పించే అంశంపైనా చర్చించినట్లు తెలిసింది.

# కేసీఆర్‌తో కేటీఆర్ సమావేశం

ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో ప్రత్యేక భేటీ

కవిత లేఖ, వ్యాఖ్యలపై చర్చించినట్లు సమాచారం

జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవాలపైనా మంతనాలు



తెలంగాణ రాజకీయాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత లేఖ కలకలం రేపుతోంది. ముఖ్యంగా బీఆర్ఎస్ పార్టీలో ఏం జరుగుతోందని చర్చ మొదలైంది. మా మీద విమర్శలు తరువాత చేయండి, ముందు మీ కుటుంబంలో తలెత్తిన సంక్షోభమా.. లేక పార్టీలో తలెత్తిన సంక్షోభమా తేల్చుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు కాంగ్రెస్ నేతలు, మంత్రులు హితవు పలికారు. ఈ క్రమంలో మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమావేశం కావడం ప్రాధాన్యత సంతరించుకుంది.సిద్ధిపేట జిల్లాలోని ఎర్రవల్లి ఫామ్ హౌస్ కు వెళ్లిన కేటీఆర్ తన తండ్రి కేసీఆర్ తో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. కవిత లేఖ, ఆమె అసంతృప్తి, బీఆర్ఎస్ రజతోత్సవ సభలో బీజేపీపై విమర్శలు చేయకపోవడం, తనను నొప్పించిన, జైల్లో పెట్టి వేధించిన కమలం పార్టీకి ఎందుకు దగ్గరవుతున్నారనేలా మిగతా 2లో..

## మిల్లా మ్యాగీ ఆరోపణలపై రాష్ట్ర ప్రభుత్వం విచారణ

- శికాగోయల్ నేతృత్వంలో విచారణకు ఆదేశం
- మిల్లా మ్యాగీకి చేదు అనుభవంపై చింతిస్తున్నాం
- ఆరోపణలపై విచారణ చేపట్టాలి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

మిస్ వరల్డ్ 2025 పోటీలపై మిస్ ఇంగ్లండ్ మిల్లా మాగీ ఆరోపణలపై ప్రభుత్వం విచారణ చేపట్టింది. సీనియర్ ఐపీఎస్ అధికారిణి శికా గోయల్, రమా రాజేశ్వరి, సైబరాబాద్

మిగతా 12లో..

## 4 ట్రిలియన్ డాలర్ల ఆర్థికవ్యవస్థగా భారత్

ప్రపంచాన్ని ఏలుతామంటున్న భారత్, ఇప్పుడు మరో మైలురాయిని చేరుకుంది. విశ్వగురుగా మారతామన్న ఇండియా, మరో మెట్టును చేరింది. 140 కోట్ల మంది ఆకాంక్షలకు అద్దం పడుతూ, ఇప్పుడు ఆర్థికరంగంలో బాహుబలిగా


మిగతా 2లో..

# జూన్ 2 నుంచి స్లాట్ బుకింగ్

అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో చేసుకోవచ్చు

మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వెల్లడి

జూన్ 2వ తేదీన తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానాన్ని అమలులోకి తేనున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. ఇప్పటికే 47 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ప్రయోగాత్మకంగా స్లాట్ విధానంతో రిజిస్ట్రేషన్లు చేస్తున్నారు. మిగిలిన మరో 97 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమలు చేసేందుకు అవసరమైన ఏర్పాట్లను ప్రభుత్వం చేస్తోంది. రోజుకు వంద, అంతకంటే ఎక్కువ రిజిస్ట్రేషన్లు జరిగే తొమ్మిది సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అదనపు సిబ్బందిని నియమించేందుకు చర్యలు తీసుకుంటోంది. స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖను ప్రక్షాళన చేసి, మరింత మెరుగైన రీతిలో సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. మిగతా 2లో..



# సంపాదకీయం

## ప్రకృతిని రక్షించుకోవాలి

ధర్మో రక్షతి రక్షితః..ఇది భారతీయ సనాతన ధర్మం చెబుతోంది. ధర్మాన్ని మనం కాపాడితే అది మనలను రక్షిస్తుంది. అలాగే ప్రకృతిని మనం కాపాడుకుంటేనే మనకు మనుగడ ఉంటుంది. భారతీయ సనాతన ధర్మం అంతా ప్రకృతిని పూజించడం, జీవ వైవిధ్యం గురించి వివరించడం జరిగింది. గాలి,నీరు, భూమి, ఆకాశం, అగ్ని అని పంచభూతాలను పూజించాలన్నది అందుకే. అంటే ఇవి మనిషి మనుగడకు తోడ్పడుతాయి కనుక వాటిపట్ల మనం కృతజ్ఞతగా ఉండాలని భారతీయ సంస్కృతి చెబుతోంది. అంటే పూజించడమనే కాదు..రక్షించడం..కాపాడుకోవడం అన్న పరమార్థం ఉంది. చెట్టును, పుట్టను పూజించడం వెనక ఉన్న మర్మం కూడా ఇదే. జీవవైవిధ్యం అనగా భూమిపైగల వివిధ రకాల జీవజాతులను రక్షించుకోవడం. జీవవైవిధ్యం కానాడుకుంటేనే భవిష్యత్ తరాలకు అపారమైన విలువ కలిగిన ఆస్తిని కాపాడిన వారం అవుతాం. అందుకు ప్రధానంగా పంచభూతాలను రక్షించడం అలవాటు చేసుకోవాలి. ప్రకృతి విధ్వంసం మొదలైన తరవాతనే మానవాళికి ముప్పు ఏర్పడిందని గుర్తించాలి. కరోనాలాంటి వైరస్‌లు వచ్చినా తట్టుకునే స్థితిలో మనం లేమంటే..అందుకు మనం ప్రకృతిని నాశనం చేయడమేనని తెలుసుకోవాలి. మానవ తప్పిదాల కారణంగా లేదా విధ్వంసం కారణంగా జీవజాతుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయి జీవవైవిధ్యం నశించిపోతోంది. జీవవైవిధ్యం ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుని, జీవవైవిధ్యంపై ప్రజలలో అవగాహనను పెంచటానికి ఐక్యరాజ్యసమితి ప్రతి ఏటా మే22 న 'అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవాన్ని' జరుపు కోవాలని నిర్ణయించింది. మనం పూజా పునస్కారాలతో మన ప్రకృతిని కాపాడుకునే ప్రయత్నం చేశాం. దీనిని తరవాతి తరం వారు ఈ పూజలేంటని విస్మరిస్తూ వచ్చారు. అంటే మనకు జీవనాధారంగా ఉన్న ప్రకృతి విధ్వంసానికి పాల్పడుతూ వస్తున్నాం. భారతీయ సంస్కృతిలో జీవవైవిధ్యాన్ని పూజించటం, దైవస్వరూపంగా భావించటం గొప్పవిషయం. అందులో భాగంగానే చెట్లు,చేమ, పశుపక్ష్యాదులను పూజించటం జరుగుతోంది. జీవవైవిధ్యంలోని జీవజాతులు వివిధ రకాల సేవలను, ప్రయోజనాలను మానవ జాతికి, పర్యావరణానికి అందిస్తాయి. ఉదాహరణకు మానవులు, ఇతర జీవజాతుల జీవనక్రియలో భూమిపై విడుదల అయ్యే వ్యర్థ పదార్థాలను భూమిలోని సూక్ష్మజీవులు కృశింపచేసి భూమిని సారవంతం చేయుటలో కీలకపాత్ర పోషిస్తాయి. ఈ పర్యావరణ సేవలను కేవలం సూక్ష్మజీవులు మాత్రమే నిర్వహించ గలవు. జామకాయ, ఆపిల్, ఉసిరి, కూరగాయలు వంటివి ఆహారంగా పనికి వస్తాయి. అదేవిధంగా వేప, తులసి మొదలగువాటిని ఔషధాలుగా ఉపయోగపడుతున్నాయి. వివిధ జీవజాతులు ఒక నిర్దిష్టమైన పనికి లేదా పర్యావరణ సేవలకు ఉపయోగపడతాయి. అదేవిధంగా కొన్ని నిర్దిష్టమైన జంతువులు మాత్రమే మానవులు ఆహారంగా తినటానికి అనువైనవి. ఉదాహరణకు కోడిమాంసం, గొర్రె, పొట్టేలు మాంసం, జలచరాలు అయిన చేపలు మొదలగునవి తినటానికి అనువైనవి. ఇవి ఆరోగ్యానికి మంచిది. మానవ ఆహారం 80 శాతానికి పైగా మొక్కల ద్వారా అందుతోంది. ఆవు పాల ఉత్పత్తులు మానవ ఆరోగ్యానికి ఎంతో మేలుచేస్తాయి. ఆయుర్వేద వైద్య విధానంలో ఆవుపాల ఉత్పత్తులకు విశిష్ట స్థానం కలదు. ముఖ్యంగా చిన్న పిల్లలకి ఆవుపాలు ఎంతో మేలుచేస్తాయి. ఆవు నెయ్యి మెరుగైన జీర్ణక్రియ, రోగనిరోధక శక్తిని పెంచటమే కాక ముఖ్యమైన విటమిన్లను కలిగి ఉంటుంది. ఆవు పాల ఉత్పత్తుల ను హిందూమత పూజా కార్యక్రమాలలో, శుభ కార్యక్రమాలలో విరివిగా వాడడానికి కారణం ఇదే. భారతీయ సంస్కృతిలో ఆవు ఒక భాగం. ఆవు జీవవైవిధ్యంలో అత్యంత ప్రయోజనకరమైన జంతువు. ఆవు పాలే కాదు దాని పేడ, మూత్రం కూడా ప్రకృతి పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తుంది. జీవవైవిధ్యంలో ప్రముఖ పాత్ర వహిస్తున్న ఆవును చంపి మాంసాహారంగా తీసుకోవడం వల్ల మన ప్రకృతిని మనమే ధ్వంసం చేస్తున్నాం. ఆవును పూజించాలన్న ఓ బృహత్తర కార్యక్రమం వెనక కేవలం జీవవైవిధ్య పాత్ర ఉందని చెప్పాలి. ఈ క్రమంలో పశుమాంసానికి అలావాటు పడడం వల్ల వాటి ఉత్పత్తి తగ్గిపోతోంది. పాలు ఇచ్చే సాధు జంతువులు అయిన గేదె,ఆవులు సంఖ్య తగ్గిపోవటం వలన డిమాండ్‌కు తగినవిధంగా పాల ఉత్పత్తి ఉండటం లేదు. జీవవైవిధ్యం నశిస్తే మానవ జాతి కూడా నశిస్తుంది. పర్యావరణ సేవలు, ఆరోగ్య ప్రయోజనాలు, గ్రామీణ ఆర్థిక అభివృద్ధికి తోడ్పడుతున్న పశువులను మాంసంగా వినియోగించరాదన్న డిమాండ్ వెనక ఉన్న పరామర్థాన్ని గుర్తించాలి. గోవును పూజించాలన్న పూర్వీకుల ఆచారం వెనక ఎంతటి పరిశోధన ఉందో గమరనించాలి. మాంసాహారం తప్పు కాదు. కానీ సమాజానికి అత్యంత అవసరమైన జంతువులను తినడం సరైనది కాదు. ప్రజలు జీవవైవిధ్యానికి ఏది ముఖ్యమో, ఆహారానికి ఏది అవసరమో శాస్త్రీయంగా ఆలోచించాలి. జీవవైవిధ్యం మనుగడ సాగించగలదు. తద్వారా మానవాళి భూమిపై ఆనందంగా జీవనం కొనసాగించగలదు. జీవవైవిధ్య విధ్వంసం వల్లనే కరోనా వైరస్, సార్స్, ఎబోలా వంటి వ్యాధులు జంతువుల నుంచి మానవులకు సంక్రమిస్తున్నాయి. జీవవైవిధ్యం కోల్పోతే లేదా విధ్వంసానికి గురయితే మానవులు ఆరోగ్యంతో సహా అన్నింటినీ కోల్పోతారు. కాబట్టి, జీవవైవిధ్యాన్ని కాపాడుకోవాలి. ప్రకృతి వనరులను కేవలం పారిశ్రామిక అవసరాలు తీర్చే వ్యాపార వస్తువులుగా చూడరాదు. మానవుని అనాలోచిత చర్యల వల్ల వాతావరణంలో కలుగుతున్న మార్పులు తోడయి, భూమ్మీద నివశిస్తున్న కోట్లాది జీవరాశుల మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. ప్రకృతి వనరులను విచ్చలవిడిగా వినియోగించుకుంటూ, కలుషితాలను తిరిగి ప్రకృతిలోకి విడుదలచేయటం జరుగుతున్నది. నిత్యం పెద్దయెత్తున్న వెదజల్లబడుతున్న కలుషితాలు, విడుదలవుతున్న కర్బన ఉద్గారాల వల్ల భూవాతావరణం గతంలో ఎన్నడూ లేనంతగా వేడెక్కుతుంది. పెరుగుతున్న భూతాపం, భూమ్మీద నివశిస్తున్న సకల జీవరాశుల మనుగడను తీవ్ర సంక్షోభానికి గురి చేస్తుంది. అందుకే మానవ మనుగడలో అత్యంత కీలకమైన పాత్రను పోషించిన జీవరాశలను రక్షించు కోవాల్సిన భాద్యత సమస్త మానవాళిపైన ఉంది. అభివృద్ధి పేరుతో మానవుడు సాగిస్తున్న పర్యావరణ వినాశకర కార్యక్రమాల వల్ల జీవవైవిధ్యం అత్యంత వేగంగా విధ్వంసానికి గురవుతున్నది. దీనికి మనమే రక్షకులుగా నిలవాలి. పర్యావరణాన్ని కాపాడాలి. ప్రకృతిని రక్షించుకోవాలి. అప్పుడే మానవమనుగడ సాగుతుంది.

## దిల్లీలో వర్ష బీభత్సం

మొదటిపేజీ తరువాయి..

ఆలస్యం అవుతోంది. దాదాపు 180కు పైగా విమానాలు ఆలస్యంగా నడుస్తుండగా, మరో మళ్లించినట్లు అధికారులు వెల్లడించారు. దీంతో ప్రయాణికులకు అడ్వైజరీ జారీ చేసింది ఎయిర్‌పోర్టు. విమానాల సమయాలను సంబంధిత వెబ్‌సైట్లలో చెక్ చేసుకోవాలని సలహా ఇచ్చింది. అటు ఎయిరిండియా, ఇండిగో కూడా ప్రయాణికులను అప్రమత్తం చేశాయి. తాజా అప్‌డేట్‌లను ఎప్పటికప్పుడు చెక్ చేసుకోవాలని చెప్పాయి. అంతకుముందు శనివారం అర్ధరాత్రి కురిసిన వర్షానికి దిల్లీ నగరాన్ని విమానాశ్రయానికి అనుసంధానించే ప్రధాన అండర్‌పాస్ జలమయమైంది. ఫలితంగా డజన్ల కొద్దీ కార్లు, బస్సులు నీటమునిగాయి. ముఖ్యంగా రానున్న కొన్ని గంటల్లో ఉ



రుములు, మెరుపులతో కూడిన అతి భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. గంటకు 70 నుంచి 80 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీస్తాయని అంచనా వేసింది. మరోవైపు రుతుపవనాల రాకతో కేరళలో భారీ ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురుస్తున్నాయి. పలుచోట్ల చెట్లు,విద్యుత్ స్తంభాలు నేలకూలాయి. రోడ్లన్నీ వరద నీటితో జలమయమవ్వగా రాకపోకలు నిలిచిపోయాయి. ఈ క్రమంలోనే కాసర్‌గోడ్, కన్నూర్, కోజికోడ్, వయనాడ్, మలప్పురం జిల్లాల్లో అధికారులు రెడ్ అలెర్ట్ ప్రకటించారు. మిగిలిన అన్ని జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ ప్రకటించారు. వచ్చే నాలుగు రోజులు కేరళలో భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నట్లు భారత వాతావరణ విభాగం హెచ్చరించింది. అత్యవసరమైతే తప్ప ప్రజలు ఇళ్లు వదిలి రావద్దని సూచించింది. మహారాష్ట్ర, రాజస్థాన్‌లో కూడా వర్షాలు కురుస్తున్నాయి.

కాగా నైరుతి రుతుపవనాల ఆగమనం ప్రభావం హైదరాబాద్‌పై తీవ్రంగా ఉంది. దాని కారణంగా రోజు వర్షాలు పడుతున్నాయి. తాజాగా శనివారం మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయి. హైదరాబాద్‌తోపాటు తెలంగాణ జిల్లాల్లో వర్షం పడింది. ఈదురుగాలులతో కూడిన వాన బీభత్సం సృష్టిస్తోంది. భారీ వర్షాలతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సాయంత్రం పూట కురవడంతో కొంత ఉద్యోగులు ఇబ్బందులు పడ్డారు. కొన్ని ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. హైదరాబాద్‌లో కుండపోత వర్షం కురిసింది. ఈదురుగాలులతో కూడిన వాన బీభత్సం సృష్టించింది. హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో గాలివాన పడింది. జూబ్లీహిల్స్, పంజాగుట్ట, బంజారాహిల్స్, మాదాపూర్, గచ్చిబౌలి, బేగంపేట, అమీర్‌పేట ప్రాంతాల్లో ఉరుములుమెరుపులతో భారీ వర్షం కుమ్మేసింది. లోతట్టు ప్రాంతాల్లో భారీగా వరద చేరింది. దీంతో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. వాహనదారులు కొంత ఇబ్బందులు పడ్డారు. కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ, జేఎన్టీయూ, ప్రగతినగర్, మూసాపేట్, వై జంక్షన్, సుమిత్ర నగర్ పరిసర ప్రాంతాలలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. నల్లటి మబ్బులు కమ్ముకున్న నిమిషాల్లోనే భారీ వర్షం పడింది. ఉదయం నుండి ఎండ తీవ్రతతో ఇబ్బంది పడ్డ ప్రజలు ఒక్కసారిగా వచ్చిన మార్పుతో ఉపశమనం పీల్చుకున్నారు. పలుచోట్ల వర్షం వల్ల వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఇక ముషీరాబాద్, ఆర్టీసీ క్రాస్ రోడ్డు, ఇందిరా పార్క్, రాంనగర్, చిక్కడపల్లి వివిధ ప్రాంతాల్లో కూడా వర్షం కురిసింది.జిల్లాల్లో కూడా మోస్తరు నుంచి భారీ వర్షాలు పడ్డాయి. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో వర్షం పడడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కాగా ఈ వర్షాలతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో ధాన్యం నీటిపాలవుతోంది. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడుస్తుండడంతో రైతుల ఆరుగాల కష్టం వరదపాలైంది. ధాన్యం మొలకెత్తడంతో రైతులు కష్టం వృథా అయిపోతోంది. ప్రభుత్వం వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. నైరుతి రుతుపవనాలు దేశంలోని పలు ప్రాంతాలకు విస్తరించాయి. పశ్చిమ మధ్య, తూర్పు మధ్య అరేబియా సముద్రంతో పాటు కొన్ని ప్రాంతాలకు, కర్ణాటకలోని కొన్ని ప్రాంతాలకు, గోవా అంతటా మహారాష్ట్రలోని కొన్ని ప్రాంతాలు, పశ్చిమ మధ్య, ఉత్తర బంగాళాఖాతంలోని మరికొన్ని ప్రాంతాలు మిజోరాంలోని కొన్ని ప్రాంతాలు, మణిపుర్, నాగాలాండ్‌లోని కొన్ని ప్రాంతాలకు నైరుతి రుతుపవనాలు విస్తరించాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది.మరట్వాడ, ఉత్తర అంతర్గత కర్ణాటక వద్ద ఉన్న అల్పపీడనం ఇవాళ ఐఎస్‌టీ వద్ద కొనసాగుతోందని వాతావరణ కేంద్రం పేర్కొంది. ఇది రాబోయే 24 గంటల్లో నెమ్మదిగా తూర్పు వైపునకు కదిలి క్రమంగా బలహీనపడే అవకాశం ఉందని వాతావరణ శాఖ సంచాలకులు విడుదల చేసిన ఓ ప్రకటనలో తెలిపారు. రాగల మూడు రోజులు రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో భారీ వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని వెల్లడించారు. రాష్ట్రంలోని కొన్ని జిల్లాలలో భారీ వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ మూడు రోజులు రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో కూడిన ఈదురు గాలులు వీస్తాయని, అలాగే ఈదురుగాలులలో కూడిన వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్ర సంచాలకులు వివరించారు.

## దేశంలో పెరుగుతున్న కరోనా కేసులు

మొదటిపేజీ తరువాయి..

ఎక్కువగా ఉన్నట్లు తెలిపారు. కొవిడ్-19తో మహారాష్ట్రలోని థాణెలో 21 ఏళ్ల యువకుడు మృతి



చెందగా, బెంగళూరులో 84 ఏళ్ల వృద్ధుడు శనివారం ప్రాణాలు కోల్పోయారు. మృతి చెందిన ఇద్దరికీ ఇతర అనారోగ్య సమస్యలు ఉన్నాయని అధికారులు తెలిపారు. కేరళ, తమిళనాడు, మహారాష్ట్ర, కర్ణాటక, దిల్లీలో కరోనా కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయని అధికారులు తెలిపారు. థాణెలో శనివారం కొత్తగా 8 కేసులు నమోదయ్యాయి. ప్రస్తుతం మహారాష్ట్రలో 18 కరోనా యాక్టివ్ కేసులు ఉన్నాయని అధికారులు చెప్పారు. వీరిలో 17 మంది తమ హోం క్వారంటైన్‌లో ఉండి చికిత్స తీసుకుంటున్నారని, ఒకరు మాత్రమే ఆస్పత్రిలో ఉన్నట్లు అధికారులు తెలిపారు. నోయిడాకు చెందిన 55 ఏళ్ల మహిళకు కూడా కరోనా సోకింది. ప్రస్తుతం ఆమె హోం క్వారంటైన్‌లో ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. మధ్యప్రదేశ్‌లో కొత్తగా రెండు కేసులు వెలుగులోకి వచ్చాయి. అలాగే ఉత్తరాఖండ్‌లోనూ కరోనా కేసులు రెండు నమోదైనట్లు అధికారులు తెలిపారు. చార్‌ధామ్ యాత్ర సందర్భంగా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు.ఇక మే నెలలో ఇప్పటివరకు ఒక్క కేరళలో అత్యధికంగా 273 కొవిడ్ కేసులు వెలుగుచూశాయి. అటు దిల్లీలో 23 మందికి కరోనా సోకింది. ఆంధ్రప్రదేశ్‌లో నాలుగు కేసులు, తెలంగాణలో 1 కేసు నమోదయ్యాయి. అయితే, క్రియాశీలకంగా ఉన్న కేసుల్లో రోగుల పరిస్థితి సాధారణంగా ఉందని అధికారులు చెబుతున్నారు. అందరూ ఇంటి దగ్గరే ఉంటూ చికిత్స తీసుకుంటున్నారని పేర్కొన్నారు. కరోనా కేసులపై కేంద్ర ఆరోగ్యశాఖ కార్యదర్శి సమీక్షించారు. చాలా కేసుల్లో తీవ్రత అంతగా లేదని అధికారులు చెబుతున్నారు.కొత్తగా నమోదు అవుతున్న కేసుల్లో ఎన్‌బీ.1.8.1, ఎల్ఎఫ్.7 అనే రెండు కొత్త కొవిడ్ సబ్ వేరియంట్లను భారత్‌లో గుర్తించామని ఇండియన్ సార్స్ కరోనా వైరస్-2 జీనోమిక్స్ కన్సార్టియం (ఇన్సాకాగ్) వెల్లడించింది. ఎన్‌బీ.1.8.1 కొవిడ్ సబ్ వేరియంట్‌కు చెందిన ఒక కేసు ఏప్రిల్‌లో తమిళనాడులో బయటపడగా, ఎల్ఎఫ్.7 కొవిడ్ సబ్ వేరియంట్‌కు చెందిన నాలుగు కేసులు మేలో గుజరాత్‌లో నమోదైనట్లు ఇన్సాకాగ్ తెలిపింది. చైనా సహా ఆసియాలోని పలుదేశాల్లో కరోనా కేసులు పెరగడానికి ఈ సబ్ వేరియంట్లే కారణమవుతున్నాయని పేర్కొంది. ఈ సబ్ వేరియంట్ల వల్ల దేశంలో నమోదవుతున్న కరోనా కేసుల సమాచారాన్ని ఎప్పటికప్పుడు సేకరించి విశ్లేషిస్తున్నామని వెల్లడించింది.

# కేసీఆర్‌తో కేటీఆర్ సమావేశం

మొదటిపేజీ తరువాయి..

కవిత లేఖలోని అంశాలపై చర్చించేందుకు కేసీఆర్, కేటీఆర్ భేటీ అయ్యారు. ఈ అంశాలతో పాటు తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు, బీఆర్ఎస్ పోరాట ఫలితంగా రాష్ట్ర అవతరణ అని నిర్వహించాల్సిన కార్యక్రమాలపై సైతం వీరు చర్చించనున్నారని సమాచారం.ఎమ్మెల్సీ కవిత తన తండ్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు ఇటీవల రాసిన లేఖ బహిర్గతమైంది. అమెరికా నుంచి తిరిగొచ్చిన ఆమె శంషాబాద్ ఎయిర్ పోర్టులో మీడియాతో మాట్లాడుతూ.. కేసీఆర్ దేవుడన్నారు. కానీ ఆయన చుట్టూ దెయ్యాలు ఉన్నాయని చెప్పడం రాజకీయంగా కలకలం రేపింది. కవితకు పార్టీలో ప్రాధాన్యం తగ్గిందా, లేక తనను అరెస్ట్ చేసి జైల్లో పెట్టించిన బీజేపీని బీఆర్ఎస్ ప్లీనరీలో ఏం అనలేదని ఆవేదన వ్యక్తం చేశారా అని చర్చ జరగుతోంది.బీఆర్ఎస్ పార్టీలో ప్రజాస్వామ్యం ఉందని, ఎవరైనా తమ పార్టీ అధినేత దృష్టికి తమ అభిప్రాయాలు తీసుకెళ్లే స్వేచ్ఛ ఉందన్నారు కేటీఆర్. పార్టీ అధినేత కేసీఆర్‌కు ఎమ్మెల్సీ కవిత రాసిన లేఖపై మీడియా అడిగిన ప్రశ్నపై కేటీఆర్ శనివారం స్పందించారు. గత ఎన్నికల్లో ఓటమి తరువాత పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా నేతలతో వరుస సమావేశాలు నిర్వహించి, వారి నుంచి అభిప్రాయాలు తీసుకున్నట్లు గుర్తుచేశారు. కొందరు నేతలు తమ అభిప్రాయాలను లేఖ ద్వారా తెలిపారని, మరికొందరు నేతలు చిట్టీలు రాసిచ్చి, వాటిని కేసీఆర్‌కు అందజేయాలని కోరినట్లు కేటీఆర్ తెలిపారు. తమ పార్టీలో అధినేత దృష్టికి విషయాలు తీసుకెళ్లేందుకు వ్యవస్థ ఉందని, నేతలు ఉన్నారని పేర్కొన్న కేటీఆర్.. కొన్ని విషయాలు అంతర్గతంగా మాట్లాడుకుంటేనే మంచిదని.. దానిపై అనవసర రాద్ధాంతం అవసరం లేదన్నారు. తెలంగాణకు పట్టిన శని రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వమని.. వాళ్ల నుంచి రాష్ట్ర ప్రజలకు పట్టిన పీడ వదిలించడమే బీఆర్ఎస్ ముందున్న ఏకైక లక్ష్యమన్నారు. నేషనల్ హెరాల్డ్ కేసులో ఈడీ ఛార్జిషీటులో సీఎం రేవంత్ రెడ్డి పేరు చేర్చడం రాష్ట్ర ప్రజలకు అవమానకరం అన్నారు. పార్టీలో ఏ సమస్యా లేదని, కాంగ్రెస్, బీజేపీ దోస్తీని రాష్ట్ర ప్రజల ముందుంచడం తమ లక్ష్యమన్నారు. మరోవైపు, జూన్ 2వ తేదీన తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పార్టీ ఆధ్వర్యంలో ఏ విధంగా నిర్వహించాలనే దానిపై కూడా వీరి మధ్య చర్చలు జరిగాయని తెలుస్తోంది. కాగా, కేటీఆర్ ఈ నెల 28వ తేదీన అమెరికా పర్యటనకు వెళ్లనున్నారు. జూన్ 1న అక్కడ నిర్వహించే ఓ కార్యక్రమంలో ఆయన పాల్గొంటారు. ఈ నేపథ్యంలో, అమెరికా పర్యటనకు ముందే రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల నిర్వహణకు సంబంధించిన పార్టీ కార్యక్రమాలపై ఒక స్పష్టమైన కార్యాచరణను రూపొందించేందుకే కేసీఆర్‌తో కేటీఆర్ చర్చించినట్లు పార్టీ వర్గాలు అంటున్నాయి.

## తెలుగు రాష్ట్రాలకు వందే భారత్ స్లీపర్ రైళ్లు..!

మొదటిపేజీ తరువాయి..

శుభవార్తగా, మొదటి విడతలోనే రెండు వందే భారత్ స్లీపర్ రైళ్లకు గ్రీన్ సిగ్నల్ రాబోతున్నట్లు తెలిసింది.ప్రయాణ మార్గం: న్యూఢిల్లీ నుంచి సికింద్రాబాద్ మధ్య నడిచే ఈ వందే భారత్ స్లీపర్ రైలు




ఆగ్రా క్యాంట్, గ్వాలియర్, ఝాన్సీ, భోపాల్, ఇటార్సి, నాగపూర్, బల్హార్షా, కాజిపేట్ జంక్షన్ స్టేషన్ల మీదుగా ప్రయాణిస్తుంది. సమయం: రాత్రి 8:50 గంటలకు న్యూఢిల్లీ నుంచి బయలుదేరి మరుసటి రోజు రాత్రి 8:00 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. విజయవాడ నుంచి తిరుపతి మీదుగా బెంగళూరు వరకు ఈ వందే భారత్ స్లీపర్ రైలు సేవలు అందించనుంది.

ఇదే కాకుండా విజయవాడ నుంచి అయోధ్య, వారణాసి వంటి ప్రదేశాలకు వందే భారత్ సర్వీసులు ప్రారంభించే అవకాశముందని సంబంధిత అధికారుల వర్గాల ద్వారా తెలిసింది. వందే భారత్ రైళ్ల ద్వారా ముఖ్య నగరాలకు వేగవంతంగా ప్రయాణం చేసేందుకు వీలువుతుంది. అలానే.. ప్రయాణం కూడా సౌకర్యవంతంగా ఉంటుంది. ఇంకా మరిన్ని మార్గాల్లో వందే భారత్ సేవలను ప్రారంభించేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోంది. ఈ రెండు సర్వీసులపై అధికారిక ప్రకటన త్వరలో వెలువడనుంది. రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు ఇవి మంచి ఉపయుక్తంగానే ఉంటాయని చెప్పాలి.

## 4 ట్రిలియన్ డాలర్ల ఆర్థికవ్యవస్థగా భారత్

మొదటిపేజీ తరువాయి..


మారుతోంది.ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా భారత్ అవతరించింది. ఈ క్రమంలోనే జపాన్‌ను అధిగమించింది ఇండియా. 4 ట్రిలియన్ డాలర్ల ఆర్థికవ్యవస్థగా భారత్ ఎదిగింది. నిన్నటి నీతిఆయోగ్ సమావేశంలో భారత ఆర్థికవృద్ధికి సంబంధించిన %Xవీఖీ% గణాంకాలను నీతిఆయోగ్ %జజుూ% సుబ్రహ్మణ్యం వివరించారు. ఇప్పుడు ప్రపంచంలో టాప్ త్రీ ఆర్థికవ్యవస్థల్లో అమెరికా, చైనా, జర్మనీ ఉన్నాయి. 2047కల్లా మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా ఎదుగుతామని ప్రధాని మోదీ చెబుతూ వస్తున్నారు. ఇందుకు తగినట్లు నీతిఆయోగ్ సమావేశంలో వికసిత్ భారత్ లక్ష్యాలను వివరించారు ప్రధాని మోదీ. ఆపిల్ ఫోన్ల తయారీ అమెరికాలోనే జరగాలన్న ఆ దేశ ప్రెసిడెంట్ డోనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యలకు నీతిఆయోగ్ సీఈఓ స్పందించారు. సుంకాలు ఎంత విధిస్తారన్న దానిపై ఇంకా అనిశ్చిత నెలకొంది. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా భారత్.. ఆపిల్ ఫోన్లను చౌకగా తయారు చేయగల దేశంగా ఉంటుందని సుబ్రహ్మణ్యం తెలిపారు. కాగా, సెకండ్ రౌండ్ ఆఫ్ అసెట్ మానిటైజేషన్ పైప్‌లైన్‌ను సిద్ధం చేస్తున్నామని, ఆగస్టులో దీనిని ప్రకటిస్తామని కూడా ఆయన చెప్పారు.




# జూన్ 2 నుంచి స్లాట్ బుకింగ్

మొదటిపేజీ తరువాయి..

మొదటి దశలో స్లాట్ విధానాన్ని అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించిన సర్కార్, ఆ దిశగా ఇప్పటికే కసరత్తును కొనసాగిస్తోంది. స్లాట్ విధానం అందుబాటులోకి తీసుకురావడం వల్ల ఆస్తుల క్రయవిక్రయాలకు సమయం ఆదా అవడంతో పాటు అవినీతి రహితంగా, పారదర్శకత పెరగడంతో పాటు మెరుగైన, వేగవంతమైన సేవలు అందుబాటులోకి వస్తాయని ప్రభుత్వం భావిస్తోంది. ప్రయోగాత్మకంగా నిర్వహిస్తున్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఎదురైన ఇబ్బందులను అధిగమించేందుకు అధికారులు త్వరితగతిన చర్యలు చేపట్టారు.స్లాట్ బుకింగ్ విధానంతో రిజిస్ట్రేషన్ ప్రక్రియ మరింత సులభతరమవుతుంది. ఉదయం 10 గంటల 30 నిమిషాల నుంచి మధ్యాహ్నం 1 గంటల 30 నిమిషాల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు స్లాట్ బుకింగ్ సేవలు అందుబాటులో ఉంటాయని అధికారులు చెబుతున్నారు. ఆస్తుల క్రయవిక్రయదారులు స్లాట్ బుకింగ్ తర్వాత డిపార్ట్‌మెంట్ పోర్టల్‌లో పూర్తి వివరాలు అందుబాటులోకి వస్తాయి. ప్రజలకు వేగవంతమైన, సమర్థమైన సేవలందించడమే లక్ష్యంగా సంస్కరణలు అమలు చేయాల్సిన బాధ్యత అధికారులదేనని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. వంద, అంతకంటే ఎక్కువ డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ జరిగే పటాన్‌చెరు, యాదగిరిగుట్ట, గండిపేట, ఇబ్రహీంపట్నం, సూర్యాపేట, జడ్చర్ల, మహబూబ్ నగర్, వనపర్తి, గద్వాల్ తదితర చోట్ల అదనపు సబ్ రిజిస్ట్రార్లతో పాటు సిబ్బందిని నియమిస్తున్నట్లు తెలిపారు.నిషేధిత జాబితాలోని ఆస్తులను ఎట్టి పరిస్థితుల్లో రిజిస్ట్రేషన్ జరగకుండా పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. భూ భారతి తరహాలో ప్రత్యేకంగా ఒక పోర్టల్‌ను ఏర్పాటు చేశారు. నిషేధిత ఆస్తుల వివరాలను అందులో పొందుపరిచినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడైనా నిషేధిత జాబితాలోని భూమిని రిజిస్ట్రేషన్ చేస్తే క్షణాల్లో హైదరాబాద్ లోని స్టాంప్స్, రిజిస్ట్రేషన్ ప్రధాన కార్యాలయంలో తెలిసిపోయేలా పటిష్ఠ వ్యవస్థను ఏర్పాటు చేశారు. ఎవరైనా అధికారులు నిషేధిత భూములను రిజిస్ట్రేషన్ చేసినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.






## టీజీ ఈసెట్ ఫలితాలు విడుదల

తెలంగాణ ఈసెట్ ఫలితాలు విడుదల అయ్యాయి. ఉస్మానియా యూనివర్సిటీ ప్రాంగణంలో తెలంగాణ ఉన్నత విద్యామండలి ఛైర్మన్ వి.బాలకిష్టా రెడ్డి ఫలితాలు విడుదల చేశారు. వి టీజీ ఈసెట్ పరీక్ష మే 12న జరిగింది. 18,998 మంది విద్యార్థులు పరీక్ష రాశారు. పాలిటెక్నిక్, బీఎస్సీ మ్యాథ్స్ విద్యార్థులు లేటరల్ ఎంట్రీ ద్వారా బీటెక్, బీ ఫార్మసీ, కోర్సుల్లో చేరేందుకు ఈ నెల 12 న నిర్వహించిన ఈ సెట్ పరీక్షలో మొత్తం 18,998 మంది వీటికోసం పరీక్షలు రాసినట్లు బాలక్రిష్ణ రెడ్డి చెప్పారు. విడుదల చేసిన ఫలితాల్లో బీఎస్సీ మ్యాథ్స్‌లో మొదటి ర్యాంక్‌ను సంతోష్ కుమార్ సాధించారు. కెమికల్ ఇంజినీరింగ్ లో మొదటి ర్యాంక్ లెంక తేజ సాయికు రాగా, సివిల్ ఇంజినీరింగ్‌లో గోల్కొండ నిఖిల్ కౌశిక్, కంప్యూటర్ సైన్స్, ఇంజినీరింగ్‌లో శ్రీకాంత్, ఎలక్ట్రానిక్స్ , కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ మొదటి ర్యాంక్ కట్లే రేవతి ఎలక్ట్రికల్ , ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్‌లో మొదటి ర్యాంక్ కాసుల శ్రావణి. ఎలెక్ట్రానిక్స్, ఇన్స్ట్రుమెంటేషన్ ఇంజినీరింగ్‌లో రాపర్తి చందన, మెకానికల్ ఇంజినీరింగ్‌లో పోతూ గంటి కార్తిక్ మెటలర్జికల్ ఇంజినీరింగ్‌లో మొదటి ర్యాంక్ తోట సుబ్రహ్మణ్యం సత్తా చాటారు.

# రాజకీయాల్ని పక్కనపెట్టి రైతుకు న్యాయం జరిగేలా తడిసిన ధాన్యం కొనుగోలు చేయాలి





**ఖానాపూర్ మే 25 (ప్రజాజ్యోతి) :** ప్రకృతి వైపరీత్యానికి సుడిగాలి వర్షంలో తడిసిన ధాన్యాన్ని రాజకీయాలు పక్కన పెట్టి రైతుకు న్యాయం జరిగేలా కొనుగోలు చేయాలని నిర్మల్ జిల్లా ఖానాపూర్ నియోజకవర్గ రైతాంగం కోరుతోంది రెక్కలు ముక్కలు చేసుకొని ఆరుగాలం పండించిన పంట చేతి కచ్చి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో చేర్చడం జరిగిందని అన్నారు అయితే నిర్వాహకుల అశ్రద్ధ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఆలస్యం కావడంతో ప్రకృతి కన్నెర్రతో అకాల వర్షంతో తడిసి ముద్దయిన ధాన్యాన్ని రైతాంగం చూసి కన్నీరుగా మున్నేరుగా విలపించారు ప్రభుత్వపరంగా మార్కెట్ కమిటీ పిఎసిఎస్ డీసీఎంఎస్ లతోపాటు ఐకెపి స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా ఎక్కడికక్కడ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిన సరైన పర్యవేక్షణ లేకపోవడం వల్ల జాప్యం జరిగిందని రైతులు ఆరోపించారు దీనికి రోడ్ ఎక్కి ధర్నా రాస్తారోకోలు చేసినరైతాంగానికి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ స్థానిక ఎమ్మెల్యే బొజ్జు పటేల్ హామీ ఇచ్చిన మేరకు ప్రతి గింజను కొనుగోలు చేస్తామన్న మాట నిలుపుకోవాలని అన్నారు అయితే దీనికి తోడు ప్రతిపక్ష ఇతరత్రా పార్టీలు మద్దతు తెలపడం బాగా ఉన్న అది హద్దులు దాటి నేరారూపణ అధికార పక్షం పై వేయకుండా పక్క త్రోవ పట్టకుండా రైతాంగానికి అన్యాయం జరగకుండా చూడాలని రైతులు కోరుతున్నారు. కొనుగోలు కేంద్రాలు ఎక్కువ అయినా పర్యవేక్షణ లోపం రైతుకు శాపంగా మారిందన్నారు.

**రైతాంగం కూడా శ్రద్ధ వహించాలి :**

ప్రకృతి పరంగా పాలకుల నిర్లక్ష్యం మూలంగా నష్టం కలుగుతున్న రైతాంగం కూడా కాశిత శ్రద్ధ వహించి కేంద్రాలకు తెచ్చిన ధాన్యాన్ని తూకం జరిగే వరకు అక్కడే వేచి ఉండి వర్ష వాతావరణం సూచించినట్లయితే వెంటనే అక్కడి నిర్వాహకులతో గోనె సంచులు తాడిపత్రిలను తీసుకోవలసిన బాధ్యత కూడా తనపై ఎంతైనా ఉందని ప్రభుత్వపరంగా గోనే సంచులు తాడిపత్రిలు షాటేజీ అవుతే పంటను కాపాడుకోవాల్సిన బాధ్యత కూడా ఒకింత రైతాంగం పై ఉందని కొంతమంది రైతులు వ్యాఖ్యానించారు. ఎన్నో కష్టనష్టాలకోర్చి పంట చేతికొచ్చే వరకు వేచి చూసిన రైతాంగం కొంతమంది ధాన్యాన్ని కేంద్రానికి చేర్చడంతో పని అయిపోయింది.

అనుకోవడం కూడా పొరపాటునని పరిశీలకులు భావిస్తున్నారు అధిక మొత్తంలో ధాన్యం రావడంతో తూకం వేయడంలో ఆయా ధాన్యం కేంద్రాల నిర్వాహకులు కూడా రైతన్నలకు నష్టం కలిగేలా నిర్లక్ష్య ధోరణి వహించడం సరికాదని ఇప్పటికైనా నిర్మల్ జిల్లాతో పాటు ఖానాపూర్ నియోజకవర్గంలో తడిసి ముద్దయిన ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో జిల్లాకు చెందిన శాసనసభ్యులు పవర్ రామారావు పటేల్ ఏలేటి మహేశ్వర్ రెడ్డి అధికార పార్టీ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఎంపీ మేడం నగేష్ లతో పాటు ఆయా ప్రాంత వివిధ పార్టీలకు చెందిన రాజకీయాల కచ్చితంగా ప్రజాప్రతినిధులు తాజా మాజీలు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సంబంధిత మార్కెట్ వ్యవసాయ అధికారులు చొరవ తీసుకొని రైతాంగాన్ని ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని కోరుతున్నారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

**- విత్తనాల పట్ల రైతులు అవగాహన కలిగి ఉండాలి**

**- జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**ఆదిలాబాద్ బ్యూరో మే 25, (ప్రజా జ్యోతి) :** జిల్లాలో అమాయక రైతుల నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠి న చర్యలు తీసుకుంటామని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజ ర్షి షా హెచ్చరించారు. గ్రామీణ ప్రాంతాలలో రైతులు విత్తనాల పట్ల అవగాహన కలిగి ఉండాలని ఆయన సూచించారు. ఎక్కడైనా నకిలీ విత్తనాలు అమ్మినట్టు అను మానం వస్తే తక్షణమే ఫిర్యాదులు చేయాలని సూచించారు. జిల్లాలో ఇప్పుటి వరకు 15 లక్షల పత్తి విత్తన పాకెట్లు వివిధ మండలాలలోని డీలర్ ల వద్ద అందుబాటులో ఉంచడం జరిగినదని, అలాగే 55000 మేట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. రైతులు ప్రత్తి విత్తనా లను, ఎరువులను కనుగోలు చేసేటప్పుడు పలు సూచనలు పాటించాలన్నారు. విత్తనాలను ఎరువులు అధీకృత డీలర్ నుండి మాత్రమే కను గోలు చే యాలని అన్నారు. కను గోలు చేయునపుడు రసీ దును విధి గా పోందాలని, రసీదును, విత్త న ప్యాకెట్ ను పంట కాలం పూర్తి అయ్యే వరకు భద్రపరు చాలని అన్నారు. గ్రామాలలో అమ్మే నకిలి విత్తనాలను, లూస్ విత్తనాలను ప్రభుత్వం నిషేదించిన బిజి-3 (కలుపు మందు తట్టుకొనే ) విత్తనా లను, మిశ్రమ ఎరువులు, గ్లై ఫోసేట్ అను కలుపు నివారణ మందును రైతులు కొనుగోలు చేయకూడదని అన్నారు. ఎవ రైనా డీలర్లు గాని వ్యక్తులు గా ని నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయించిన చట్టం ప్రకారం కఠి న చర్యలు తీసుకుంటామని చె ప్పారు. రైతులు విత్తనాల గు రించి అవగాహన కలిగి ఉండ టం చాలా అవసరం. ఇది వారి పంట దిగుబడిని పెంచుతుం దని, వారి ఆదాయాన్ని పెంచ దం తో పాటు సాగును మరిం త సమర్థవంతంగా చేస్తుందని, విత్తనాల నాణ్యత, రకాలు, నిల్వ , వాటిని ఎలా ఉపయో గించాలనే దానిపై అవగాహన కలిగి ఉండటం రైతులకి చాలా ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు.

**విత్తనాల అవగాహన యొక్క ప్రాముఖ్యత:పంట దిగుబడి :** నాణ్యమైన విత్తనాలు మంచి పంట దిగుబడిని ఇస్తాయి, ఫ లితంగా రైతుల ఆదాయం పెరుగుతుంది.సాగు సమర్థ వంతం: విత్తనాల రకాలు, సాగు పద్ధతులు , యాజమా న్య పద్ధతులు, అవసరమైన జాగ్రత్తల గురించి అవగాహన కలిగి ఉండటం ద్వారా రైతులు తమ సాగును మరింత సమర్థ వంతంగా చేయగలరు.

**ఆదాయం :** అధిక దిగుబడి వల్ల రైతుల ఆదాయం పెరుగుతుంది, ఇది వారి జీవన ప్రమాణాన్ని మెరు గుపరుస్తుంది.

**భవిష్యత్తు తలసమావేశం :** విత్తనాలకు సంబంధించిన అవగాహన రైతుల భవిష్య త్తుల సమావేశం కోసం అవస రమైన జ్ఞానాన్ని ఇస్తుంది.

**విత్త నాల అవగాహన కోసం రైతు లు ఏమి చేయాలి :** ముందుగా నాణ్యమైన విత్తనా లు ఎంచు కోవాలన,నకిలీ విత్తనాలు లేదా నాసిరకం విత్తనాలు పంట దిగుబడిని తగ్గి స్తాయి, రైతుల ఆర్థిక నష్టాలకు కారణమవుతాయి. విత్తనాల రకాలు, సాగు పద్ధతులను తెలుసుకోవాలని,ప్రతి పం టకు అనువైన విత్తనాల రకాలు, సాగు పద్ధతులను తెలు సుకోవడం ముఖ్యమని, విత్త నాలను జాగ్రత్తగా నిల్వ చేయా లని, విత్తనాలు నిల్వ చేసే విధానం వాటి నాణ్యతను ప్ర భావితం చేస్తుందని అన్నారు. ప్రభుత్వం, ఇతర సంస్థల ద్వా రా అందించబడే అవగాహన కార్యక్రమాలలో పాల్గొనాలని, వ్యవసాయ శాఖ , ఇతర సంస్థలు రైతులకు విత్తనాల గురించి అవగాహన కల్పించే కార్యక్రమాలను నిర్వహిస్తాయి.

**విత్తనాల అవగాహన పెంపు దల కోసం కొన్ని కార్యక్రమాలు :** రైతులకు నిర్వహిస్తున్నారు. వ్యవసాయ శాఖ ,ఇతర సంస్థ లు రైతులకు విత్తనాల గురించి అవగాహన కల్పించే సదస్సు లను నిర్వహిస్తాయి.

**విత్తన నమూనాలకు పరీక్ష :** విత్తన నాణ్యతను నిర్ధారించ డానికి విత్తన నమూనాలకు పరీక్షలు నిర్వహిస్తారు. రైతు లను విత్తన ఉత్పత్తి గురించి శిక్షణ ఇవ్వడం ద్వారా వారు తమ సొంత విత్తనాలను ఉ త్పత్తి చేయగలరు.

**నకిలి విత్తనాలు కొని రైతులు మోసపోవద్దు :** నకిలీ విత్తనాలు కొని రైతులు నష్టపోవద్దన, ప్రభుత్వ అను మతులు ఉండి, గుర్తింపు ఉన్న నాణ్యమైన విత్తనాలను కొను గోలు చేయాలన్నారు. విత్తనా లు కొనుగోలు చేసే సమయం లో ఒరిజినల్ బిల్లు తీసుకో వా లన్నారు.వాన కాలంలో పత్తి సీజన్ సమీపిస్తున్న తరుణం లో నకిలీ విత్తనాల విత్తనాల దందా జిల్లాలో జోరుగా సాగు తున్న నేపథ్యంలో నకిలీ విత్త నాలపై టాస్క్'ఫోర్స్' నిఘా లో నకిలీ పత్తి విత్తనాలకు అడ్డు కట్ట వేసేందుకు టాస్క్ఫోర్స్ బృందాలు, స్థానిక పోలీసులు, వ్యవసాయశాఖ అధికారులతో కలిసి అడ్డుకట్ట వేసేందుకు కృషి చేస్తున్నారని కలెక్టర్ తెలిపా రు. ఈ సందర్భంగా శనివారం నుండల టాస్క్ ఫోర్స్ టీమ్ ఇచ్చోడ లో విశ్వసనీయ సమా చారం మేరకు నకిలి విత్తనాలు అముతున్నారనే సమాచారం తో ఇస్లాంనగర్ గ్రామంలో జాదవ్ గజానంద్ అనే వ్యక్తి నకిలి విత్తనాలు కలిగి ఉన్నాడని వెతుకగా అయన ఇంటి వద్ద 09 నకిలి నిత్తన పాకెట్లు తిలా ల్ 56 దొరికాయి. ఇంక ఎవరె వరికి ఈ నకిలి పిత్తనాలు అ మ్మి నారు అని విచారణ చేయ గా కోకస్ మన్కుర్ గ్రామం నకు చెందిన ఇద్దరు వ్యక్తులకు మొ త్తం 18 ప్యాకెట్లు అమ్మినట్లు అంగీకరించాడు. ముండల టాస్క్ ఫోర్స్ టీం కోకస్ మ న్నూర్ గ్రామంలో విచారణ చే యగా కాండ్లి శీవకునూర్ వద్ద 06 ప్యాకెట్లు, (విక్రాంత్ 96.0, లోప్సిపల్స్ 2 రిపిందర్ నది 12 ప్యాకెట్లు విక్రాంత్ 4 జి లభిం చాయి. మొత్తం 27 ప్యాకెట్ల ను స్వాధినపరుచుకొని జాద వ్ గజానంద్ ను విచారించగా ఆడావ్ రవికాంత్ (గ్రామం ము క్రా(బి) మహారాష్ట్ర నుంచి. వీటిని జాదవ్ గజానంద్ ద్వారా అమాయక రైతులకు అమ్ము తున్నట్లు గుర్తించారు. తదుపరి ఆడన్ రవికాంత్ పరారీలో ఉన్నాడు. అతనిని విచారిస్తే మరిన్ని వివరాలు బయట కా స్తాయి, ఇచ్చోడ పోలీస్ స్టేషన్‌లో వీరిపైన కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. కావున నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

## రాజురా కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అబ్దుల్ మజీద్




**ఖానాపూర్ మే 25 (ప్రజాజ్యోతి) :** ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆదేశాల మేరకు రాజురాలో వరి గోనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ వైస్ చేర్మెన్. అబ్దుల్ మాజిద్ తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యంలో పరిశీలించారు. తడిచిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామన్నారు రైతులు నిరాశ చెంద కూడదని చెప్పారు అధికారులతో మాట్లాడి గన్ని బ్యాగ్ లు ఇవ్వాలని తూకం అయినా వడ్లను వెంటది వెంట లారీలతో తరలించాలని కోరారు జరిగినది. ఇ కార్యక్రమనికి అద్వాలా శంకర్. మాజి సర్పంచ్ చిన్నం రవీందర్ మాజి ఎంపీటీసీ సంజీవ్ మార్కెట్ డైరెక్టర్ నారాయణ రెడ్డి మాజి సర్పంచ్ నిమ్మ రాజేందర్ భీక్ సింగ్ ఫారిత్ గ్రామస్తులు రైతులు తదితరులు పాల్గోన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదుకు వినూత్న ప్రయోగాలు చేయాలి




**ఖానాపూర్ మే 25(ప్రజాజ్యోతి) :** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతం పెరగాలంటే ప్రతి ఉపాధ్యాయులు "బెస్ట్ ప్రాక్టీసెస్ " (వినూత్న కార్యక్రమాలు) చేపట్టాలని నిర్మల్ జిల్లా ప్రప్రథమ రాష్ట్రపతి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత వాల్టొ కిషన్ అన్నారు నిర్మల్ లోని నారాయణ ఓలంపియాడ్ స్కూల్ లో జరిగిన వృత్యంతర శిక్షణలో జీవ శాస్త్రం టీచర్లను ఉద్దేశించి ప్రసంగించారు. తాను ప్రాథమిక పాఠశాలలో టీచర్‌గా పని చేసినప్పుడు 100% విద్యార్థులు నమోదు కోసం బడికి వెళ్దాం,బడి పిలుస్తోంది రా, మొదలగు వినూత్న కార్యక్రమాలు చేపట్టి 100% విద్యార్థులు నమోదు సాధించానని వాల్టొ కిషన్ తెలిపారు. 1998 లో టీచర్ వృత్తిలో చేరిన నుండి నేటికి ఏ పాఠశాలలో పని చేసిన ప్రజల భాగస్వామ్యంతో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేసానని, నిరుపేద విద్యార్థులకు విద్య సామాగ్రిని అందజేసానని అన్నారు. చదువులో ప్రతిభ చూపిన విద్యార్థులు కు ప్రోత్సహక బహుమతులు అందజేసానని ఇలాంటి కార్యక్రమాల ద్వారా ప్రభుత్వ పాఠశాలకు విద్యార్థులు చేరిక జరుగుతుందని వాల్టొ కిషన్ తెలిపారు. ఈ కార్యక్రమం లో జీవ శాస్త్రం డిస్ట్రిక్ట్ రిసోర్స్ పర్సన్స్ డి.మోహన్ రావు, పి.గంగ ప్రసాద్, జి. సుభాష్,బాలకృష్ణ, విజయ్ కుమార్ లు పాల్గొన్నారు.

## విద్యాతో ఆదివాసీ జీవితాల్లో వెలుగు

**- స్టడీ సర్కిల్ వేడుకల్లో ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్**





**ఖానాపూర్ మే 25( ప్రజా జ్యోతి) :** విద్యతోనే ఆదివాసుల జీవితాలకు వెలుగు నిస్తుందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. ఆదివారం గుడిహత్నూర్ మండల కేంద్రంలోని మాన్నాపూర్ గిరిజన వనరుల కేంద్రం వద్ద నిర్వహించిన కొమరం భీం స్టడీ సర్కిల్ రజతోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. ఆదివాసులను ఉన్నత విద్యానందించాలనే దృఢ సంకల్పంతో నాడు కొమరం భీం స్టడీ సర్కిల్ స్థాపించి,ఎందరో విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధనలు నేర్పి ప్రయోజకులుగా తీర్చిదిద్దారని తెలిపారు. స్టడీ సర్కిల్లో చదివి ఉద్యోగాలు సాధించిన వాల్లు రాబోవు భవిష్యత్తు తరాలకు సహాయ సహకారాలు అందించాలన్నారు. సంస్కృతి సంప్రదాయాలను కాపాడుతూనే భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ఆదివాసుల విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దడానికి వేణుగోపాల్ చేస్తున్న కృషి చిరస్మరణీయమన్నారు. ప్రతి పేద వాడి గుండెల్లో నిలిచిపోతారన్నారు. స్టడీ సర్కిల్లో ఏ సమస్యలున్న వాటి పరిష్కారానికి తనవంతు కృషి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఆదివాసీ విద్యార్థుల కోసం సీఎం రేవంత్ రెడ్డి తో మాట్లాడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏకలవ్య ఫౌండేషన్ సభ్యులు,కొమరం భీం స్టడీ సర్కిల్ సభ్యులు,పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఖానాపూర్‌లో ఆపరేషన్ సిందూర్ దిగ్విజయ యాత్ర

**ఖానాపూర్ మే 25 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో సోమవారం సాయంత్రం 6 గంటలకు జరిగే ఆపరేషన్ సింధూర్ దిగ్విజయ యాత్ర విజయవంతం చేయాలని విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ లు ఒక సంయుక్త ప్రకటనలో కోరారు జాతీయవాదులు రాజకీయాల పార్టీలకతీతంగా సైనికుల ధైర్య సాహసాలకు కృతజ్ఞతగా ఈ యాత్రలో పాల్గొనలని అన్నారు అయితే ఖానాపూర్ మండల కేంద్రంలో జరిగే యాత్రలో కడం పెంబి దస్తురాబాద్ మండలాలకు చెందిన భారత పౌరులు పాల్గొనాలని కోరారు

ప్రశాంతంగా ముగిసిన గ్రామ పాలన అధికారుల (జిపిఓ) నియామక పరీక్ష

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, మే 25, (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా కేంద్రంలోని స్థానిక చాణక్య హై స్కూల్ లో ఆదివారం రోజున గ్రామ పాలన అధికారుల నియామకానికి సంబంధించిన పరీక్షను ప్రశాంత వాతావరణంలో నిర్వహించారు. ఈ పరీక్షకు మొత్తం 105 మంది అభ్యర్థులు హాజరుకావాల్సి ఉండగా, అందులో 96 మంది అభ్యర్థులు హాజరయ్యారు. 9 మంది గైర్హాజరయ్యారు. పరీక్ష నిర్వహణ, పర్యవేక్షణ కోసం అన్ని ఏర్పాటు ముందస్తుగా పూర్తిగా చేపట్టామని అధికారులు తెలిపారు. కేంద్రంలో ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్ష ముగిసిందని వెల్లడించారు.

## ప్రశాంతంగా గ్రామ పరిపాలన అధికారుల నియామకం పరీక్ష

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**




**ఆదిలాబాద్ బ్యూరో మే 25, (ప్రజా జ్యోతి) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా నిర్వహించన రాత పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ఈ పరీక్షలను జిల్లా కేంద్రంలోని ఎస్పి, జిల్లా కలెక్టర్, ఎప్పటి కప్పుడు పరీక్ష కేంద్రాలకు వెళ్లి పర్యవేక్షించారు. మావల మం డలం నలంద డిగ్రీ కళాశాల లో ఏర్పాటు చేసిన గ్రామపాలన అధికారుల రాత పరీక్ష కేంద్రం ను ఆదివారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా సందర్శించి పరీక్ష రాస్తు న్న అభ్యర్థుల హాజరు శాతాన్ని పరిశీలించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ శ్యామలాదే, వి, ఆర్‌డిఓ వినోద్ కుమార్, తదితరులు ఉన్నారు.




## నకిలీ విత్తనాలపై ఉక్కుపాదం

**- బేల మండలంలో ఇద్దరిపై కేసు నమోదు, ఒకరి అరెస్ట్**

**- 10 కిలోల లూజ్ నకిలీ విత్తనా లు, 26 నకిలీ విత్తన ప్యాకెట్ల స్వాధీనం**

**- అమాయక ప్రజలు రైతులే టా ర్గెట్ గా విత్తనాలు అమ్ముతు న్న వ్యక్తులు**

**- జిల్లా ఎస్పీ ఆదేశాలతో టాస్క్ ఫోర్స్ స్పెషల్ ఆపరేషన్**

**- నకిలీ విత్తనాలపై ఎలాంటి సమాచారం ఉన్న సిసిఎస్ ఇ న్స్పెక్టర్ 8712659965 కు సమాచారం అందించాలి**

**- ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవ న్ రెడ్డి**



**ఆదిలాబాద్ బ్యూరో మే 25, (ప్రజా జ్యోతి) :** నకిలీ విత్తనాలను జిల్లాలో పూర్తిగా అరికట్టేందుకు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎ స్ ఆదేశాల మేరకు ప్రత్యేక టాస్క్ ఫోర్స్ బృందం ఏర్పడి ప్రత్యేక తనిఖీలను నిర్వహి స్తుందని, అందులో భాగంగానే ఆదివారం జైనథ్ పోలీసులు బేల మండల కేంద్రంలోని సిరి సన్న గ్రామంలో అమాయక ఆదివాసి రైతులను ప్రజలను మోసం చేస్తూ నకిలీ విత్తనాల ను అమ్ముతున్నారనే విశ్వస నీయ సమాచారం మేరకు దా డి చేయగా సిర్సన్న గ్రామం నం దు నిందితుడు ఎండి కుర్షిద్ %రీ/శి% ఎండి కాలిక్ సిర్సన్న గ్రా మం బేల మండలం, వద్ద ఐదు కిలోల లూజ్ నకిలీ విత్తనాలు, 23 నకిలీ విత్తన ప్యాకెట్లు ల భించినట్లు ఆదిలాబాద్ డిఎ స్పి ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు. ఇతనిని విచారించగా ఇతను తన బావ మహారాష్ట్ర లో నివ సిస్తున్న నిందితుడు మహ మూద్ వద్ద 10 కిలోల లూజు నకిలీ విత్తనాలు, 26 ప్యాకెట్ల నకిలీ విత్తనాలు కొనుగోలు చేసినట్లు తెలిపారు. నిందితు డిని విచారించగా ఇతడు అ మాయక రైతులైన బేల మండ లం బాది గ్రామ లో జలపతి అని రైతుకి ఐదు కిలోల నకిలీ విత్తనాలను 13 వేలకు విక్ర యించినట్లు, జుగ్నకే శంభు అనే రైతుకు మూడు ప్యాకెట్ల నక్షత్ర 5జి అనే నకిలీ విత్తన పాకెట్లను 1200 ల రూపాయ లకు విక్రయించినట్లు తెలిపా రు. నిందితులిద్దరిపై బేల పోలీ స్ స్టేషన్ లో కేసు నమోదు చే యడం జరిగిందని తెలిపారు. ఇతని వద్ద లభించిన నకిలీ విత్తన పాకెట్లు నక్షత్ర 5జి అనే పేరుతో ఎటువంటి లేబుల్స్ లేకుండా, తయారీ , ఎక్స్పైరీ డేట్ లేకుండా, వివరములు లే కుండా ఉండటం జరిగిందని ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవ న్ రెడ్డి తెలిపారు. అమాయక రైతులు, ఆదివాసి రైతులను కాపాడడానికి జిల్లా పోలీసు యంత్రాంగం ప్రత్యేక టాస్క్ ఫో ర్స్ బృందాన్ని ఏర్పాటు చేసి నకిలీ విత్తన మాఫియాను అరి కట్టడం జరుగుతుందని తెలి పారు. ప్రజలు ఎలాంటి సమా చారం ఉన్న టాస్కోర్స్ సిఐ 8712659965 నెంబర్ కు సం ప్రదించాలని తెలిపారు సంప్ర దించిన వారి వివరాలు గోప్యం గా ఉంచబడతాయని తెలిపా రు. రైతులకు సూచనలు ఇస్తూ డీలర్ల వద్ద, గుర్తింపు పొందిన దుకాణాల వద్ద మాత్రమే కొను గోలు చేయాలని, కొనుగోలు చే సే ముందు విత్తన ప్యాకెట్లపై సరైన లేబుల్, ఎక్స్పైరీ డేట్, తయారీ డేట్ ఉంటాయని అదేవిధంగా వ్యాపారి వద్ద నుండి బిల్లును తీసుకోవాల్సిం దిగా సూచించారు. రైతులెవ్వ రు కూడా లూస్ విత్తనాలను కొనకుండా ఉండాలని తెలిపా రు. ఎలాంటి అనుమానం ఉ న్న జిల్లా పోలీసు యంత్రాంగా న్ని సంప్రదించవచ్చని సూచిం చారు. ఈ కార్యక్రమంలో జైన థ్ సిఐ డి సాయినాథ్, బేల జైనథ్ పోలీస్ సిబ్బంది తది తరులు పాల్గొన్నారు.

## జగిరిజన రైతుల పోడు భూములకు పట్టాలివ్వాలి

**కొమరం భీం జిల్లా అధ్యక్షులు వాగ్మా రే సాంబాజి**



**జైనూర్, మే 25 (ప్రజా జ్యోతి) :** ఉట్నూర్ ఏజెన్సీ ప్రాంతమైన జైనూర్, సిర్పూర్ (యు) లింగాపూర్, కెరమెరి, తిర్యాని, వాంకిడి, మండలాల ప్రాంతాల్లోని గిరిజన రైతులు సాగు చేస్తున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని గ్రామీణ పేదల సంఘం కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు వాగ్మారే సంభాజీ డిమాండ్ చేసినట్లు ఆయన తెలిపారు. హైదరాబాదులో ఆదివారం గ్రామీణ పేదల సంఘం రాష్ట్ర స్థాయి సమావేశంలో కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా రైతుల ఎదుర్కొంటున్న సమస్యలు రాష్ట్ర స్థాయి సమావేశంలో పేర్కొన్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ పథకం ద్వారా ఇందిరమ్మ ఇండ్లు మంజూరులో అర్హులైన నిరుపేదలకు ఇల్లు మంజూరు చేయాలని సమావేశంలో మాట్లాడిన్నట్లు ఆయన తెలిపారు. ఏజెన్సీ ప్రాంతంలో ఎన్నో సంవత్సరాలుగా పూడు భూములు సాగు చేస్తున్న గిరిజన రైతులకు పట్టాలు ఇవ్వాలని కోరినట్లు ఆయన పేర్కొన్నారు ఈ రాష్ట్ర స్థాయి సమావేశంలో గ్రామీణ పేదల సంఘం జిల్లా నాయకులు సీడం ధర్మము కాంబ్లే గణేష్, సిద్దు పాల్గొన్నామని జిల్లా అధ్యక్షులు వాగ్మా రే సాంబాజి తెలిపారు.

## ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు రోడ్డు భద్రతా గ్రామ కమిటీల ఏర్పాటు




**రామకృష్ణాపూర్, మే 25, (ప్రజాజ్యోతి) :** రోడ్డు ప్రమాదాల నివారణకు, ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు గ్రామస్థాయిలో రోడ్డు భద్రతా గ్రామ కమిటీని ఏర్పాటు చేస్తున్నట్టు పట్టణ ఎస్సై జి రాజశేఖర్ చెప్పారు. రామగుండం కమీషనర్ అఫ్ పోలీస్ సీపీ అంబార్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు, మంచిర్యాల డిసిపి భాస్కర్ ఉత్తర్వుల ప్రకారం, బెల్లంపల్లి ఏసిపి రవి కుమార్ పర్యవేక్షణలో, మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి సూచనల ప్రకారం పట్టణ ఎస్సై జి రాజశేఖర్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందితో కలిసి ఆదివారం గుడిపల్లి గ్రామంలో రోడ్డు భద్రత కమిటీ కార్యక్రమన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా అదనపు ఎస్సై డి లలిత మాట్లాడుతూ వాహనదారులు వాహనలు నడిపేటప్పుడు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, కార్లు నడిపేవారు సీటు బెల్టు పెట్టుకోవాలని, అతివేగం అనర్థదాయకమని, మద్యం తాగి వాహనం నడపవద్దని చెప్పారు. ఫోన్లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయొద్దని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదలకు గురికాకుండా వాహనదారులు తప్పనిసరిగా పాటించవలసిన ట్రాఫిక్ నియమాల కోసం వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలను, యువకులను, వాహనదారులను కలిపి రోడ్డు భద్రత గ్రామ కమిటీగా ఏర్పాటు చేయడం జరిగిందని అదనపు ఎస్సై లలిత తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకయ్య, జంగు, అంకయ్య, రవి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్టు మునీర్ మరణం తెలంగాణకు తీరని లోటు

**- సింగరేణి సీఎండీ ఎన్ బలరామ్**

**రామకృష్ణాపూర్, మే 25, (ప్రజాజ్యోతి) :** సింగరేణి మాజీ ఉద్యోగి, సీనియర్ జర్నలిస్ట్, తెలంగాణ ఉద్యమ సమయంలో సకలజనుల సమ్మెలో సింగరేణి విభాగానికి కన్వీనర్ గా, పలు సమాజ హిత ఉద్యమాలలో కీలక భూమిక పోషించిన మునీర్ మరణం పాత్రికేయ రంగానికే గాక తెలంగాణ సమాజానికి తీరని లోటని సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ పేర్కొన్నారు. మునీర్ పాత్రికేయుడిగా పనిచేస్తూ, కార్మిక పక్షపాతిగా అనేక సింగరేణి కార్మిక సమస్యలను ఎప్పటికప్పుడు యాజమాన్యం దృష్టికి తీసుకొచ్చారని, చివరి వరకు పాత్రికేయులు గానే కొనసాగుతూ అనేక సామాజిక అంశాలను విశ్లేషిస్తూ ప్రజాసేవ చేశారన్నారు. ఆయన అకాల మరణం పట్ల తీవ్ర సంతాపం తెలుపుతూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

## జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన గ్రామ పాలన అధికారుల రాత పరీక్ష

– పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ





**గద్వాల మే 25(ప్రజాజ్యోతి ప్రతినిధి):** గ్రామపాలన అధికారుల రాత పరీక్ష ప్రశాంత వాతావరణంలో ముగిసిందని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రాన్ని అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షలు నిర్వహిస్తున్న తీరును నిశితంగా పరిశీలించారు. నిబంధనలు పక్కాగా పాటిస్తున్నారా లేదా అన్నది గమనించి పలు సూచనలు చేశారు. మార్గదర్శకాలను పాటిస్తూ సాఫీగా పరీక్షలు నిర్వహించాలని అన్నారు. గ్రామ పాలన అధికారుల రాత పరీక్షకు మొత్తం 81 అభ్యర్థుల్లో 77 మంది హాజరై, 4మంది గైర్హాజరుకాగా, పరీక్ష 95.06% హాజరు శాతంమంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మల్లికార్జున్, పరీక్ష నిర్వాహకుడు ఇమ్మానుయేల్, తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే స్థానిక ఎన్నికల్లో బీజేపీ గెలుపు తథ్యం

– బీజేపీ జోగులాంబ గద్వాల జిల్లా మాజీ అధ్యక్షులు రామచంద్రారెడ్డి





**ప్రజాజ్యోతి మే 25 (గద్వాల డివిజన్)** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం చర్ల గార్లపాడు గ్రామం లో మండలం బీజేపీ అధ్యక్షులు తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాజీ జిల్లా అధ్యక్షులు రామచంద్రారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేద్రం లో మోడీ జీ నాయకత్వం లో భారత్ శరవేగంగా దూసుకెలుతుందని పటిష్ట భద్రత గ్రామపంచాయతీలు మునిసిపల్ మండలాలు జిల్లా లు అన్ని రంగాలకు ప్రధాని మోడీ గారు భారీగా నిధులు ఇచ్చి శరవేగంగా అభివృద్ధి కి బీజం పడినది అదేవిదంగా జిల్లా లో పాలమూరు ఎంపీ బీజేపీ జాతీయ ఉపా అధ్యక్షురాలు డీకే అరుణమ్మ నాయకత్వం లో స్థానిక ఎన్నిక లలో భారీవిజయం తథ్యం అని అన్నారు సమావేశం అనంతరం ప్రధాని మోడీజీ నిర్వహిస్తున్న మన్ కి బాత్ చూసి మేకిన్ ఇండియా స్వచ్ఛ భారత్, యోగ డ్రోన్ స్ప్ర పేపర్ రీసైకిల్ తదితర విషయాలు గురించి తెలుసుకోవడం జరిగింది .ఈ కార్యక్రమం లో రెడ్డెప్ప రంగస్వామి శివప్రసాద్ ప్రభాకర్ రెడ్డి శ్రీను లక్ష్మణ్ గౌడ్ బలరాముడు, వసంత్ తాటికుంట నర్సింహా లక్ష్మణ్ లోకరాజ్ విజయ్ గౌడ్ నాగరాజు భాస్కర్ గౌడ్ డబ్బా రామన్ గౌడ్ లడ్డు రాముడు శివ కుమార్ వీరేష్ గౌడ్ ఆనంద్ గౌడ అరవింద్ నాగరాజు గౌడ్ అభినందన్ గౌడ్ రామకృష్ణ భాగ్యమ్మ కవిత తదితరులు పాలుగోన్నారు.

## కొత్తపల్లిలో శివాలయ నిర్మాత మృతి

– భిక్షటన చేసి ఆలయ స్థలం కొనుగోలు

– దివ్యంగుడైన ఆలయ నిర్మాణంలో కీలక పాత్ర

– నిత్యం స్వామి సేవలో, ఆలయ సమీపంలో బస





**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మే25:** శివాలయ నిర్మాణం,ఆలయ స్థలం కొనుగోలు లో ప్రధాన పాత్ర పోషించిన విస్లావత్ దార్యానాయక్ (60) మృతి చెందారు .కొత్తపల్లి మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో 8 గుంటల విలువైన భూమిని 2003-04లో కొనుగోలు చేశారు. కొందరు భూమి దాతలు ఆలయ నిర్మాణం కోసం ఉచితంగా ఇవ్వడం జరిగింది. ఈ ఆలయ నిర్మాణం కోసం కుష్టు వ్యాధి గ్రస్తుడు, దివ్యాంగుడైన ఆయన బొంబాయి వంటి నగరాల్లో వీధుల్లో బిక్షాటన చేసి, శివాలయం నిర్మాణం కోసం తన సొంత మూడు ఎకరాల పొలం విక్రయించి ఆలయం కోసం ఖర్చు చేశాడు. ఈ ఆలయానికి గ్రామస్తుల సహకారంతో ఎండోమెంట్ నిధుల నుండి పది లక్షల రూపాయలు మరియు గ్రామస్తులు పలువురు కలిసి కొన్ని నిధులను సేకరించి ఆలయ నిర్మాణమునకు తన వంతు పాత్రను పోషించారు ఈ ఆలయ నిర్మాణం 2014 పూర్తి చేసి నేటికీ ఆలయంలో నిత్య పూజలు చేయిస్తూ గత కొంతకాలం నుండి అనా రోగ్యానికీ గురై మరణించడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## ప్రశాంతంగా ముగిసిన గ్రామ పాలన అధికారి పరీక్షలు


– జీపీఓ పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్ నగర్ మే 25 ( ప్రజా జ్యోతి ప్రతినిధి)** జిల్లా కేంద్రంలోని చైతన్య హై స్కూల్ లో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రంలో ఆదివారం నిర్వహించిన గ్రామ పాలన అధికారి పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రంలో పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించి, హాజరు వివరాలు తెలుసుకున్నారు. గ్రామ పాలన అధికారి పరీక్షకు 152 మంది కి గాను 140 మంది అభ్యర్థులు హాజరైనట్లు కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ తో పాటు రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు, అర్.డి. ఓ నవీన్, పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ మహమ్మద్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## మాకు నూతన గ్రామపంచాయతీ ఏర్పాటు చేయాలి

– మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్‌ని కలిసిన దువాసుపల్లి గ్రామస్తులు



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) మే 25:** మాకు నూతన గ్రామ పంచాయతీ ఏర్పాటు చేయాలని అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ కి పత్రం అందజేసిన దువాస్ పల్లి గ్రామ ప్రజలు మండల అధ్యక్షుడు,అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండలంలో సాసనుల్ మరియు దువాసిపల్లి రెండు గ్రామాలు కలిసి ఒకటే గ్రామపంచాయతీ ఉండడంతో దివాసుపల్లి గ్రామ ప్రజలకు ప్రతి చిన్నదానికి సాసనుల్ కి వెళ్లాలన్న ఇబ్బంది అవుతుంది కాబట్టి మాకు దువాసిపల్లి గ్రామా పంచాయతీ ఏర్పాటు చేయడానికి అన్ని విధాలుగా అర్హత కలిగి ఉంది 300 వందల కడప 760 ఓటింగ్ ఉంది కాబట్టి గ్రామపంచాయతీ ఏర్పాటు చేయడానికి కావలసినటువంటి స్థలం ఉన్నది కాబట్టి మీరు సీఎం,మరియు గద్వాల జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి మాకు నూతన గ్రామపంచాయతీ ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అల్లంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ని కోరిన దువాస్ పల్లి గ్రామ ప్రజలు. అనుకూలంగా స్పందించిన మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్. తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి రోహిణి కార్తె ప్రారంభం మండలంలో వరి, పత్తి, సాగుకే రైతుల మొగ్గు

– ఎరువులు, విత్తనాలు సిద్ధం





**గద్వాల మే 25(ప్రజాజ్యోతి):** తొలకరి పలకరించింది. పుడమిని పులకరించింది. కర్షకులు హలంతో పొలాల్లో సందడి చేస్తున్నారు. యంత్రాల సాగుల్లో పల్లె పాటల రాగం వినిపిస్తుంది. తొలకరి పలకరించడంతో పల్లెల్లో వ్యవసాయ జాతర ప్రారంభమైంది. దీంతో పల్లె ప్రాంతాల్లో రైతన్నలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు అన్నదాతలు తమ భూముల్లో సాగు చేసుకోవడానికి తహతహలాడుతున్నారు. కొందరు రైతులు పొలాల్లో కట్టేరుతుండగా,మరికొందరు దుక్కుని సాగు చేస్తున్నారు. మరికొంత మంది రైతులు రెండు రోజులుగా విత్తనాలు విత్తుతు న్నారు. ఎటు చూసినా పల్లెల్లో ఖరీఫ్ సందడే కనిపిస్తుంది. ఉదయం ఆరు గంటలకే రైతులు సాగు బాట పడుతూ సంధ్యవేల పొద్దుకు ఇండ్లకు చేరుకుంటున్నారు. రైతులు ఎక్కువ శాతం వ్యవసాయంపైనే ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారు. ఓ వైపు పొలాల్లో హలాలు కదులుతుండగా.. మరో వైపు విత్తనాలు,ఎరువులు కొనుగోలు చేస్తూ రైతులు సాగుకు సిద్ధమవుతున్నారు. సీజన్కు అవసరమైన విత్తనాలు,రసాయన వెరువులు అందుబాటులో ఉ ంచటంతో పాటు అవస రమైన ఏర్పాట్లు చేస్తున్నారు. రైతన్నలు పుట్టె డు ఆశలతో ఖరీఫ్ తొలి అడుగు వేస్తున్నారు. గద్వాల మండలంలో అత్యధికంగా పత్తి,వరి,ఖరీఫ్కు సన్నద్ధం,నేల తడిసాకే విత్తుకోవాలి. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు చూసి విత్త నాలు వేసుకోవద్దు. వర్షాకాలం ప్రారంభా నికి ఇంకా సమయం ఉంది. క్రమం తప్పకుండా కురిసి భూమి కొంతలోతు వరకు తడిసాకే విత్తుకోవాలి. తేలికపాటి వర్షాలకు వేసినట్ల యితే ఎండ వేడిమికి నేల పొడిబారి విత్తనాలు చెడిపోయే అవకాశం ఉంది. అందుకు అనుగుణంగా ఎరువులు,విత్తనాల కోసం ప్రభుత్వానికే నివేదిక అందజేశాం. ప్రస్తుతం వాసకాలం సమీపిస్తున్న నేపథ్యంలో అన్నదాతలు అప్రమత్తంగా ఉండాలని డీలర్ల వద్ద విధిగా రసీదు పొందాలి. నేటి నుంచి రోహిణి కార్తె..సాధారణంగా రైతులు రోహిణి కార్తెలో సాగు ప్రారంభిస్తారు. ఈ కార్తెలో విత్తనాలు వేస్తే నుంచి దిగుబడి వస్తుందని నమ్మకం. నేటి నుంచి రోహిణి కార్తె మొదలు కానుండడంతో రైతులు దుక్కులు దున్ని విత్తనాలు వేసే పనిలో నిమగ్నులు కానున్నారు. ప్రస్తుతం వర్షాలు పడుతుండడంతో ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో దుక్కులు దున్ని, విత్తనాలు వేయడం ప్రారంభించారు. మూసీ పరీవాహక ప్రాంతంలోని రైతులు భూములు సాగు చేయడం,దమ్ము వేయడం వంటి పనులు చేసుకుంటున్నారు. గద్వాల మండలం. వరిసాగు చేసే ప్రధాన ప్రాంతంగా ఎంతో ప్రధాన్యత ఉంది. బీరెల్లి,లత్తిపురం,గుర్రం గడ్డ, కొత్తపల్లి, జమ్మి చెడు, వీరాపురం,అనంతపురం,కాకులరం,తదితర గ్రామాల్లో వరి,పత్తి, పంట అత్యధిక విస్తీర్ణంలో సాగవుతుంది. తర్వాత స్థానంలో వరిసాగుపై రైతన్నలు మొగ్గుచూ పుతారు. ఈ సారి పత్తి సాగు విస్తీర్ణంలో గణీనయంగా పెరిగే అవకాశముందని వ్యవసాయాధి కారులు చెబుతున్నారు. వీటితో పాటు కూరగాయలు పప్పు,ధాన్యాలు కొంత విస్తీర్ణంలో వేస్తారు. ఈ సారి ముందుగానే వర్షాలు కురుస్తుండడంలో,గత సీజన్లో ప్రధాన పంటల సాగు లాభసాటిగా ఉండటం తదితర కారణాలతో ఈ ఏడాది పత్తి, మిర్చి,కంది పంటల సాగు పెరిగే అవకాశముందని అధికారులు భావిస్తున్నారు. పల్లెల్లో రైతులు హుషారుగా వ్యవసాయ పనుల్లో నిమగ్నం కావడంతో,మరో రెండు, మూడుసార్లు భారీ వర్షాలు కురిస్తేనే విత్తనాలు వేసుకోవాలని,భూమిలో వేడి తగ్గే వరకు ఆగాలని రైతులకు వ్యవసాయధికారులు సూచిస్తున్నారు. జిల్లా వ్యవసాయ అధికారి: జిల్లాలో ప్రధాన పంటలు వరి,పత్తి,మిర్చి,మొక్కజొన్న,కంది,శనగ,మొదలగు పంటలకు రైతులకు కావాల్సిన విత్తనాలు ఎరువులు సంబంధిత డీలర్ల దగ్గర అందుబాటులో ఉన్నాయి. జిల్లాలో నకిలీ విత్తనాలను అరికట్టడానికి టాస్క్ ఫోర్స్ సీఐ,మరియు మండల వ్యవసాయ అధికారుల ద్వారా రెండు బృందాలుగా జిల్లాలో పరాయివేక్షణ ఉంటుందని అన్నారు. మండల వ్యవసాయ అధికారి: గద్వాల మండలంలో అత్యధికంగా సాగు చేసే ఇది వరి,పత్తి,మిరుప,ప్రధానంగా పండిస్తారు. రైతులకు కావలసిన జీలిగా విత్తనాలు మండలంలో 100 క్వింటాల వరకు అందుబాటులో ఉన్నాయి.

## విజన్ 2047 తో మహబూబ్ నగర్ అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు

– ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

– భవిష్యత్తులో మహబూబ్ నగర్, బూత్పూర్ జడ్చర్లతో కలిపి అద్భుతమైన నగరం ఏర్పడుతుంది

– భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని అభివృద్ధికి ప్రణాళికలు




**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) మే 25:** మహబూబ్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కు 220.94 కోట్లు విజన్ 2047తో మహబూబ్ నగర్ అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆదివారం నాడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశీస్సులతో మన మహబూబ్ నగర్ చరిత్రలో ఓ సువర్ణ అధ్యాయం అని అన్నారు. మహబూబ్ నగర్ అభివృద్ధి కోసం పట్టుబట్టి ముఖ్యమంత్రి ని ఒప్పించి, మహబూబ్ నగర్ ను కార్పొరేషన్ గా అభివృద్ధి చేసుకోవడం జరిగిందని మహబూబ్ నగర్ అభివృద్ధి కి నాకు ఆయుధం దొరికినట్లే అని తెలిపారు. విజన్ 2047 లక్ష్యం తో నిర్ధిష్టమైన ప్రణాళిక లతో మహబూబ్ నగర్ అభివృద్ధి చేయుటకు నిపుణులతో కన్సల్టెంట్ లతో సర్వేయర్ లతో ఆలోచన చేస్తున్నామని మహబూబ్ నగర్ లో ఉన్న కీలకమైన సమస్యలను గుర్తించడం జరిగిందని నెక్స్ట్ లేవల్ కు మహబూబ్ నగర్ ను తీసుకుపోవడానికి అన్నివిధాలా సిద్ధంగా ఉన్నానని ఆయన స్పష్టం చేశారు. నగరంలో ఉన్న ట్రాఫిక్ ప్రధాన సమస్య గా ఉందని,నగరంలో ట్రాఫిక్ ఇబ్బడి ముబ్బడిగా పెరగడంతో సమస్యలు అధికంగా ఉ న్నాయని ఆయన అన్నారు. ఈ నగరానికి అదనంగా ఇంకో బైపాస్ రోడ్డు అవసరం ఉందని కేంద్ర మంత్రి శ్రీ నితిన్ గడ్కరీకి వివరించామని వారు సానుకూలంగా స్పందించారని వచ్చే ఆర్థిక సంవత్సరంలో మనకు బైపాస్ రోడ్డు మంజూరు అవుతుంది అని ఆయన స్పష్టం చేశారు. %ఖ×ణఖీ% తో మహబూబ్ నగర్ నగరపాలక సంస్థ కార్పోరేషన్ పరిధి లోని నీటి సరఫరా అభివృద్ధి కోసం 220.94 కోట్ల రూపాయలను విడుదల మంజూరు అయ్యాయి అని ఆయన తెలిపారు. మనకు ఎలాంటి వనరులు లేవు మనకు ఉన్న ఏకైక వనరులు మానవ వనరులు మాత్రమేనని, కావున మనకు ఉన్న వనరులను మనం సరిగ్గా ఉపయోగించుకొంటే అభివృద్ధి సాధించవచ్చు అని ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు తాను నిరంతరం కృషి చేస్తానని చెప్పారు. భవిష్యత్తు లో బూత్పూర్ జడ్చర్ల మహబూబ్ నగర్ తో కలిసిన ట్రైసిటి అద్భుత మహా నగరంగా మారుతుంది అని ఆయన తెలిపారు. ఇప్పుడు మహబూబ్ నగర్ జనాభా మూడు లక్షలు ఉందని 2047 వరకు 5 లక్షల వరకు జనాభా పెరుగుదల ఉండవచ్చు అని, అందుకే అప్పటి అవసరాలకు అనుగుణంగా సమగ్ర కార్యాచరణ చేపట్టుతున్నట్లు ఆయన చెప్పారు. ఎవరూ కలలో ఊహించని విధంగా ప్రాజెక్ట్ లు మన మహబూబ్ నగర్ కు వస్తున్నాయని అందులో భాగంగా ఐఐఐటి కళాశాల ఒకటి అని ఆయన చెప్పారు. 269 కోట్ల అమృత్ పథకం గత ప్రభుత్వం హయాంలో మూలన పడి పోయిందని తిరిగి దానిని కదిలించి అమృత్ పథకాన్ని తెప్పించామని ఆయన గుర్తు చేశారు. గతంలో తాను ఎమ్మెల్యేగా ఉ న్నప్పుడు 80 కోట్ల రూపాయల తో తాగునీటి సమస్య పరిష్కారానికి కోయిల్ సాగర్ నుంచి నీటిని తెప్పించి తాగునీటి కష్టాలు తీర్చడం జరిగిందని, 2047 నాటికి ప్రజలకు ఉన్న అవసరాలకు అనుగుణంగా నీటి అవసరాలు తీర్చడానికి కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. మయూరి ఇకో పార్క్ అభివృద్ధి చేస్తామని, త్వరలో పూలే అంబేద్కర్ విజ్ఞాన కేంద్రానికి శంకుస్థాపన చేస్తామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో టి పిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్. మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, సిజె బెనహర్ టంకర కృష్ణయ్య యాదవ్. సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విధుల పట్ల బాధ్యత రహితంగా వ్యవహరిస్తున్న ఆర్టీసీ కండక్టర్

– టింబుల మార్పిడితో.. ప్రయాణికులకు ఇక్కట్లు

– బాధ్యత రహితంగా వ్యవహరిస్తున్న కండక్టర్లపై చర్యలు చేపట్టాలి

– ప్రయాణికుల డిమాండ్




**నాగర్ కర్నూల్ మే 25 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట బస్సు కండక్టర్ మధ్యాహ్నం మూడున్నర గంటలకు అచ్చంపేట నుంచి మహబూబ్నగర్ వెళ్లే బస్సు కండక్టర్గా విధులు నిర్వహిస్తున్న లేడీ కండక్టర్, బస్టాండులో టీ తాగుతూ లేడీ కండక్టర్లు ఒకరి టీంబులు మరొకరు మార్చుకోవడం ద్వారా ప్రయాణికులు ఎన్నో ఇబ్బందులకు ఎదుర్కొన్న సంఘటన ఆదివారం అచ్చంపేట ఆర్టీసీ బస్సు %టూ06 ఖణ% 0854 సంఘటన చోటుచేసుకుంది. ప్రయాణికులు పూర్తి వివరాల మేరకు ఇలా అచ్చంపేట డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు మహబూబ్నగర్ వెళ్లే క్రమంలో కండక్టర్ నిర్లక్ష్య వైఖరి వల్ల తోటి కండక్టర్తో బస్టాండ్లో టీ తాగుతూ టీంబులు మార్చుకున్న నేపథ్యంలో బస్ డిపో నుండి ప్రయాణికులతో వెళ్లి నా ఆర్టీసీ బస్సు కిలోమీటర్ మేరకు ప్రయాణించిన తర్వాత లేడీ కండక్టర్ టికెట్లు ఇచ్చే క్రమంలో మహబూబ్నగర్ అనగా టింబు లో టికెట్లు రాకపోవడం ద్వారా మార్పిడి జరిగిందని గ్రహించిన లేడీ కండక్టర్ మార్గం మధ్యలో బస్సు ఆపి, బైక్ లో లిస్టు ద్వారా టీంబు కొరకు బస్టాండ్ వెళ్లగా.. ఆ కండక్టర్ ఇంతకీ రాకపోవడం ద్వారా ఏమి చేసేది లేక ఆర్టీసీ డ్రైవర్ అచ్చంపేట బస్టాండ్ కు తరలి వెళ్లిన సంఘటన చోటుచేసుకుంది.. ఇదిలా ఉ ండగా ఆర్టీసీ కండక్టర్ బస్టాండ్ లో జాడ కనిపించకపోవడం ద్వారా ఆర్టీసీ డ్రైవర్ ప్రయాణికులకు బస్సు వెళ్లడం లేదని నిర్లక్ష్యంగా వ్యవహరించడం ద్వారా ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వృత్తిపట్ల నిర్లక్ష్యం వహిస్తున్న ఆ కండక్టర్ పై ఆర్టీసీ డిఎం చర్యలు చేపట్టాలని ప్రయాణికులు కోరారు.

# పుణ్యక్షేత్రంలో పుష్కర స్నానం

**కాళేశ్వరంలో రాష్ట్ర గవర్నర్ దంపతులు ప్రత్యేక పూజలు**







**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 25 (ప్రజా జ్యోతి) :** ఆదివారం సరస్వతి ఘాట్ త్రివేణి సంఘమంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ దంపతులు పుష్కర స్నానమాచరించి శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామినిదర్శించుకుని ప్రత్యేక పూజలునిర్వహించారు. అనంతరం సరస్వతి ఏక శిలా విగ్రహాన్ని దర్శించుకున్నారు. హైదరాబాద్ నుండి ఉదయం 11.02 గంటలకు హెలికాప్టర్ ద్వారా కాళేశ్వరం చేరుకున్న గవర్నర్ దంపతులకు రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే పుష్ప గుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికారు. పుష్కర స్నానానంతరం గవర్నర్ దంపతులు శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణానికి చేరుకున్న గవర్నర్ దంపతులకు దేవాదాయ శాఖ డైరెక్టర్ వెంకట్ రావు స్వాగతం పలికారు.

ఆలయ పూజారులు పరివట్టం, పూర్ణ కుంభం, మంగళ వాయిద్యాలతో స్వాగతం తెలిపారు.గవర్నర్ దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పూజారులు గవర్నర్ దంపతులకు ఆశీర్వచనం అందించి, శ్వేత వస్త్రం, లడ్డు ప్రసాదం, చక్కెర పొంగలి మరియు అమ్మవారి జ్ఞాపికను బహుకరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు ప్రతి రోజు సాయంత్రం నిర్వహిస్తున్న సరస్వతి నవరత్న మాలా హారతి కార్యక్రమాన్ని వివరించారు. పుష్కర ఏర్పాట్లను గవర్నర్ పరిశీలించి అధికారులను అభినందించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చేసిన ఏర్పాట్లు ప్రశంసనీయమని కొనియాడారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ గత 11 రోజుల నుండి పుష్కరాలు వైభవంగా జరుగుతున్నాయని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రజలు పుష్కర స్నానాలు ఆచరించాలని ఈ సందర్భంగా గవర్నర్ సూచించారు.

# 'మెకానిక్' లకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



**వరంగల్ సిటీ, మే25 (ప్రజాజ్యోతి) :** టూ వీలర్ మెకానిక్ లకు ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఆల్ టూ వీలర్స్ మెకానిక్స్ వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు తోడేటి బాబు అన్నారు. ఆదివారం నగరంలోని రంగశాయిపేట గవిచర్ల క్రాస్ రోడ్ లో గల ఓ కన్వెన్షన్ హాల్లో మెకానిక్స్ వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఎండి జాఫర్ సారథ్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు తోడేటి బాబు మాట్లాడుతూ టూ వీలర్ మెకానిక్‌లు చాలీచాలని ఆదాయంతో కుటుంబాలను పోషించుకోలేక దుర్భరమైన జీవితాలను గడుపుతున్నారని అన్నారు. వృత్తిలో భాగంగా ఆయిల్, గ్రీస్, పెట్రోల్ పొగవలన త్వరగా అనారోగ్యాల పాలై ఖరీదైన వైద్యం చేయించుకునే స్థితిలో లేక మెకానిక్ అవస్థలు పడుతున్నారు. వృద్ధాప్యం వచ్చిన తర్వాత ఏ పని చెయ్యాలో తెలియక కుటుంబం పోషించలేక వేదన కృంగిపోతున్నామని అన్నారు. ప్రభుత్వం వృద్ధాప్య మెకానిక్‌లకు పదివేల పింఛన్ ఇప్పించాలని కోరారు. ఆటో మొబైల్ స్పేర్ పార్ట్లపై సెస్ పన్ను 3 శాతం విధించి మెకానిక్‌ల సంక్షేమం కోసం ఉపయోగించాలన్నారు. ఎండి జాఫర్ మాట్లాడుతూ టూ మెకానిక్ షాపునకు ఉచితంగా విద్యుత్ సౌకర్యాన్ని కల్పించాలి. సెస్ పన్ను ద్వారా సమకూరిన ఆదాయంతో మెకానిక్‌కు ప్రత్యేక సంక్షేమ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి. పని చేసే ప్రతి మెకానిక్‌కు కనీస వేతనాల చట్టం తీసుకురావాలని కోరారు. హైదరాబాద్లో మెకానిక్‌ల వృత్తి విద్యా కోసం శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయాలి. దీని కోసం ఒక ఎకరం స్థలం కేటాయించి ప్రభుత్వం ద్వారా ఒక భవనాన్ని నిర్మించి ఇవ్వాలి. కొత్త టెక్నాలజీతో వచ్చే వాహనాలను కంప్యూటర్ ద్వారా రిపేర్ చేయుటకు మెకానిక్ కు ప్రత్యేక శిక్షణ ఇప్పించాలి. మెకానిక్ షాపుల ఏర్పాటు చేసుకోవడానికి మెకానిక్ లకు సబ్సిడీ రుణాలు అందించి ఆదుకోవాలి. ప్రతి మండల కేంద్రంలో మెకానిక్ కోసం కమ్యూనిటీ హాల్ నిర్మించాలి. ప్రతి జిల్లాలో, మండలాలలో టూవీలర్ మెకానిక్ కోసం "ఆటోనగర్" ఏర్పాటు చేయాలి. నిరక్షరాస్యత, పేదరికంలో మగ్గుతున్నవారే మెకానిక్ లుగా మారుతున్నారు. కాబట్టి విద్యార్హతతో సంబంధం లేకుండా ఆధార్ తో మెకానిక్లకు డ్రైవింగ్ లైసెన్స్ మంజూరు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జిల్లా మరియు మండలాల ప్రెసిడెంట్లు మరియు సెక్రెటరీలు, బాడీమెంబర్స్, మెకానిక్ సోదరులు మరియు సర్వో ఆయిల్ కంపనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# మోడీ పాలన దేశానికి అత్యంత ప్రమాదకరం

**- రాజకీయ తరగతులు ప్రారంభంలో**

**- సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్**



**మరిపెడ,మే25(ప్రజాజ్యోతి) :** నియంత పాలన కొనసాగిస్తున్న నరేంద్ర మోడీ ఈ దేశానికి అత్యంత ప్రమాదకరంగా తయారయ్యారని సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మహబూబాద్ జిల్లా మరిపెడ పట్టణ కేంద్రంలోని స్థానిక కనకదుర్గ ఫంక్షన్ హాల్‌లో ఐదు రోజులపాటు జరగనున్న రాజకీయ శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించారు. అంతకుముందు అరుణ ప్రతాకాన్ని ఆయన ఆవిష్కరించారు. అమరవీరులకు జోహార్లు అర్పించారు. అనంతరం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలవాల వీరయ్య అధ్యక్షతన ప్రారంభమైన సభకు సాదుల శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశ సౌరభామ అధికారాన్ని నియంతృతంగా ప్రధాని నరేంద్ర మోడీ వాడుకుంటున్నారని విమర్శించారు. బిజెపి ఆర్ఎస్ఎస్ కనుసైగల్లో దేశ ప్రజలను రెచ్చగొట్టే విధంగా ఉధృత వాతావరణాన్ని నెలకొల్పుతున్నారని ఆరోపించారు. ప్రజాస్వామ్యహితంగానే మతోన్మాద పాసింజమును అడ్డం పెట్టుకొని ఎన్నికలు,పార్లమెంటు వ్యవస్థలో మతఉన్మాదాన్ని రెచ్చగొడుతున్నారని విమర్శించారు. పాకిస్తాన్.యుద్ధం చేయడం హిందు వాదులు మోడీని బలపరిచిన, చివరికి అమెరికా అధ్యక్షుడు ట్రంఫ్ చెప్పినంకనే మోడీ యుద్ధం ఆపారన్నారు. 370 ఆర్టికల్ రద్దుపర్చిన నేపథ్యంలో దేశంలో తలెత్తిన విభేదాలను పరిష్కరించలేక యుద్ధం వాతావరణాన్ని ఉరికొల్పడం కుట్ర దాగిందన్నారు. పహల్గాం దేశ పౌరులపై దాడి చేసిన ఉగ్రవాదులను పట్టుకోలేక పోయారని దేశం మొత్తం కోడై కూత కూస్తున్న నరేంద్ర మోడీ చెప్పు చేతుల్లో కొనసాగుతున్న కార్పొరేట్ మీడియా ఎక్కడ కూడా ప్రచారం చేయడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రచార సాధనాలను తన గుప్పెట్లో పెట్టుకొని నరేంద్ర మోడీ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేతిలో మోకరిల్లుతున్నారని ఆగ్రహ వ్యక్తం చేశారు. అంతేగాక భారతదేశంలో పౌరులుగా ఉన్న మావోయిస్టులను వందలాది మందిని పొట్టన పెట్టుకుంటున్నారని పేర్కొన్నారు, ఈ దేశ హోం శాఖ మంత్రి 2026 మార్చి 31 నాటికి మావోయిస్టులను లేకుండా అంతమందిస్తామని జెడ్ లైన్ పెట్టడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు. ఈ దేశంలో సమస్యలను తీర్చలేక ఆర్థిక అసమాన తలను పరిష్కరించకుండా భూ పంపిణీ పరిష్కారం కాకుండా, బడా పెట్టుబడిదారీ విధానాన్ని వ్యవస్థను పెంచి పోషిస్తూ వారు చెప్పిన విధంగా నరేంద్ర మోడీ మోకరిల్లుతున్నారని పేర్కొన్నారు .తెలంగాణ రాష్ట్రంలో గత ఎన్నికల్లో 420 హామీలు,ఆర్ గ్యారంటీలు ప్రజలకు ఇచ్చి నేటికీ అమలు చేయకుండా నిధుల కొరత పేరుతో పబ్బం గడుపుకుంటున్నారని విమర్శించారు. ఇప్పటికైనా హామీలను అమలు చేయాలని లేకుంటే ప్రభుత్వంపై ప్రజా పోరాటాలు తప్పవని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రంలో తీవ్ర సంక్షేమంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ అక్క తమ్ముడు లేఖ పేరుతో కొత్త నాటకానికి తెర లేపారని, ఆ లెటర్ ముందు పెట్టి కుటుంబ పాలనలో పోగు చేసుకున్న సంపాదన బయటకు రాకుండా నాటకం ఆడుతున్నట్లుగా సాదుల శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిపక్ష హోదాలో ఉన్న పార్టీలు ప్రజల కోసం పనిచేయాలి తప్ప వ్యక్తిగత విమర్శలతో కుటుంబ తగాదాలతో రాష్ట్ర రాజకీయాలను భ్రష్టు పట్టించవద్దని హితువు పలికారు. ఇంకా ఈ సభలో సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సూర్నపు సోమయ్య, గుణగంటి రాజన్న, అలవాల వీరయ్య, ఆకుల రాజు, కుంట ఉపేందర్, మరిపెడ మండల కార్యదర్శి గుండ గాని మధుసూదన్, బాణాల రాజన్న, జిన్నా లచ్చయ్య,బోడపట్ల రాజశేఖర్, కొండ ఉప్పలయ్య,కందాల రమేష్,దొంతు మమత,షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

## 'బలగం' అంజన్న కన్నుమూత



**వరంగల్ సిటీ, మే25(ప్రజాజ్యోతి) :** ప్రముఖ రంగస్థల కళాకారుడు, బలగం సినిమా నటుడు అంజన్న (జీవీ బాబు) కన్నుమూశారు. వరంగల్ నగరంలోని రామన్నపేట ప్రాంతానికి చెందిన బాబు కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హాస్పిటల్‌లో చికిత్సపొందుతూ ఆదివారం మృతి చెందారు. కమెడియన్ వేణు యెల్దండి దర్శకత్వం, దిల్ రాజు ప్రొడక్షన్ వచ్చిన సినిమాలో జీవి బాబు హీరో ప్రియదర్శి తాతగా నటించి ఆకట్టుకున్నారు. గత కొన్ని రోజులుగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో దయాలాసిస్ పొందుతున్నారు. ఈ మధ్యే బలగం డైరెక్టర్ వేణు యెల్దండి, హీరో ప్రియదర్శి జీవీ బాబు వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం అందించారు. బలగం చిత్ర బృందంలోని సభ్యులు బాలు కాయితి, ఆకునూరి దేవయ్య, బలగం కొమురమ్మలు ఆస్పత్రికి వెళ్లి పరామర్శించి వారికి ధైర్యం చెప్పి వచ్చారు. వేణు జీవీ బాబు సతీ మణితో ఫోన్లో మాట్లాడి ఓదార్చారు. జీవీ బాబుకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఇంతలోనే అంజన్న మరణించడం బాధాకరమని, ఆయన ఆత్మకు శాంతి కలగాలని డైరెక్టర్ వేణు యెల్దండి పేర్కొన్నారు. హీరో ప్రియదర్శి జీవీ బాబు మృతి పట్ల విచారం వ్యక్తం చేశారు. అంజన్న రంగస్థల నటుడు.. బలగం సినిమా తర్వాత రజకార్ మూవీలో కూడా నటించారు. మొత్తం 20 సినిమాలకు పైగా నటించిన జీవీ బాబు.. బలగం చిత్రంతో గుర్తింపు పొందారు. జీవీ బాబు మృతితో నగరంలోని చాలామంది ప్రముఖులు ఆయనకు సంతాపం ప్రకటించారు.

## ప్రశాంతంగా గ్రామ పాలన అధికారి పరీక్ష

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**- 198మంది గాను 187 మంది అభ్యర్థులకు హాజరు**



**వరంగల్ జిల్లా కలెక్టరేట్, మే 25 (ప్రజా జ్యోతి) :** గ్రామ పాలన అధికారి రాత పరీక్ష 2025 ఆదివారం ప్రశాంతంగా జరిగిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. వరంగల్ జిల్లాకు సంబంధించి వరంగల్ నగరంలోని ఇస్లామియ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో 198 అభ్యర్థులకు గాను 187 మంది అభ్యర్థులు హాజరై పరీక్ష రాశారు. 12 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు. గ్రామ పాలన ఆఫీసర్స్ పరీక్ష నిర్వహించిన ఇస్లామియా కళాశాల జిల్లా కలెక్టర్ సందర్శించి పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు. పరీక్షా కేంద్రంలో ఏర్పాట్లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇంతకు ముందు రెవెన్యూ శాఖలో పని చేసిన వీఆర్వోలు, వీఆర్ఏ లు గ్రామ పాలన ఆఫీసర్స్ పరీక్షను రాశారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్ ఓ విజయలక్ష్మి, కలెక్టరేట్ ఏవో సత్య ప్రసాద్, తహసీల్దార్ ఇక్బాల్, చీఫ్ సూపరింటెండెంట్ తదితరులు పాల్గొన్నారు.

## కలం ధార పుస్తక ఆవిష్కరణ

**- పాల్గొన్న హనుమకొండ అదనపు కలెక్టర్ మేన శ్రీను**




**హసన్ పర్తి, మే-25(ప్రజాజ్యోతి) :** సమాజంలో రుగ్మతలను రూపమాపడంలో కవుల పాత్ర కీలకంగా ఉండాలని హనుమకొండ అదనపు కలెక్టర్, డిఆర్డిఎ డిఆర్ డిఓ మేన శ్రీను అన్నారు. ఆదివారం హన్మకొండ పట్టణంలోని లస్కర్ బజార్‌లో గల ప్రభుత్వ ప్రాక్టీసింగ్ స్కూల్ లో హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండలం వంగపహాడ్ వాసి నక్క కుమారస్వామి రాసిన 'కలం ధార పుస్తక ఆవిష్కరణ'సభ జరిగింది.కార్యక్రమానికి తెరసం అధ్యక్షులు పొట్లపల్లి శ్రీనివాస్ రావు అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ముఖ్యఅతిథి మేన శ్రీను మాట్లాడుతూ సమాజానికి కవి, రచయిత ఒక ప్రతిభింబంగా, ఒక చైతన్యవంతమైన మార్గదర్శిగా, సామాజిక మార్పుకు ఒక ప్రేరణగా పనిచేయాలని చూచించారు.ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా అదనపు కలెక్టర్, గ్రామీణాభివృద్ధి సంస్థ డిఆర్ డిఓ మేన శ్రీను,'కలం ధార'పుస్తక రచయిత నక్క కుమారస్వామి, విశ్రాంత ఆచార్యులు బన్న ఐలయ్య, కవులు వల్లంపట్ల నాగేశ్వర్ రావు,డాక్టర్ దేవులపల్లి ప్రవీణ్, మహ్మద్ సిరాజొద్దీన్,బిల్ల మహేందర్, నాగబెల్లి జితేందర్ సామ్రాట్,టీపీసీసీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులు బందెల రాజభద్రయ్య, కవులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## స్టేషన్‌లో ప్రతి ఒక్కరు డ్యూటీలను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలి

**- మామునూరు ఏసిపి ఎన్. వెంకటేష్**





**పర్వతగిరి, మే 25 (ప్రజాజ్యోతి) :** మామునూరు నూతన ఏసిపిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మొదటిసారిగా మామునూరు ఏసిపి ఎన్. వెంకటేష్ పర్వతగిరి పోలీస్ స్టేషన్‌ని సందర్శించారు. ఈ సందర్భంగా చుట్టూ పరిసరాలను పరిశీలించి, పోలీస్ స్టేషన్ సిబ్బందితో మాట్లాడి ఎవరెవరు ఏమేం డ్యూటీ చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. స్టేషన్లో ప్రతి ఒక్కరు వారికి కేటాయించిన డ్యూటీలను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని చెప్పారు. పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో సిబ్బంది అందరితో కలిసి మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి సిఐ బి. రాజగోపాల్, పర్వతగిరి ఎస్సై బి. ప్రవీణ్, ప్రొబేషనరీ ఎస్ఐ బి స్వాతి. పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా గ్రామ పాలన ఆఫీసర్స్ పరీక్ష

**- 11 మంది గైర్హాజరు**

**- పరీక్ష తీరును పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**





**హనుమకొండ జిల్లా ప్రతినిధి మే 25, ప్రజాజ్యోతి :** గ్రామ పాలన ఆఫీసర్స్ టెస్ట్ 2025 ఆదివారం ప్రశాంతంగా జరిగింది. జిల్లాకు సంబంధించి హనుమకొండలోని సెయింట్ పీటర్స్ సెంట్రల్ పబ్లిక్ స్కూల్‌లో ఏర్పాటుచేసిన పరీక్షా కేంద్రంలో 133 అభ్యర్థులకు గాను 122 మంది అభ్యర్థులు హాజరై పరీక్ష రాశారు. 11 మంది అభ్యర్థులు పరీక్షకు గైర్హాజరయ్యారు. గ్రామ పాలన ఆఫీసర్స్ పరీక్ష నిర్వహించిన సెయింట్ పీటర్ సెంట్రల్ పబ్లిక్ స్కూల్‌ను హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య సందర్శించారు. పరీక్ష జరుగుతున్న తీరును జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పరీక్షా కేంద్రంలో ఏర్పాట్లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇంతకు ముందు రెవెన్యూ శాఖలో పనిచేసిన వీఆర్వోలు, వీఆర్ఏలు గ్రామ పాలన ఆఫీసర్స్ పరీక్షను రాశారు.కలెక్టర్ వెంట ఆర్డిఓ డాక్టర్ కె.నారాయణ, కలెక్టరేట్ ఏవో గౌరీశంకర్, చీఫ్ సూపర్డెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## కాజీపేట ఏసీపీని కలిసిన వరికెల కిషన్ రావు



**హనుమకొండ జిల్లా ప్రతినిధి మే 25, ప్రజాజ్యోతి :** కాజీపేట ఏసీపీగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన పింగిలి ప్రశాంత్ రెడ్డిని ఆదివారం టీఆర్ఆర్ఎస్(తెలంగాణ రైతు రక్షణ సమితి) నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఏసీపీ ఆఫీసులో ఆయనకు పూల బొకే అందించి శాలువాతో ఘనంగా సత్కరించారు. ప్రజల అధికారిగా పింగిలి చక్కటి పేరు సంపాదిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వరికెల కిషన్ రావు, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు హింగే భాస్కర్, జిల్లా ఉపాధ్యక్షులు చౌల రామారావు, కమలాపూర్ మండల అధ్యక్షులు నూనె రమేష్, నాయకులు సుకినె సుధాకర్ రావు, అంబీరు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగులకు అండగా ఎమ్మెల్యే నాగరాజు

**- 1.5కోట్ల రూపాయల నిధులతో సీసీ రోడ్డు.**

**- 2.5 కోట్ల రూపాయలు నిధులతో డ్రైనేజీ, రోడ్లకు శంకుస్థాపన**





**హనుమకొండ జిల్లా ప్రతినిధి మే 25, ప్రజా జ్యోతి :** వర్ధన్నపేట నియోజకవర్గ అభివృద్ధి పనులలో భాగంగా నేడు 3వ డివిజన్ పరిధిలోని పైడిపల్లి వికలాంగుల కాలనీకి 1 కోటి 50 లక్షల రూపాయల సాధారణ నిధులతో రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు. శుక్రవారం రోజు దాదాపు 2.20 కోట్లకు పైగా అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని ఎమ్మెల్యే అన్నారు. శిలాఫలకం ఏర్పాటు చేసిన కొబ్బరికాయ కొట్టిన ప్రతి అభివృద్ధి కార్యక్రమం నిర్ణీత సమయంలోనే పూర్తిచేస్తామని ప్రజలకు ప్రజా ప్రభుత్వం నిజమైన భరోసా ఇస్తుందని పేర్కొన్నారు. నిత్యం వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారం, నూతన ఆవిష్కరణలు, అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి సారించి వర్ధన్నపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుందన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ జన్ను శీభరాణి - అనీల్ కుమార్, కాంగ్రెస్ నాయకులు బుద్దె పెద్దన్న, రైతు రాజు, గాదె రాము, బిజిలి సంపత్, అఖిల్ తో పాటు వికలాంగుల కాలనీ ప్రజలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విస్తృతంగా త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం..

**నిర్వహిస్తున్న ఎల్కతుర్తి, కమిటీ సభ్యులు...**



**ఎల్కతుర్తి మే 25 (ప్రజా జ్యోతి) :** త్రైత సిద్ధాంత ప్రబోధా సేవ సమితి ఇందు జ్ఞాన వేదిక ఎల్కతుర్తి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో త్రైత సిద్ధాంత భగవద్గీత అనుబంధ 101 త్రైత సిద్ధాంత జ్ఞాన గ్రంథాల ప్రచారాన్ని హనుమకొండ జిల్లా చింతగట్టు క్యాంపు పరిధిలోని భీమారం ఆదివారము రోజున విస్తృతంగా దైవ జ్ఞాన ప్రచారం నిర్వహించారు. ఎల్కతుర్తి కమిటీ సభ్యులు మాట్లాడుతూ. దైవ జ్ఞానం ప్రకారం కులాలు అహేతుకం అని. మతాలు నిషిద్ధం అని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి అన్నారు. త్రైత సిద్ధాంత భగవద్గీత గ్రంథం శ్రీకృష్ణుడి అసలైన జ్ఞానమును తెలియజేస్తుంది ప్రతి ఒక్కరు కర్మయోగం విశిష్టత. త్రైత సిద్ధాంత జ్ఞానం తెలుసుకోవాలని ముఖ్య ఉద్దేశంతో భగవద్గీత గ్రంథాల ప్రచారం నిర్వహిస్తున్నామని అన్నారు. మన శరీరంలో దేవుడు మూడు ఆత్మలుగా విభజింపబడి ఉన్నాడని. జీవాత్మ. ఆత్మ. పరమాత్మల గురించి తెలుసుకోవడమే త్రైత సిద్ధాంతం అని తెలిపారు. భగవద్గీతలో కర్మయోగం. బ్రహ్మయోగం భక్తియోగం అనేవి దైవ ధర్మాలు అని వాటి ప్రకారం నడుచుకుంటే కర్మ నుండి బయటపడేసి మనిషికి ముక్తిని ఇస్తాయని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రబోధా సేవ సమితి ఇందు జ్ఞానవేదిక ఎల్కతుర్తి కమిటీ అధ్యక్షులు సదా నిరంజన్ సిద్ధాంతి, కమిటీ సభ్యులు, వెంకట్, శ్రీరామోజు సతీష్ చారి, రాకేష్, సిద్ధార్థ్, ఆశ్రిత, క్షేత్రజ్ఞ, రాణి, జ్యోతి, రేవతి, స్రవంతి, శ్రీలత, అనూష, దివిజ, రిసాన్, మోక్షజ్ఞ, దైవ జ్ఞాన ప్రచారంలో పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి



**భీమదేవరపల్లి మే 25 ప్రజా జ్యోతి :** నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే , ముల్కనూర్ సహకార సంఘం అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి. ఆదివారం భీమదేవరపల్లి మండలం చంటయ్యపల్లి గ్రామానికి చెందిన గుర్రాల స్వప్న, భాస్కర్ రెడ్డిల కుమార్తె వివాహం బీ ఆర్ కే గార్డెన్స్ కొత్తకొండ గ్రామం నందు జరగగా హుస్నాబాద్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి విచ్చేసి నూతన వధూ వరులని ఆశీర్వధించి నూతన జంటకి శుభాకాంక్షలు అందించారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అపూర్వ" విద్యార్థుల సమ్మేళనం

**- గురువులను సన్మానించిన విద్యార్థులు**



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: మే 25, ప్రజా జ్యోతి :** ప్రతి ఒక్కరి జీవితంలో స్నేహితుల పాత్ర కీలకం ఆట పాటలు, చిలిపి పనులు కష్టం, సుఖం ఇలా ఏదైనా కాని మన వెన్నంటే ఉండి నేనున్నాను అంటూ ధైర్యం చెప్పేదే ఒక స్నేహం. ఆనందం, బాల్యం,గత స్మృతులు, కరచాలనాలు, చెమ్మగిల్లిన కళ్ళతో అలింగనాలు, గురువుల మందలింపులు తలుచుకుంటూ ఒకసారి వయస్సు మరచి పోయి చిన్న పిల్లల కేరింతలతో శనిగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అవరణం కోలాహలంగా మారింది. ఈ ప్రాంగణంలో అడుగు పెడుతూనే హోదాలను మరిచి ఒకరినొకరు ఆత్మీయంగా పలకరిస్తూ యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. శనిగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1999-2000 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం పండుగగా మారింది. 25 తర్వాత ఎక్కడెక్కడికో వెళ్ళిన వారు కొందరు, ఎక్కడెక్కడో స్థిర పడిన వారు కొందరు, ఉద్యోగాల్లో కొందరు, సహధర్మచరినిలుగా కొందరు, వివిధ స్థితుల్లో జీవిస్తూ తమ మిత్రులను కలవాలనే తలంపులో ఆనాటి విద్యార్థులైన కొంత మంది విద్యార్థులకు ఆలోచన కలిగింది. ఈ సమ్మేళనంలో తమ గురువుల బోధనలు, తమ కుటుంబ పరిస్థితులు, నాటి చిలిపి చేష్టలను క్రమశిక్షణ పేరుతో గురువుల దండనలు తలుచుకుంటూ సాగిన పూర్వ విద్యార్థుల ప్రసంగాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఆడిన ఆటలు, పాటలు అలరించాయి. వచ్చిన పూర్వ విద్యార్థులు గురువులకు పాదపూజ, ఆత్మీయ సన్మానం చేసి సాయంత్రం వరకు అక్కడే గడిపి బరువెక్కిన హృదయాలతో ఎవరి గమ్య స్థానాలకు వారు కదిలారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# పర్యాటక ప్రాంతంగా.. పులిచింతల

- సహజ పర్యాటక కేంద్రంగా పులిచింతల - పులిచింతల అందాలు పర్యాటక అభివృద్ధికి అవకాశం
- ఆంధ్ర రాజధాని అమరావతికి అతి దగ్గర - అడ్వెంచర్ ఏకో టూరిజం కు అనుకూలం
- స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు





**చింతలపాలెం మే 25 (ప్రజా జ్యోతి) :** పరవశించే ప్రకృతి సోయగాలు, పరవళ్ళు తొక్కే కృష్ణమ్మ అందాలు, ఒకవైపు అండగా నేనున్నా అంటూ నిటారుగా నిలబడిన పచ్చని కొండలు... మరోవైపు దట్టమైన అడవి ప్రాంతం.... ఇదంతా ఎక్కడో కాదు మన చింతలపాలెం మండలంలో కృష్ణా నది మీద నిర్మించిన పులిచింతల ప్రాజెక్టు వద్ద దృశ్యాలు... ఇంత అద్భుతమైన ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేస్తే పర్యాటకంగా, ఆర్థిక పరంగా తెలంగాణ (చింతలపాలెం మండలం) అభివృద్ధి సాధించే అవకాశం ఉంది. పులిచింతల ప్రాజెక్టు అడ్వెంచర్ ఎకో టూరిజం కు అనుకూలమైన ప్రాంతం, ముఖ్యంగా ప్రకృతి ప్రేమికులకు, అడ్వెంచర్‌ను ఆస్వాదించేవారికి ఒక ఆహ్లాదకరమైన ప్రదేశం. పులిచింతల ప్రాజెక్టు కు అనుకోని ఉన్న సహజ సిద్ధమైన అడవి లో అద్భుతమైన వక్ష సంపద నెలకొని ఉంది. వన్యప్రాణులు, పక్షులు విరివిగా కనిపించి కనువిందు చేస్తాయి. అదేవిధంగా దుప్పులు, నెమళ్ళు తదితర సాధు జంతువులతో పాటు క్రూర మృగాలు ఈ ప్రాంతంలో తరుచుగా కనిపిస్తాయి. ఇక్కడ పర్యావరణం ట్రెక్కింగ్, క్యాంపింగ్ లకు చాలా అనువుగా ఉంటుంది. డ్యామ్ చుట్టూ ఉన్న పరిసరాలు ఫోటోగ్రాఫీ ప్రేమికులకు మంచి ప్రదేశం. ప్రకృతి, నీటి ప్రవాహం, కొండల మధ్య చక్కటి దృశ్యాలు అందుబాటులో ఉంటాయి. కుటుంబంతో, స్నేహితులతో సరదాగా గడిపే అవకాశం ఉంది. అంతే కాక ప్రాజెక్టు ఎడమవైపున ఉన్న తెలంగాణ జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రం లో విద్యుత్ ఉత్పత్తి విధానం గురించి ఆసక్తి కలిగిన వారు అనుమతితో జలవిద్యుత్ ప్లాంట్‌ని సందర్శించవచ్చు. ఇవేకాక పులిచింతల ప్రాజెక్టుకు సమీపంలో కొన్ని పురాతన ఆలయాలు, గ్రామీణ ప్రదేశాలు, పర్యాటక ఆకర్షణలు ఉన్నాయి. వీటిని కూడా చూడవచ్చు.

**ఎకో-టూరిజం ట్రెక్కింగ్ కు అవకాశం**

ప్రాజెక్టు చుట్టూ ఉన్న చిన్న కొండలు, పచ్చని అడవులు ఎకో-టూరిజం అభివృద్ధికి అనువైనవిగా ఉన్నాయి. డ్యామ్ వద్ద ట్రెక్కింగ్ మార్గాలు ఏర్పాటుచేయడం ద్వారా అడవుల్లోని వృక్షాలు, పక్షుల కిలకిలారావాలు, ప్రకృతి రహస్యాలను పరిశీలించడానికి అవకాశం ఉంటుంది. పర్యాటకులకు బోటింగ్, ట్రెక్కింగ్, సమాచార కేంద్రాలు వంటి సౌకర్యాలు అందుబాటులో ఉంటే, స్థానిక ఆర్థిక వ్యవస్థ బలపడుతుంది. బోటింగ్ ఏర్పాటు చేయడం వల్ల నదిలో అందాలను ఆస్వాదించడమే కాకుండా స్థానికుల ఉపాధి కలుగుతుంది. పులిచింతల ప్రాజెక్టు కేవలం నీటి నిల్వకు కాకుండా, ప్రకృతి అందాలను ఆస్వాదించేందుకు పర్యాటక కేంద్రంగా మారే అవకాశం ఉన్నందున, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి బోటింగ్, ట్రెక్కింగ్, ఇతర పర్యాటక సదుపాయాలను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. ప్రాజెక్టు ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తే, ఇది పర్యాటక గమ్యస్థానంగా ఎదిగే అవకాశాలు ఉన్నాయి. పులిచింతల డ్యామ్ రెండు రాష్ట్రాల సరిహద్దుల్లో ఉండటంతో పాటు ఈ డ్యామ్ కు దగ్గరలోనే ఆంధ్రా ఎక్స్ ప్రెస్ హైవే నిర్మాణం కోసం ప్రయత్నం చేస్తుంది. ఆంధ్రా రాజధాని అమరావతికి అతి దగ్గరగా ఉండటం తో వేగంగా పర్యాటకం అభివృద్ధి చెందే అవకాశం ఉంది. ప్రస్తుతం హుజూర్ నగర్ ఎమ్మెల్యే, సాగునీటి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ విషయంలో దృష్టి సారిస్తే పులిచింతల పర్యాటక కేంద్రంగా మారుతుంది అన్న విషయంలో అతిశయోక్తి కాదు.

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ ఉద్యమంలో టీజేఎఫ్ కీలక పాత్ర



**కోదాడ టౌన్, మే 25 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ ఉద్యమంలో తెలంగాణ జర్నలిస్టుల ఫోరం కీలక పాత్ర పోషించిందని టి యు డబ్ల్యు జె 143 జిల్లా ప్రధాన కార్యదర్శి నారపరాజు హరికిషన్ రావు నియోజకవర్గ అధ్యక్షుడు వంగవీటి శ్రీనివాసరావు పేర్కొన్నారు ఆదివారం కోదాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఈ నెల 31న హైదరాబాదులో నిర్వహించనున్న టీజేఎఫ్ రజితోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని ఆకాంక్షిస్తూ పోస్టర్ విడుదల చేసిన సందర్భంగా వారు మాట్లాడారు. టీజేఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు అల్లం నారాయణ నేతృత్వంలో రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు రాష్ట్ర సాధన కోసం ఉద్యమించారని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమం బలహీనమైన ప్రతి సందర్భంలోనూ టీజేఎఫ్ తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను సజీవంగా ఉంచేందుకు సముచిత పాత్ర పోషించింది అన్నారు.. రాష్ట్ర ఆవిర్భావం కోసం అన్ని పార్టీలను ఏకతాటిపైకి తెచ్చి న ఘనత టీజేఎఫ్ కు దక్కుతుందన్నారు.. రజితొచ్చా వేడుకలను విజయవంతం చేయాలని వారు జర్నలిస్టులకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో...టీయూడబ్ల్యూజే హెచ్ 143 యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంక వెంకటరత్నం, యూనియన్ నియోజకవర్గ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొలిచలం నరేష్, యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతలపాటి సురేష్ ,రూరల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జూలూరి వీరభద్రం అనంతగిరి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుడిమెట్ల రామకృష్ణ శివదాసు శ్రీహరి, నాయిని మల్లయ్య, ఆలూరి చరణ్ ,వేజెండ్ల శివనాగు, తునిగర్ సైదులు, నేలమరి శ్రీకాంత్, చలిగంటి రంగా, శ్రీరామ్ రవికుమార్ ,గంగిరెడ్డి అశోక్ రెడ్డి, గడ్డం అంజి అమరబోయిన వీరబాబు ఉన్నారు.

## బాలింత మృతికి కారకులైన డాక్టర్ పై చర్యలు తీసుకోవాలి

- ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్) జిల్లా ప్రధాన కార్యదర్శి ధరవత్ రవి



**కోదాడ టౌన్ ,మే 25 (ప్రజా జ్యోతి):** కోదాడ పట్టణంలోని శ్రీ తిరుమల హాస్పిటల్ లో బాలింత జన్మనిచ్చిన తర్వాత మృతి చెందడం అంటే డాక్టర్ల నిర్లక్ష్యం ఎంత ఉందో అర్థమవుతుందని ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్) జిల్లా ప్రధాన కార్యదర్శి ధరవత్ రవి ప్రశ్నించారు. శ్రీ తిరుమల హాస్పిటల్ డాక్టర్ల నిర్లక్ష్యం మూలంగానే బాలింత మృతి చెందిందని మృతికి కారణమైన డాక్టర్ను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు స్పందించి సంబంధిత డాక్టర్ పై చర్యలు తీసుకోవాలని, వైద్యం పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న డాక్టర్లపై చర్యలు తీసుకొని, హాస్పిటల్ వెంటనే సీజ్ చేయాలని ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు కోరారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారుల నిర్లక్ష్యం మూలంగానే ఇలాంటి అవంతరాలు చోటు చేసుకుంటు న్నాయని అన్నారు. వెంటనే జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు హాస్పిటల్లో తనిఖీలు నిర్వహించి వైద్యుల సర్టిఫికెట్లు పరిశీలించి, నకిలీ డాక్టర్ లపై, అర్హతలేని వైద్యులపై కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేసి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దశల వారిగా ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

## అండర్ పాసింగ్ ఏర్పాటుపై ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేత

- చిట్యాల అండర్ పాసింగ్ ఎర్పాటు కోసం కృషి చేస్తాను: ఎమ్మెల్యే వేముల



**చిట్యాల మే 25(ప్రజా జ్యోతి)** చిట్యాల పట్టణంలో జాతీయ రహదారిపై నిర్మాణం జరుగుతున్న ఫ్లైఓవర్ పనుల్లో చిట్యాల పట్టణంలో అండర్ పాసింగ్ బస్టాండ్ వద్ద వనిపాకల రోడ్డు వద్ద ఇవ్వాలని కోరుతూ చిట్యాల అఖిలపక్షం నాయకులు వ్యాపారస్తులు కలిసి నకరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం కు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఆయన వెంటనే ఆర్ అండ్ బి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో ఫోన్ ద్వారా సమస్యను వివరించి పట్టణంలో ప్రజలకు అవసరాల దృష్టిలో పెట్టుకొని అండర్ ప్రాసెసింగ్ . ఇవ్వాలని కోరడం జరిగింది. అఖిలపక్ష బృందానికి వ్యాపారస్తులకు కాలనీ ప్రజలకు సమస్య రాకుండా ప్రజలకు అవసరాలు దృష్టిలో ఉంచుకొని బస్టాండ్,వనిపాకల రోడ్డు దగ్గర అండర్ పాసింగ్ ఇప్పించే విధంగా ప్రయత్నం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు. వ్యాపారస్తులు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## సిపిఐ మండల కార్యదర్శిగా చింతిరాల రవి

- సిపిఐ మండల మహాసభలో మండల కౌన్సిల్, కార్యవర్గం ఎన్నిక

**చింతలపాలెం మే 25 (ప్రజా జ్యోతి) :** సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండల సిపిఐ కార్యదర్శిగా చింతిరాల రవి మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల కేంద్రంలో జరిగిన శనివారం సిపిఐ మండల మహాసభలో ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ తనపై నమ్మకంతో మూడోసారి బాధ్యతలు అప్పగించిన పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సమస్యలపై నిరంతర పోరాటాలు కొనసాగిస్తూ, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని చెప్పారు. మహాసభలో కొత్త మండల కౌన్సిల్‌కు 13 మంది సభ్యులు, కార్యవర్గానికి ఏడుగురు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. చింతిరాల రవి మళ్లీ కార్యదర్శిగా ఎన్నికవడంపై సిపిఐ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి.



## కడవరకు కమ్యూనిస్టు కార్యకర్తగా పనిచేసిన వ్యక్తి శ్రీవేణి: చెరుపల్లి



**చిట్యాల మే 25(ప్రజా జ్యోతి)** కష్టజీవుల పక్షాన నిలబడి పోరాడేది కమ్యూనిస్టు లేనని సిపిఎం మాజీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు.చిట్యాల మండల కేంద్రంలో ఆదివారం నాడు జరిగిన సిపిఎం సభ్యురాలు, ఐద్వా పట్టణ మాజీ అధ్యక్షురాలు కొంపెల్లి శ్రీవేణి సంతాప సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.కడవరకు కమ్యూనిస్టు కార్యకర్తగా పని చేసిన శ్రీ వేణి, తండ్రి గజం పాండురంగయ్య కూడా సిపిఎం నాయకుడిగా పుట్టపాక మంచి పేరు తెచ్చుకున్నారని కొనియాడారు.ఈ సందర్భంగా శ్రీ వేణి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఆయన జోహార్లు అర్పించారు.వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, వివిధ ప్రజా సంఘాల నాయకులు జిట్ట కృష్ణ, చింతపల్లి కృష్ణయ్య, ఆమె కొంపెల్లి రమేష్, కుమారులు అచ్యుత్, అక్షయ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ సర్వ శక్తి స్వరూపిణి మాత కళ్యాణోత్సవం



**తుర్కపల్లి మండలం, మే 25(ప్రజా జ్యోతి)** కొండాపూర్ గ్రామంలోని శ్రీ మాత ఆశ్రమంలో శ్రీ సర్వశక్తి స్వరూపిణి మాత ఆలయ 29వ వార్షికోత్సవం పురస్కరించుకొని ఆదివారం శ్రీ సర్వశక్తి స్వరూపిణి మాత, సర్వేశ్వర స్వామి వారి కల్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళ్యాణమూర్తులను ఎదుర్కోలు కార్యక్రమాలు నిర్వహించి అనంతరం వేద బ్రాహ్మణులు వేదమంత్రోచరణాలతో కళ్యాణ తంతును కమనీయంగా నిర్వహించారు. భక్తులు అమ్మవారికి ఓడిబియ్యాన్ని సమర్పించి మొక్కులను తీర్చుకున్నారు . అనంతరం ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేద బ్రాహ్మణులు అప్పల సత్యనారాయణ శర్మ, అప్పల గోపాల శర్మ, అప్పల బావా నంద శర్మ, శ్రీ మాత ధార్మిక సేవా సమితి ధర్మకర్త తొలిచుక్క మాధవి శ్యాం కుమార్ , సింగం వెంకటేశం, కొండ్ర ముత్యాలు, సింగం శ్రీనివాస్, తూటి లచ్చయ్య, శ్రీనివాస్, గ్రామస్తులు పాల్గొన్నారు

## అండర్ పాసింగ్ ఏర్పాటు కోసం కిషన్ రెడ్డిని కలిసిన బిజెపి నాయకులు



**చిట్యాల మే 25(ప్రజా జ్యోతి)బీ** చిట్యాల పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న ఫ్లై ఓవర్ నిర్మాణంలో భాగంగా బస్టాండ్ సమీపంలో, వనిపాకల రోడ్డులో అండర్ పాస్ నిర్మించాలని కోరుతూ కేంద్రం బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఆయన సానుకూలంగా స్పందించి మెనూ వెంటనే జిఎం నాగేశ్వరావుతో చరవాణిలో మాట్లాడి ప్రజల సౌకర్యార్థం అండర్ పాసింగ్ ఏర్పాటు చేయాలని అప్పటివరకు ఫ్లైఓవర్ నిర్మాణ పనులు తాత్కాలికంగా నిలుపుదల చేసి సమస్యను పరిష్కరించాలని ఆయనకు వివరించడం జరిగింది. సమస్య పరిష్కరించేందుకు తప్పక కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు గుండాల నరేష్ గౌడ్, బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి మాస శ్రీనివాస్,బీజేపీ రాష్ట్ర నాయకులు రుద్రవరం లింగస్వామి,బిజెపి నాయకులు కందాటి చంద్రారెడ్డి,ముక్కామల పరమేష్,ఘటోజు నరేంద్ర చారి,అఖిలపక్ష నాయకులు ప్రజలు ఆగు అశోక్ గంజి శ్రీరామ్ కే వెంకన్న గడ్డం గోవర్ధన్ జిల్లా విజయ్ తదితరులు పాల్గొన్నారు

## గిరిజనులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

- ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్

**హాలియా,మే26(ప్రజా జ్యోతి) :**గిరిజనులకు ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ అన్నారు.ఆదివారం హాలియా పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో జరుగుతున్న టి ఆర్ టి ఎస్ శిక్షణ తరగతుల ముగింపు సభలో పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన రైతుల సంక్షేమం భూ సమస్యల పరిష్కారం కోసం తీసుకొచ్చిన భూభారతి శాశ్వత పరిష్కారం చూపుతుందని అన్నారు అందులో భాగంగానే పైలెట్ ప్రాజెక్టుగా తిరుమలగిరి సాగర్ ఎంచుకొని ప్రభుత్వ కాందీ శీకులు,ఫారెస్ట్ భూముల పట్టాలు ఇచ్చేందుకు శ్రీకారం చుట్టిందని తెలిపారు.ఎం సి కోటిరెడ్డి మాట్లాడుతూ 10 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని గిరిజన తండాలను రెవిన్యూ గ్రామపంచాయతీలుగా గుర్తించాలన్నారు.గిరిజనుల న్యాయపరమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కారం చేయాలని అన్నారు.కార్యక్రమంలో మాజీ ఎంపీపీ భగవాన్ నాయక్, టిఆర్పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ధీరావత్ రవి నాయక్,రమాత్ శంకర్ నాయక్, లాల్ సింగ్ నాయక్, రమావత్ లలితా బాయ్,జవహర్ నాయక్, ఆంగోతు వెంకన్న నాయక్, చంద్రుడు నాయక్,రాగ్యా నాయక్, శ్రీను నాయక్,సురేష్,భాస్కర్ నాయక్,అశోక్ నాయక్,లాలూ నాయక్,రమేష్ నాయక్,రాజు నాయక్,సురేష్ నాయక్,రాజ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## ఏ-1 బ్లడ్ డొనేషన్

### కోదాడ ఆధ్వర్యంలో మరోసారి రక్తదానం



**కోదాడ టౌన్ ,మే 25 (ప్రజా జ్యోతి):** రక్తదానం ప్రాణదానం తో సమానం అని ఏ-1 బ్లడ్ డొనేషన్ అధ్యక్షుడు నజీర్ అన్నారు ఈరోజు వైష్ణవి హాస్పటల్ లో చికిత్స పొందుతున్న అనంతగిరి గ్రామనికి చెందిన సైదమ్మ ఆపరేషన్ నిమిత్తం బి పాజిటివ్ అవసరం పడగా వారు ఏ-1 బ్లడ్ డొనేషన్ వ్యవస్థాపకులు నజీర్ ను సంప్రదించగా వారు స్పందించి వారి గ్రూపులో సభ్యుడైనటువంటి కోదాడ కే ఎల్ ఆర్ కిచెందిన వంగవీటి అమ్రేష్కి ఫోన్ చేయగా నేనిస్తానని ముందుకు రావడం తో రక్తదానం చేయించినట్లు తెలిపారు నజీర్ ప్రమాదం లో గాయపడిన వారికీ ఆపదలో ఉన్న వారికీ చాలా మందితో రక్తదానం చేఇంచి ప్రాణదాతగా నిలిచామన్నారు బ్లడ్ అవసరం ఉన్న వాళ్ళు ఎవరైనా సరే నజీర్ ని సంప్రదిస్తే 9989197468 తనవంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు ఈ కార్యక్రమం గ్రూప్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి మహానాడుకి వేలాదిగా తరలిరావాలి

- టిటిడిపి రాష్ట్ర నాయకుడు పోగుల సైదులు గౌడ్



**మిర్యాలగూడ, మే 25,( ప్రజాజ్యోతి ):** ఈనెల 27, 28, 29 తేదీలలో ఏపీలోని కడపలో జరిగే తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమానికి వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని తెలంగాణ టిడిపి రాష్ట్ర నాయకుడు పోగుల సైదులు గౌడ్ కోరారు. ఆదివారం స్థానికంగా మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జన్మదినోత్సవ సందర్భంగా ప్రతియేటా పార్టీ ప్రతినిధుల మహా సభ మహానాడు ను జరుపుకోవడం టిడిపి సంప్రదాయమన్నారు. ఈ నెల 27.28,29 తేదీలలో కడపలో నిర్వహిస్తున్న మహానాడులో టిడిపి కుటుంబ సభ్యులందరూ భాగస్వాములై విజయవంతం చేయాలన్నారు.బడుగు బలహీన వర్గాల కోసం ఏర్పడ్డ తెలుగుదేశం పార్టీ ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవాలయం అనే నినాదంతో తెలుగువాడి ఆత్మగౌరవ ప్రతీకగా తెలుగు ప్రజల కోసం పుట్టుకొచ్చిన పార్టీ అన్నారు. తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్రంలోనూ పేదల కడుపు నింపేందుకు రెండు రూపాయలకే కిలో బియ్యం,పటేల్ పట్వారి వ్యవస్థను రద్దుచేసి, బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు రాజకీయ అవకాశం కల్పించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. మహానాడులో అధినేతలు అందించే సలహా సూచనలతో తెలంగాణలో కూడా టిడిపి బలోపేతానికి నాయకులు కార్యకర్తలు కృషి చేయాలన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**తుర్కపల్లి మండలం, మే 25(ప్రజా జ్యోతి)** ఇబ్రహీంపురం గ్రామానికి చెందిన మర్యాల నరేష్ ఇటీవల మరణించడంతో ఆయన కుటుంబానికి అన్నం కుటుంబ సభ్యులు 20వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆదివారం అందజేశారు .ఈ కార్యక్రమంలో అన్నం కిషన్ రెడ్డి, అన్నం మహిపాల్ రెడ్డి, అన్నం ఇంద్రారెడ్డి, దయాకర్ రెడ్డి, బాలరెడ్డి, అన్నం పుష్పమ్మ ,అన్నం తరుణ్, అన్నం శ్రీనివాస్ రెడ్డి, ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి, రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహాల ప్రతిష్టపనలో పాల్గొన్న ఎమ్మెల్యే



**చింతపల్లి మే 25 (ప్రజాజ్యోతి)**చింతపల్లి మండలం తక్కళ్లపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన దేవాలయాల్లో ఈదమ్మ,మాడలయ్య,సీతాలమ్మా విగ్రహాల ప్రతిష్టపాన కార్యక్రమంలో దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ పాల్గొన్నారు.అనంతరం ప్రత్యేక పూజలు నర్వహించారు.ఆయన మాట్లాడుతూ దైవ చింతనతో మనషిక ప్రశాంతత లభిస్తుందని ప్రతి ఒక్కరు దైవచింతనతో ఉండాలని అయన కోరారు.ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ చైర్మన్ దొంతం అలివేలు సంజీవ రెడ్డి,మాజీ ఎంపీపీ కొందూరి భవాని పవన్ కుమార్,తక్కళ్లపల్లి మాజీ సర్పంచి గుండ్లపల్లి అనిత నర్సింహా రెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు

# కల్తీ పాల కేంద్రాలపై కొరవడిన నిఘా నేత్రం

- ఫుడ్ సెప్టి అధికారి పట్టించుకోరా ? వదిలేస్తారా! - అర్ధరాత్రిలో వేల లీటర్ల ప్యాకెట్ పాలు డబ్బాల్లోకి
- ప్రొద్దున స్వచ్ఛమైన బర్రె పాలు అని బోర్డులు.. - ఆ పాలకేంద్రాలు ప్రజాల పాలిట పాశ గండాలు
- పశువులు లేని పాలుఎక్కడివి ఎలా వస్తున్నాయ్?







**ఆర్మూర్, మే 25 ఆర్ సి (ప్రజాజ్యోతి)** ఆర్మూర్ కేంద్రంగా కొనసాగుతున్న విష కల్తీ పాల కేంద్రాలపై కొరవడిన ఫుడ్ సేఫ్టీ అధికారుల నిఘా నేత్రం ప్రజలు రోగాల రొంపిలోకి వెళ్లిన గాని పట్టించుకోరా? అసలు పాల కేంద్రాలకు మున్సిపల్ అధికారులచే ఎప్పుడైనా తనిఖీలు చేయించారా? మున్సిపల్ నుండి ఇచ్చే ట్రేడ్ లైసెన్స్ వారికి ఉన్నాయా? ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ ఇచ్చే సర్టిఫికెట్ ఉందా? పాలను గ్రేడింగ్ చేసే ల్యాబ్ సర్టిఫికెట్ ఉందా? క్వాలిటీ కంట్రోల్ సర్టిపై ఉ ందా? వీటిని బట్టి చూస్తే ఇవేమీ లేకుండానే రోడ్లపై బోర్డులు పెట్టి స్వచ్ఛమైన బర్రె పాలు, పెరుగు నెయ్యి లభించును అని పెద్దపెద్ద కటౌట్ బోర్డింగ్ లు పెట్టి ప్రజలను ప్రలోభాలకు గురిచేసి మోసం చేసి సొమ్ము చేసుకుంటున్నారు.అర్ధరాత్రి వేళ లీటర్ల కొద్దీ ప్యాకెట్ల పాలు డబ్బాలోకి చేరుస్తున్నారు.ఎవరు కొనుగోలు చేయని ఎక్కువ సెల్లింగ్ లేని కంపెనీ పాల ప్యాకెట్లనుఇలా రాత్రి సమయంలో పాల కేంద్రాలలో డబ్బాలకు డబ్బాలు నింపి ఉ దయం అమ్మేస్తున్నారు.తగినన్ని పశువులే లేని ప్రాంతం లో పాలు ఎక్కడినుండి వస్తున్నాయి ? ఆ పాల కేంద్రాలు ప్రజల పాలిట పాశ గండాలుగా మారుతున్నాయి ఇప్పటికైనా ఫుడ్ సేఫ్టీ అధికారులు చర్యలు తీసుకుంటేనే ప్రజలకు మంచి ఆరోగ్యాన్ని ఇచ్చిన వారవుతారు.లేదంటే అంతే సుమ !!మనకు తెలియకుండానే మన ఆరోగ్యాన్ని మనమే నశింప చేసుకుంటున్నాం ఈత చెట్లు లేకుండా కృత్రిమ కల్లు ఏ విధంగా తయారు చేస్తున్నారో అదేవిధంగా పశువులు లేకున్నా పాలు ఇవ్వకుండానే రసాయనాలతో కృత్రిమ పాలు తయారు చేస్తున్నారు. ఆర్మూర్ ప్రాంతం లో లక్షల సంఖ్యలో ఉన్న జనాభాకు స్వచ్ఛమైన పాలు దొరకడం గగనమే..

**ఆ పాలు ప్రాణాలకు ముప్పంటున్న వైద్యులు**

తెలంగాణ ఆహార పరిశోధన విభాగం చర్యలు తీసుకుని వారి యొక్క కర్తవ్యాన్నినిర్వహించాలి ప్రతి పాల కేంద్రాన్ని పరిశీలించి పాలను ల్యాబ్ కు పంపించి టెస్టులు చేసిన పాలనే విక్రయించాలి ప్రతి పాల కేంద్రం స్వచ్ఛమైన పాలనే అమ్మాలి నకిలీ కల్తీ పాలు అమ్మితే కఠిన చర్యలు శిక్షలు ఉ ంటాయని హెచ్చరికలు జారీ చేయాలి రసాయనాలతో తయారైన పాలను అమ్మి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న పాల కేంద్ర యజమానులకు నోటీసులు ఇచ్చి కేంద్రాలను మూసి వేయించాలని ప్రజలు రోగాల బారిన పడకుండా ప్రజల ప్రాణాలు కాపాడాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. అలాంటి విష రసాయనాలు కలిసిన పాలు తాగితే ప్రాణాలకు ముప్పే అనే అంటున్నా వైద్యులు.

**ఏది అసలో ఏది నకిలో తెలియని ప్రజలు**

ఉదయం నిద్దుర లేవగానే పుట్టిన పిల్లల నుండి పండు ముసలి వరకు పాలు లేదా చాయ్ కచ్చితంగా కావాల్సిందే అలాంటి రోజులు ఉన్నాయి అయితే ఉదయం గ్రామాల నుండి పాలను తీసుకువచ్చే కొందరు వ్యాపారులు ఉ దయమే మోటార్ సైకిల్ కి రెండు వైపులా డబ్బాలను కట్టుకొని పల్లె నుండి పట్నం కు పాలు తెస్తారు.అయితే వారు వచ్చే మార్గం లో ఒక బ్రిడ్జ్ దగ్గర ఆగి కాలి పాలడబ్బాలలో ప్యాకెట్ పాలను నింపు కొని నీళ్లు కలుపుతూఉండగా చుసిన వారు.ఇదేంటి అని నిలదీసిన సంఘటనలు ఉన్నాయ్ ఇవి స్వచమైన గేదె పాలు అని అమాయక ప్రజలను బురడి కొట్టిస్తున్నారు.కల్తీ పాలు అమ్మి పాపల బారిన పడకండి స్వచమైన పాలను అమ్మి ప్రజల ఆరోగ్యానికి మీవంతు కృషి చేయండి. రసయనాలు కలిపినా పాలను అమ్మి ప్రజలను క్యాన్సర్ బారిన రోగాల బారిన పడకుండా చుడండి,ప్రజల అరగ్యమే ముఖ్యం గనుక మంచి పాలను అమ్మి మీ వంతు కర్తవ్యాన్ని నెరవేర్చండి అని పలువురు నేటిజన్స్ అంటున్నారు.

# అగ్రవర్ణ పేద విద్యార్థులకు రిజర్వేషన్ ఒక వరం

- అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్







**నిజామాబాద్ అర్బన్, ప్రజాజ్యోతి :** ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మాణిక్ భవన్ స్కూల్ లో ప్రతిభా పురస్కారం 2025 సభ ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ హాజరు అయ్యారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు కేంద్ర ప్రభుత్వం నరేంద్రమోదీ గారు అగ్రవర్ణంలో ఉన్న పేద విద్యార్థుల ఉన్నత చదువులకు, ఉ ద్యోగ అవకాశాలకు ఉపయోగపడే విదంగా %జుబొ% రిజర్వేషన్ తీసుకురావడం గొప్ప చారిత్రాత్మక నిర్ణయం అన్నారు. అగ్రవర్ణ కులాలలో పేద, మధ్యతరగతి విద్యార్థులు %జుబొ% రిజర్వేషన్ ఉపయోగించుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు. విద్యార్థులు మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం, ఆరోగ్యం కోసం విద్యాతోపాటు క్రీడలు, యోగ, కళా సాంస్కృతిక కార్యక్రమాలలో కూడా రాణించాలని సూచించారు.విద్యార్థులు ఈ రోజుల్లో ఎక్కువ సెల్ ఫోన్ కు బంధీలు అవుతున్నారని దాని ధ్వరా బంగారు భవిష్యత్తును కోల్పోతున్నారని అన్నారు ముఖ్యంగా తల్లి, తండ్రులు వీలైనంత వరకు పిల్లలను సెల్ ఫోన్ కు దూరంగా ఉంచాలని సూచించారు. విద్యార్థులకు చిన్నప్పటినుండే మన ఆచార అలవాట్ల గురించి హిందూ ధర్మ సంస్కృతి సాంప్రదాయాలను అలవాటు చేయాలనీ సూచించారు.అనంతరం పదోతరగతి, ఇంటర్మీడియట్, ఎంసెట్ లలో ఉత్తమ ప్రతిభ కనపర్చిన విద్యార్థులను సన్మానించి మెడల్స్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, ధన్ పాల్



శ్రీనివాస్, ఇంగు ప్రసాద్, రవీందర్, భోజ రాజు, చిరంజీవ రాజు, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదాన్ని నక్సలిజాన్ని ఉక్కుపాదంతో అణచివేస్తాం

- అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

**నిజామాబాద్ అర్బన్, ప్రజాజ్యోతి :**మాన్ కీ బాత్ కార్యక్రమంలో భాగంగా మార్వాడిగల్లీ బూత్ నెంబర్ 43 బిజెపి నాయకులు, కార్యకర్తలతో కలిసి అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ నరేంద్రమోదీ సందేశాన్ని విక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు నరేంద్రమోదీ జాతిని ఉద్దేశించి గొప్ప సందేశాన్ని ఇచ్చారని అన్నారు. ఆపరేషన్ సిందూర్ లో భారత సైన్యం చూపిన వీరత్వానికి ప్రపంచదేశాలు అశ్చర్యపోయాయి అన్నారు ఆపరేషన్ కాగర్ తో 2026 మార్చ్ లోపు దేశంలో నక్సలిజాన్ని నామరూపాలు లేకుండా చేయాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ముందుకు పోతుందని అన్నారు.ఎందరో జాతీయ వాదులను, మన జవానుల మృతికి కారకుడైనా నంబల కేశవరావు వంటి కరుడుకట్టిన తీవ్రవాదులను హతమార్చడం వల్ల దేశ ప్రజలందరు సంబురాలు చేసుకుంటున్నారన్నారు. వ్యవసాయ రంగంలో భారత దేశం సాంకేతికంగా ఎంతో అభివృద్ధిని సాధించిందని అన్నారు మన తెలంగాణలో



సంగారెడ్డి జిల్లాలో డ్రోన్ పరికరంతో 50 ఎకరాలలో మహిళలు పొలాలకు స్ప్రే చేసిన విధానం నిదర్శనం అన్నారు. వ్యవసాయ డ్రోన్ పరికరాలకు కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ కూడా ఇస్తూ మహిళను, యువతను వ్యవసాయ రంగంలో ప్రోత్సాహిస్తుందని అన్నారు.ఆరోగ్యవంతమైన జీవనానికి ప్రతి వ్యక్తి యోగ అలవాటు చేసుకోవాలన్నారు ప్రపంచ యోగ దినోత్సవం జూన్ 21న ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. ఖేలో ఇండియా పేరుతో కేంద్ర ప్రభుత్వం గ్రామీణ స్థాయి క్రీడాకారులను ప్రోత్సాహంచే విదంగా జాతీయ, అంతర్జాతీయ, ఓలంపిక్ స్థాయిలో రానించే విదంగా క్రీడాకారులను ప్రోత్సాహించడం జరుగుతుంది అన్నారు. తేన ఉత్పత్తులలో భారతదేశం అగ్ర స్థానంలో ఉందన్నారు ముఖ్యంగా గిరిజన మహిళలు, యువత ఈ రంగంలో రానిస్తున్నారని తెలియజేసారు. భారత దేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడుపుతు గొప్ప ఆర్థిక వ్యవస్థ కలిగిన భారత్ ను ప్రపంచంలో అగ్రగామిగా నిలబెట్టే లక్ష్యంతో బిజెపి కేంద్రప్రభుత్వం పని చేయడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో సీతారాం పండే, కమల్, కృష్ణ, గోపాల్ వినయ్, ధనరాజ్, మారుతి,జయ ప్రకాష్, బాలకిషన్,ఓం అటల్, అశోక్, రఘునాథ్ చౌదరి,శ్రీను,పవన్ ముందడ,సత్యనారాయణ, నాగలా,సుఖీరాజ్.బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మునీర్ మరణం సింగరేణికీ తీరనిలోటు

**నిజామాబాద్ అర్బన్, ప్రజాజ్యోతి :** మునీర్ ఆకస్మిక మరణం సింగరేణి కార్మిక వర్గానికి తీరనిలోటని ఇంటరనేషనల్ దళిత జర్నలిస్ట్ నెటవర్క్ (ఐడి జెఎన్ ) ఛైర్మెన్ మల్లేపల్లి లక్ష్మయ్య, తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ మంద జనార్ధన్, కో కన్వీనర్ ఎడ్ల సంజీవ్ లు అన్నారు. అనారోగ్యంతో శనివారం రాత్రి మునీర్ ఆకస్మిక మరణం చెందారు. మునీర్ మరణించాడంటే నమ్మలేక పోతున్నాము. తండ్రి కార్మికునిగా పని చేయడంతో మొదట అటువైపు అడుగులు వేశారు. ఆలా కార్మికుని కొడుకుగా, కార్మికుడిగా పని చేస్తూనే కార్మిక సమస్యలపై విప్లవ కార్యకర్తగా పని చేశారు. మరోవైపు ప్రజా సమస్యలను వెలికి తీస్తూ, కార్మిక సమస్యపై స్పందిస్తూ జర్నలిస్టుగా కొనసాగారు. తెలంగాణ ఉద్యమకారుడిగా అన్ని భాద్యతలను ప్రేమతో, సమర్థవంతంగా నిర్వహించిన గొప్ప నాయకుడు. అటువంటి నాయకుడు, మా మిత్రుణ్ణి కోల్పోవడం భవిష్యత్ సమాజానికి ఎనలేని నష్టం. సింగరేణి జెఎసి కన్వీనర్ గా పని చేశారు. ముఖ్యనంగా సింగరేణి కార్మిక వర్గానికి తీరనిలోటు. హైదరాబాద్ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ మరణించారు. ఈ సందర్భంగా ఐడిజెఎన్ రాష్ట్ర కమిటీ తరుపున మునీర్ కుటుంబానికి సంతాపం తెలియజేయడం జరిగింది.



# రైతుల కన్నీళ్ల కంటే అందాల పోటీలు ముఖ్యమా?

- వడ్లు నానిపోయి రైతులు ఏడుస్తుంటే పట్టదా
- పదవుల పాకులటకోసం ఢిల్లీకి వెళ్తారా! అని
- ప్రభుత్వన్ని నిలదీసిన ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి,



**ఆర్మూర్, మే 25ఆర్ సి (ప్రజాజ్యోతి)** ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డి,ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వానలకు వడ్లు నానుతున్న పట్టించుకొని అసమర్థ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని రైతు రైతు ప్రభుత్వం అని మాటలకు మాత్రమే చేతులలో లేదని రైతు రుణమాఫీ గాని రైతు భరోసా కానీ ఏది కూడా సక్రమంగా అమలు చేయలేదని రైతులు అని పేరుకు మాత్రమే పలకడం అని ఎక్కడా కూడా రైతులకు మేలు చేసిన అనవాళ్ళు లేవని అందాల పోటీ పై ఉన్న శ్రద్ధ రైతులపై లేదు అని కేంద్ర ప్రభుత్వం రైతులకు మేలు చేయాలని పనిచేస్తే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఆ దిశగా అడుగులు వేయడం లేదు, అందాల పోటీ పై ఉన్న శ్రద్ధ పరిపాలనపై లేదు అని ఆదాయం లేదు అంటూనే విచ్చలవిడిగా ఖర్చు చేస్తున్న ఈ ప్రభుత్వాన్ని ఏమనలో అర్థం కావడం లేదని సీనియర్ మంత్రులు ఉన్న పరిపాలన చేయడం చేతకాకపోవడం శోచనీయమని ఇకనైనా ప్రభుత్వం మాటలు ఆపి చేతల్లో చూపించాలని కోరారు, రాహుల్ గాంధీ దేశ భద్రత విషయంలో ఆర్మీ వాళ్ళని చులకనగా మాట్లాడడం తగదని రాజకీయం పార్టీల వరకే అని దేశ భద్రత విషయంలో అందరు కలిసి ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ పాలేపు రాజు,ఆర్మూర్ పట్టణ అధ్యక్షుడు మందుల బాలు,నూతల శ్రీనివాస్,జెస్సు అనిల్, రంగన్న మాజీ ఎంపిటిసి రాజ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

- 15 సంవత్సరాల తర్వాత కలయిక



**ఆర్మూర్, మే 25 ఆర్ సి (ప్రజా జ్యోతి,)** జక్రాన్ పల్లి మండలంలోని లక్ష్మాపూర్ గ్రామంలో స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో ఆదివారం 2009.2010 పదవ తరగతి విద్యార్థులు 15 సంవత్సరాల తర్వాత ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించుకున్నారు.విద్యార్థి దశలో వ్యవహరించిన తిరు ఉపాధ్యాయులు తీసుకున్న శ్రద్ధను నెమరు వేసుకున్నారు.విద్యార్థులు ఉ పాధ్యాయులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని ఆటపాటలతో సందడి చేశారు.అనంతరం అందరూ.కలిసి సంక్షిప్త భోజనాలు చేశారు.విద్యార్థులు గురువు లను శాలువాతో సన్మానించారు .ఈ కార్యక్రమంలో ఉ పాధ్యాయులు ,గంగాధర్,సంతోష్ ,సుధాకర్, జీవన్ ,విద్యార్థులు పాల్గొన్నారు.

# జ్ఞాన సమాజ నిర్మాణమే స్వేరోల లక్ష్యం- సాయి



**ప్రజాజ్యోతి న్యూస్ నిజామాబాదు రూరల్ ఆర్ సి** పడకల్లో ఆదివారంనాడు స్వేరో విక్టరీ డేను నిర్వహించారు. ప్రపంచంలో ఎత్తయిన శిఖరాన్ని అధిరోహించిన మాలవత్ పూర్ణ విజయాన్ని పురస్కరించుకొని విక్టరీ డేను నిర్వహించి పదవ తరగతి లో మరియు ఇంటర్ లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ఘనంగా సన్మానించినట్లు స్వేరో రాష్ట్ర నాయకులు సాయి తెలిపారు. విద్యార్థులు శ్రద్ధగా చదివి ఉన్నతంగా ఎదగాలని కోరారు. చదువు విషయంలో ఎల్లవేళలా విద్యార్థులకు స్వేరో నెట్వర్క్ అందుబాటులో ఉంటుందని చెప్పారు. ఎవరెస్టు శిఖరం అధిరోహించిన మాలవత్ పూర్ణను ఆదర్శంగా తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రంలో స్వేరోనాయకులు యమ్ ఆశన్న, పిల్లి సంజీవ్, బొడ ప్రసాద్,పిల్లి గణేష్,సౌందర్య, మనిదీప్ యశ్వంత్. చెర్రీ,సురేష్ , విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పర్యావరంం పై అవగాహన





**నిజామాబాద్ అర్బన్, ప్రజాజ్యోతి,** ప్రపంచం పర్యావరణ పై అవగాహనా దినోత్సవకార్యక్రమలలో భాగంగా దక్షిణ మధ్య రైల్వే హైదరాబాద్ డివిజన్ లో ని నిజామాబాదు రైల్వే స్టేషన్ లో వైద్యధికారిని దీప ఆధ్వర్యంలో 4 వ రోజు కార్యక్రమం లో భాగంగా ప్లాస్టిక్ వస్తువుల వినియోగం పర్యావరణము పై వాటి దుష్ప్రభావం మీద ప్రయాణికుల కు అవగాహన కల్పించారు, ప్లాస్టిక్ సీసా లలో నీరు వినియోగించటం తద్వారా వచ్చు ఆరోగ్య సమస్యలపై రైల్వే వైద్యది కారిని దీప ప్రయాణికులకు అవగాహనా కల్పించారు. ప్రయాణికులు తమ వెంట ప్లాస్టిక్ రహిత మంచినీటి సీసాలు తీసుకుపోవాలి అని సూచించారు, హెల్త్ ఇన్స్పెక్టర్ శ్రీ ప్రేమ సాగర్ మాట్లాడుతూ ప్రయాణికులు ప్లాట్ఫారం పై వున్న చెత్త కుండీలను వ్యర్థ పదార్థములు వేయుటకు ఉ పయోగి %శీ%చాలని సూచించారు. అనంతరం అవగాహనా నిమిత్తమ్ ప్రయాణికులకు స్టీల్ వాటర్ బాటిల్స్ ను ఉచితం గా పంపిణీ చేసారు. ఈ కార్యక్రమం లో వైద్యాధికారి దీప, స్టేషన్ మేనేజర్ సదా శివుడు, కమర్షియల్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్, సీనియర్ సెక్షన్ ఇంజనీర్ చంద్ర శేఖర్ , రైల్వే రక్షక దళ సిబంది తదితరులు పాల్గొన్నారు.

## రెండో పెండ్లి చేసుకుంటానన్న
# తండ్రిని గొడ్డలితో కొట్టి చంపిన కొడుకు

**కామారెడ్డి రూరల్ ప్రజా జ్యోతి మే 25** లింగంపేట్ మండలం అయ్యపల్లిలో దేవసూత్ పకీర (45)ను కొడుకు, తండ్రి రెండో పెళ్లి చేసుకుంటానని చెప్పడంతో ఆవేశంలో కొడుకు ప్రకాష్ శనివారం రాత్రి తండ్రిని గొడ్డలితో తలపై కొట్టడంతో సంఘటన స్థలంలోనే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఆదివారం ఉదయం లింగంపేట్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



## స్వేరో ఆధ్వర్యంలో ఘనంగా విక్టరీ డే

### ...స్వేరో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బోర్ర సురేష్ కుమార్

చిన్నకోడూర్, మే 25(ప్రజాజ్యోతి): మండల పరిధి అనంతసాగర్ గ్రామంలో స్వేరో ఆధ్వర్యంలో ఘనంగా విక్టరీ డే ను నిర్వహించారు .ఈ సందర్భంగా స్వేరో రాష్ట్ర కార్యవర్గ



సభ్యులు బోర్ర .సురేష్ కుమార్ మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో ముఖ్యంగా దళిత బహుజన సమాజాల సామాజిక న్యాయ పోరాటంలో ఒక బంగారు ఘట్టం. ఈరోజు విక్టరీ డే గా జరుపుకోవడం జరిగిందన్నారు. కేవలం ఒక విజయం దినోత్సవం కాదు. అణచివేతకు గురైన సమాజాల నుంచి వచ్చిన బాలికలు అసాధ్యాన్ని సాధించిన గొప్ప సందేశాన్ని ప్రపంచానికి అందించిన ఈరోజు. మలవతు పూర్ణ ,సాధనపల్లి ఆనంద్ కుమార్ అనేఇద్దరు స్వేరో విద్యార్థులు ప్రపంచంలోనే అత్యున్నత శిఖరం ఎవరెస్టును అందించి. చరిత్ర సృష్టించారు. చేరో విక్టరీ డే కేవలం జ్ఞాపకాల పరిమితం కాకుండా. స్ఫూర్తిదాయకంగా చర్యల ద్వారా గ్రామాలలో తండాలలో పట్టణాలలో పిల్లల కలలను బలపరిచే ప్రేరణ దినంగా మార్చాలి. జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్వేరో విక్టరీ డే కో కన్వీనర్ , బిపిఎల్ మెట్ల. శంకర్, పిపిఎల్ జిల్లా ఉపాధ్యక్షులు పొన్నాల నర్సింలు, స్వేరో మాజీ ఉపాధ్యక్షులు బాబు, పి పి ఎల్ జిల్లా నాయకులు చేవెల్లి .మోహన్, దళిత బహుజన ఫ్రంట్ జిల్లా ఉపాధ్యక్షులు పోతరాజు శంకర్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిక

తొగుట మే25( ప్రజా జ్యోతి ): మండలం గుడికందుల గ్రామానికి చెందిన యూత్ అధ్యక్షుడు బిజెపికి



చెందిన ఉప్పరి శ్రీనివాస్ దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి మాజీ ఎంపీపీ గాంధారి లత నరేందర్ రెడ్డి మాజీ సర్పంచ్ కొండల్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, గుడికందుల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాములు బ్రె%శీ%కల స్వామి ఓలపుకరుణాకర్ చిక్కుడు కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు

## చిన్నారులను ఆశీర్వదించిన

### దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

తొగుట మే25 (ప్రజా జ్యోతి ) : మండలం లో ఆదివారం రోజున దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, దివంగత మాజీ




ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి సతీమణి సోలిపేట సుజాతమ్మ లతో కలిసి పర్యటించారు. తుక్కాపూర్ లో బి ఆర్ ఎస్ నాయకులు చిక్కుడు రాజు, పెద్ద మాసాన్ పల్లి లో టి ఆర్ ఎస్ నాయకులు పన్యాల మధుసూదన్ రెడ్డి ల కుమార్తె, కుమారుల నూతన వస్త్రాలంకరణ కార్యక్రమం లో పాల్గొని చిన్నారులను ఆశీర్వాదించారు.. అనంతరం పెద్ద మాసాన్ పల్లి లో బి ఆర్ ఎస్ నాయకులు కోల కనకయ్య గౌడ్ ను ఎమ్మెల్యే పరామర్శించారు. ఇటీవల కనకయ్య గౌడ్ తండ్రి సిద్దాగౌడ్ మరణించాడు. ఆయన మృతి పట్ల ప్రగాఢ సంతాపం ప్రకటించారు. ఎమ్మెల్యే వెంట మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, నాయకులు బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, గడీల అనిత లక్ష్మారెడ్డి, దోమల కొమురయ్య, చిలువేరి మల్లారెడ్డి, వేల్పుల స్వామి, బక్క కనకయ్య, బోధనం కనకయ్య, కంది రాంరెడ్డి, మాదాసు అరుణ్ కుమార్, పన్యాల ప్రవీణ్ రెడ్డి,చిక్కుడు రమేష్, ఆల్వాల రాజిరెడ్డి, చిప్ప నర్సింలు, బోయిని శ్రీనివాస్, నర్సింహారెడ్డి, పాత్కుల బాలేష్, పిట్ల వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## భద్రాచల రామయ్య తలంబ్రాలు అందుకున్న చైర్మన్ బల్లి శ్రీనివాస్

### రామకోటి రామరాజు కృషి అమోఘమని కొనియాడిన ఉమామహేశ్వరదేవాలయ చైర్మన్ బల్లి శ్రీనివాస్

గజ్వేల్ ప్రజాజ్యోతి మే 25 భద్రాచల రామయ్య కళ్యాన ముత్యాల తలంబ్రాలు, కళ్యాన శేషవస్త్రాలను ఆదివారం నాడు మర్కూక్ మండలం అంగడికిష్టాపూర్ లోని ఉమామహేశ్వరదేవాలయం చైర్మన్ బల్లి శ్రీనివాస్ దంపతులకు తలంబ్రాల పవిత్రత తెలియజేసి అందజేసి ఆశీర్వాచనాలు అందించారు శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవాసంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు.ఈ సందర్బంగా ఉమామహేశ్వరదేవాలయ చైర్మన్ బల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ భద్రాచల కల్యానానికి వడ్లను ఒలిచి గోటి తలంబ్రాలు అందించామని, తిరిగి కళ్యాన ముత్యాల తలంబ్రాలు



స్వయంగా మా ఇంటికే రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. అందరికీ తలంబ్రాలు అందించాలన్న రామకోటి రామరాజు సంకల్పం గొప్పదన్నారు. రామయ్య తలంబ్రాలు అందుకోవడం మా అదృష్టం అన్నారు.

## అపూర్వ కలయిక

### ఇరవై ఐదు ఏళ్ల తర్వాత కలిసిన స్నేహితులు ఆత్మీయ సమ్మేళనానికి వేదికగా హై స్కూల్

కొల్చారం ( ప్రజాజ్యోతి) చిన్ననాటి జ్ఞాపకాలు, చిలిపి చేష్టలు, కల్మషం లేని స్నేహం ఇరవై ఐదు ఏళ్ల ఎడబాటు తరువాత ఒక్కటైంది. పదో తరగతిలో




విడిపోయిన బాల్య మిత్రుల అపూర్వ కలయికకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేదిక అయింది. మండల కేంద్రం కొల్చారం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1999–2000 పదో తరగతి బ్యాచ్ కు చెందిన విద్యార్థులు ఆదివారం చదువుకున్న చోటే హై స్కూల్ లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. 25 ఏళ్ల కిందట విడిపోయి ఉన్నత చదువులు చదివి ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగాల్లో స్థిరపడిన బాల్య మిత్రులందరూ ఒక చోటకు చేరుకొని చిన్ననాటి మధుర స్మృతులను గుర్తుచేసుకున్నారు. ఒకరినొకరు ఆత్మీయ



పలకరింపులు చేసుకుని కుటుంబ పరిస్థితులను, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. విద్య నేర్పిన ఉపాధ్యాయులను గుర్తు చేసుకున్నారు. పాఠశాల స్థాయి విద్యను అభ్యసించిన రోజులు ఎంతో విలువైనవని, ఆనాటి అనుభూతులు మర్చిపోలేనివని పలువురు తమ మనోభావాలను వ్యక్తపరిచారు.ఉపాధ్యాయులు జగదీష్ చంద్ర,సంగమేశ్వర్, రాంచంద్రశర్మ,ప్రకాశం,మహేందర్, నాగరాజు గౌడ్,రమేష్ కుమార్,అటెండర్ లక్ష్మమ్మ లను శాలువా లతో ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థిని విద్యార్థులు లక్ష్మీనారాయణ, వాసుదేవరావు, అనిల్, పోచయ్య, నర్సింలు, గజిని, రమేష్, పోచయ్య, విద్యాసాగర్, చందర్, నవనీత, అనిత, విమోచన, విజయ్ కుమార్, యాదగిరి, మంజుల, రియాజ్, మహబూబ్, సునీత, శేఖర్, భాస్కర్, శ్రవణ్,వెంకటేశం నర్సింలు, శ్రీనివాస్,దన్ రాజ్,రాజు, శేఖర్,పాల్గొన్నారు.

## విత్తనాలు అందుబాటులో ఉంచాం

### జిల్లా వ్యవసాయ అధికారి వినయ్

మెదక్ ( ప్రజాజ్యోతి), 25 మే : జిల్లాలో రైతులకు జీలుగ, జనుము విత్తనాలు అందుబాటులో ఉంచుతున్నట్లు జిల్లా వ్యవసాయ అధికారి వినయ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పచ్చిరొట్ట విత్తనాలపై జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ మెదక్ జిల్లాకు 15 వేల క్వింటాల జనము , 30, వేల క్వింటాల జీలుగు విత్తనాలకు సరఫరాకు గాను ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించడం జరిగింది అన్నారు.ప్రస్తుతం మెదక్ జిల్లాకు 15 వందల క్వింటాల జనము, 05 వేల క్వింటాల జీలుగు విత్తనాలు ప్రభుత్వం తరఫున అందుబాటులో ఉంచామన్నారు. వరి నాట్లు ఎక్కడైతే ముందు జరుగుతాయో ఆ మండలాల్లో ప్రాథమిక సహకార సంఘాలు, రైతు ఆగ్రోస్ కేంద్రాల వద్ద పచ్చిరొట్ట విత్తనాలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. మిగతా మండలాలకు నాలుగు రోజుల్లో పచ్చిరొట్ట విత్తనాలు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. నేలకు, పంటకు మేలు చేసే పచ్చిరొట్ట ఎరువును తయారు చేసేందుకు ప్రభుత్వం జీలుగ విత్తనాలను రైతులకు సబ్సిడీపై అందజేస్తూ వస్తున్నది. పట్టాదారు పుస్తకం, ఆధార్ కార్డు ఉన్న రైతుకు మాత్రం 50 శాతం వరకు సబ్సిడీపై అందుతుందన్నారు.రసాయన ఎరువులు వాడకాన్ని తగ్గించి సేంద్రీయ పద్ధతిలో భూసారాన్ని పెంచే దిశగా పచ్చిరొట్ట



విత్తనాలు పంపిణీ చేస్తున్నట్లు వివరించారు.

## నేడు ప్రధాని మోదీ గుజరాత్ పర్యటన..!

### రూ. 82,950 కోట్ల విలువైన ప్రాజెక్టులు ప్రారంభం!

ఆపరేషన్ సిందూర్ తర్వాత తొలిసారిగా ప్రధాని మోదీ సోమవారం తన సొంత రాష్ట్రం గుజరాత్‌లో రెండు రోజులు పర్యటించనున్నారు. అక్కడ ఆయన భుజ్, దాహోద్, గాంధీనగర్‌లలో రూ. 82,950 కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులను ప్రారంభిస్తారు. ఈ ప్రాజెక్టులు ఇంధనం, రైల్వేలు, నీటి సరఫరా, పట్టణాభివృద్ధి, రోడ్డు, ఓడరేవు మౌలిక సదుపాయాలు, పర్యాటకం, సాంస్కృతిక ప్రదేశాల అభివృద్ధి వంటి కీలక రంగాల్లో ఉన్నాయి. గుజరాత్ ప్రభుత్వం విడుదల చేసిన ఒక ప్రకటనలో మే 26న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మొదటగా భుజ్‌లో రూ. 53,414 కోట్ల విలువైన పనులు ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ 33 అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించడం. శంకుస్థాపన చేయడం ద్వారా రాష్ట్రానికి బహుమతులు అందజేయనున్నారు.వీటిలో సౌర విద్యుత్ ప్లాంట్లు, విద్యుత్ ప్రసార మార్గాలు, ఓడరేవుల ఆధునీకరణ, రోడ్ల నిర్మాణం, మతపరమైన ప్రదేశాలలో సౌకర్యాల అభివృద్ధి ఉన్నాయి. జామ్‌నగర్‌లో 220/66 కెవి బాబర్జర్ సబ్‌స్టేషన్, మోర్బిలో 11 మెగావాట్ల సోలార్ ప్రాజెక్ట్, కచ్‌లో 10, 35 మెగావాట్ల సోలార్ ప్రాజెక్ట్‌లు, బాబర్జర్‌లో 210 మెగావాట్ల సోలార్ పివి ప్రాజెక్ట్‌లను ప్రధాని మోదీ ప్రారంభిస్తారు.

దాహోద్‌లో 24,000 కోట్ల విలువైన ప్రాజెక్టులు ప్రారంభించనున్నారు. దీనితో పాటు గాంధీధామ్‌లోని డిపిఎ పరిపాలనా కార్యాలయం, మాతా న మఢ్, ఖట్లా భవానీ, జాదు కుండ్ వంటి సాంస్కృతిక, మతపరమైన ప్రదేశాలలో పర్యాటక సంబంధిత అభివృద్ధి పనులు కూడా ప్రారంభించబడతాయి. ఖావ్డా పునరుత్పాదక ఇంధన రంగం నుండి విద్యుత్ ప్రసారం కోసం 800 కెవి హెచ్‌విడిసి ప్రాజెక్ట్, గాంధీధామ్‌లో తుఫాను నిరోధక భూగర్భ పంపిణీ నెట్‌వర్క్, కాండ్లాలో 10 మెగావాట్ల గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్ వంటి ప్రాజెక్టులకు ప్రధానమంత్రి శంకుస్థాపన చేస్తారు. మే 26న ప్రధానమంత్రి దాహోద్‌లోని ఖరోడ్‌లో రూ. 24,000



కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులను ప్రారంభించి, శంకుస్థాపన చేస్తారు.వీటిలో అత్యంత ముఖ్యమైనది లోకోమోటివ్ మాన్యుఫ్యాక్చరింగ్ షాప్–రోలింగ్ స్టాక్ వర్క్‌షాప్, దీని ఖర్చు రూ. 21,405 కోట్లు, ఇందులో దేశంలోనే మొట్టమొదటి 9000 %న్రూ% లోకోమోటివ్ ఇంజిన్ కూడా ఉంది. దీనితో పాటు, ఆనంద్–గోద్రా, మెహ్సానా–పాలన్‌పూర్, రాజ్‌కోట్–హద్మతియా రైల్వే లైన్ల డబ్లింగ్, విద్యుదీకరణ వంటి పనులను కూడా అంకితం చేస్తారు. దాహోద్, మహిసాగర్ జిల్లాల్లో స్వచ్ఛమైన తాగునీటిని అందించడానికి రూ. 181 కోట్ల విలువైన నాలుగు నీటి సరఫరా పథకాలను ప్రారంభించనున్నారు, దీని వలన 193 గ్రామాలు, ఒక పట్టణంలోని 4.62 లక్షల మందికి ప్రయోజనం చేకూరుతుంది.దాహోద్ స్మార్ట్ సిటీ మిషన్ కింద రూ. 233 కోట్ల వ్యయంతో గిరిజన మ్యూజియం, మున్సిపల్ కార్పొరేషన్ భవనం, ఇతర సౌకర్యాలను కూడా ప్రారంభించనున్నారు. పర్యటనలో రెండవ రోజు, మే 27న, ప్రధానమంత్రి గాంధీనగర్‌లోని మహాత్మా మందిర్‌లో రూ. 5,536 కోట్ల విలువైన వివిధ ప్రాజెక్టులను ప్రారంభించి, శంకుస్థాపన చేస్తారు. ఇందులో పట్టణ మౌలిక సదుపాయాలు, రోడ్డు నిర్మాణం, గృహ ప్రాజెక్టులు ఉన్నాయి. వడోదర జిల్లాలో అమృత్–2 పథకం కింద రూ. 581 కోట్లు, రూ. 26 కోట్లతో నాలుగు లేన్ల రోడ్లు, వంతెనల నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు.

## సరిహద్దులు దాటుతున్న సన్నబియ్యం

బియ్యం పథకంపై ఆజమాయిషీ లేకపోవడం వల్ల చౌక బియ్యాన్ని తినడానికి బదులు అమ్ముకోవడానకే ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. ఇది కొందరికి వనరుగా, మరికొందరికి ఆదాయ వనరుగా మారింది. ఈ బియ్యంతో హోటల్లలో టిఫిన్లు తయారవు తున్నాయి. అలాగే సరిహద్దులు దాటి సన్నబియ్యంగా మారుతున్నాయి. పాలకుల దూరాలోచన లేని కారణంగా ఈ బియ్యం కేవలం వ్యాపార దృక్పథంతో సాగుతున్నాయి. సన్నబియ్యం రూపాయికే వస్తాయా అన్నది ఆలోచించడం లేదు. రాయితీ బియ్యం అక్రమ రవాణాను కొందరు వృత్తిగా మార్చుకున్నారు. తెలంగాణ జిల్లాలకు మహారాష్ట్ర అతి సమీపంలో ఉండటం, అక్కడ బియ్యం ధర అధికంగా ఉండటంతో పేదల ఆకలి తీర్చాల్సిన రాయితీ బియ్యాన్ని అక్రమార్కులు సొమ్ము చేసుకుంటున్నారు. రైళ్లలో అక్రమ రవాణా జరుగుతున్నా, బియ్యాన్ని పోలీసులు పట్టుకోవడం నిత్యం జరుగుతున్నా అవకతవకలకు అడ్డుకట్ట పడడం లేదు. దీనిపై సమీక్షించి కఠినంగా వ్యవహరించడంతో పాటు కిలో రూపాయిని కనీసం ఐదు రూపాయలకు పెంచాల్సిన అవసరం ఉంది. ఈ మొత్తాన్ని రైతుల కు మద్దతు ధరలకు కేటాయిస్తే మరీ మంచిది. వేలకోట్లు దండగమారి పథకానికి ఖర్చు చేస్తున్నారు. ఎపి విడిపోయిన తరవాత కూడా ఇంకా ఈ పథకాన్ని అమలు చేస్తున్న తీరు కారణంగా అవినీతి పెరిగి పోతోంది. వేలకోట్లు ఈ పథకం కోసం ఖర్చవుతున్నా మళ్లీ సమీక్ష చేయలేక పోతున్నారు. ఎక్కడ ఓట్లు పోతాయో అన్న అభయం వెన్నాడుతున్నట్లుగా ఉంది. రేషన్ కార్డులు తగ్గించడమంటే పేదవారికి బియ్యం దక్కకుండా అడ్డుకోవడం కాదు. రేషన్ బియ్యం తినే ప్రతిఒక్కరికీ బియ్యం అందిస్తాం అంటూ ప్రజలు కట్టే పన్నులకు పాతరేస్తున్నారు. చౌకధరలకు తీసుకుని బయట అమ్ముకునే వారిని గుర్తించి తొలగించడం లేదు. కార్డులు తగ్గించకున్నా అక్రమాలపై దృష్టి పెట్టడం లేదు. పేదలకు బియ్యం అందించాలన్న సదుద్దేశ్యాన్ని ఎవరూ కాదనలేరు. కానీ రూపాయికే ఇవ్వాలనుకోవడం, అలా ఇచ్చిన బియ్యం అక్రమంగా తరలకుండా కఠినంగా చర్య తీసుకోకపోవమే ఆక్షేపణీయం.

## కూరెళ్ళలో అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీ ఏకగ్రీవం

కోహెడ, మే 25 (ప్రజా జ్యోతి): కోహెడ మండలం కూరెళ్ళలో అంబేద్కర్ యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.కమిటీకి అధ్యక్షుడిగా చిట్యాల శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శిగా పొన్నాల శంకర్ లను నియమించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష,కార్యదర్శులు మాట్లాడుతూ,దళిత హక్కుల పరిరక్షణకు కృషి చేయడం, అంబేద్కర్ సిద్ధాంతాలను ప్రజల్లో విస్తృతంగా వ్యాప్తి చేయడమే తమ లక్ష్యమని నాయకులు తెలిపారు.తమ నియామకానికి సహకరించిన మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు వేల్పుల జాన్, కూరెళ్ళ అంబేద్కర్ సంఘం సభ్యులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్, శంకర్ లు పేర్కొన్నారు. కాగా నూతన కమిటీకి గౌరవ అధ్యక్షులుగా చిట్యాల లింగయ్య, కొమురయ్య, బాలయ్య, ఉపాధ్యక్షుడిగా చిట్యాల రాజమల్లు, కోశాధికారిగా చిట్యాల రాజేశ్, అజయ్, ఆర్గనైజర్లుగా కొంక సతీష్, బోయిని శ్రీకాంత్, కార్యదర్శులుగా చిట్యాల ఐలయ్య, చిట్యాల శ్రీకాంత్, గౌరవ సలహాదారులుగా పొన్నాల రవీంధర్, కట్ల అంజిబాబు, చిట్యాల బాబు, చిట్యాల కుమారస్వామి, మాంకాల శంకర్ లను నియమించినట్లు అధ్యక్షుడు శ్రీనివాస్ తెలిపారు. స్పష్టం చేశారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

హుస్నాబాద్, మే 25 (ప్రజా జ్యోతి): హుస్నాబాద్ పట్టణంలోని బిఎల్ఆర్ ఫంక్షన్ హాల్ లో ఆదివారం 1997– 1998 పదోవ తరగతి బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థుల





ఆత్మీయ సమ్మేళనం పచ్చిమట్ల సరళ, అరుణ, మాధవి, ప్రేమలత, సరూప , ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆత్మీయ సమ్మేళనంలో భాగంగా పూర్వ విద్యార్థులు నాటి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. దాదాపు 25 సంవత్సరాల తర్వాత విద్యార్థులందరూ కలుసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. చిన్ననాటి మధుర స్మృతులను ఒకరికొకరు పంచుకొంటూ సమ్మేళనంలో నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. ఆత్మీయ సమ్మేళనంలో భాగంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటలు, పాటలతో సంతోషంగా గడిపారు. అనంతరం పూర్వ విద్యార్థులు నాటి గురువుల సమక్షంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ హెచ్ఎం వీ చంద్రయ్య , ఉపాధ్యాయులు కే చంద్రయ్య , కనకయ్య, సంధ్య వాలి , స్వర్ణ లీల , శోభ రాణి, విద్యార్థులు స్వప్న , రజిత, సిహెచ్ లక్ష్మి , రాజేశ్వరి, రాధిక, అపర్ణ ,జ్యోతి, నాగరాణి , అనసూర్య, సంధ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం: ఎమ్మెల్యే సంజీవరెడ్డి

నారాయణఖేడ్: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను ప్రతీ ఒక్కరు కొనసాగించాలని నారాయణఖేడ్





శాసనసభ్యులు డా. పట్లోళ్ల సంజీవరెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం మనూర్ మండలంలోని బోరంచ గ్రామంలో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "బోరంచ నా పుట్టిన గ్రామం. నా విద్యాభ్యాసం ఇక్కడి నుంచే ప్రారంభమైంది," అని గుర్తు చేశారు. అంబేద్కర్ గారు అణగారిన వర్గాల సమస్యలను బాగా అర్థం చేసుకున్నవారని, అందుకే వారికి హక్కులు కల్పిస్తూ రాజ్యాంగాన్ని రచించారని అన్నారు. రిజర్వేషన్ల ద్వారా ఎంతో మంది జీవితాల్లో వెలుగులు నింపిన వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. యువత అంబేద్కర్ గారిని ఆదర్శంగా తీసుకొని విద్య, ఉపాధిలో ముందుకు సాగాలని ఆయన సూచించారు. ముఖ్యంగా మహిళలు డిగ్రీ పూర్తి అయ్యే వరకు వివాహం చేయకూడదని తల్లిదండ్రులు గమనించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుర్రపు మచ్చేందర్, రిటైర్డ్ టీచర్ అనంతయ్య, న్యాయవాది సంగన్న, మాక్సుద్, దుర్గప్రసాద్, గుండె రావు పాటిల్, మారుతి, దీపక్ రెడ్డి, అఖిలేశ్ రెడ్డి, మల్లప్ప, దిలీప్ రెడ్డి, శ్రీకాంత్, ఆనంద్, జై భీమ్ ఆర్మీ, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ డ్రైవర్ నిర్లక్ష్యంతో ఓ మహిళకు తీవ్ర గాయాలు

- డ్రైవర్‌పై కేసు నమోదు చేసిన కరన్ కోట్ పోలీసులు



**తాండూర్ మే 25 ప్రజాజ్యోతి :** ఆర్టిసి డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా ఓ మహిళకు తీవ్ర గాయాలు అయిన ఘటన ఆదివారం రోజు ఉదయం చోటు చేసుకుంది. కరణ్ కోట్ ఎస్సై విఠల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం తాండూర్ మండలం కరన్ కోట్ గ్రామానికి వెళ్లిన ఆర్టీసీ బస్సు ప్రయాణికులను ఎక్కించుకొని తాండూరుకు తిరుగు ప్రయాణంలో గ్రామానికి చెందిన బాయమోళ్ళ బాలమణి అనే 54 సంవత్సరాల మహిళా తన తల్లి అయిన మాణిక్య మ్మను తాండూర్ వెళ్ళే ఆర్టీసీ బస్సులో ఎక్కించి బస్సులో నుండి దిగే క్రమంలో బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంతో ఆర్టీసీ బస్సు నంబర్ టీజి 34జెడ్ 0059 గల బస్సును ముందుకు తీసుకు వెళ్లడంతో బస్సులో నుండి దిగుతున్న బాలమణి అదుపుతప్పి బస్సు టైర్ల కింద పడటంతో ఎడమ కాలు మీద నుండి బస్సు టైర్ వెళ్లగా ఆమె ఎడమ కాలుకు బలమైన రక్తపు గాయం అయినదని చెప్పారు.ఇది గమనించిన స్థానికులు తీవ్ర గాయాలకు గురైన ఆ మహిళను చికిత్స కోసం తాండూర్ లోని ఆస్పత్రికి తరలించారని చెప్పారు. అక్కడి చికిత్స అందించిన వైద్యులు మెరుగైన వైద్యం కోసం వికారాబాద్ పట్టణానికి తరలించాలని సూచించినట్లు చెప్పారు. మహిళ కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు బస్సు డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

## స్వస్థిశ్రీ చాంద్రమాన శ్రీ విశ్వవసునామ సంవత్సర వైశాఖ బహుళ అమావాస్య, మంగళవారం



**మోమిన్ పేట్ మే 25 (ప్రజా జ్యోతి) :** 27/05/2025 రోజు శ్రీ శ్రీ శ్రీ శనైశ్చర స్వామి జన్మోత్సవాన్ని పురస్కరించుకొని ఎన్కతల (ఏనుగుతల) క్షేత్రం లో హంసారుడుడై, భక్తుల కష్టాలు,బాధలు దూరం చేస్తూ, కోరుకున్నవారికి కొంగు బంగారంగా నిలిచి, ప్రసన్నవదనుడై, కొండంత అండగా వెన్నంటే నిలిచి భక్తులను కాపాడుతున్న శ్రీ శనైశ్చర స్వామి కి ప్రత్యేక పూజలు అలంకారాలు జరపబడతాయి.. ఈ అమావాస్య రోజు శనిదేవుని సేవించిన, పితృదేవతల అనుగ్రాన్ని ప్రసాదించి.. కష్టాలను దూరం చేసి ముక్తిని ప్రసాదిస్తాడు.. కావున భక్తులెల్లరు స్వామి సేవలో పాల్గొని తరించగలరని మనవి.

## వివాహ వేడుకలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు





**దోమ మే 25 (ప్రజా జ్యోతి) :** మండల పరిధిలోని ఖమ్మం నాచారం గ్రామ వాస్తవ్యులైన దొరశెట్టి శ్రీశైలం కూతురు వధువు అనన్య వరుడు విజయ్ కుమార్ ల వివాహ మహోత్సవం ఆదివారం నాడు తాండూర్ పట్టణంలోని శ్రీ కన్వెన్షన్ లో జరిగింది.ఈ వివాహ వేడుకలో పరిగి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమం లో జిల్లా బిసి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కె రామకృష్ణ ధనేశ్వర్,వికారాబాద్ జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు లాల్ క్రిష్ణ,జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి,దోమ మండల పిఏసియస్ చైర్మన్ యాదవ రెడ్డి,బంగ్లా యాదయ్య గౌడ్,రమేష్ కుటుంబ సభ్యులు శాంతు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్ సమస్యల పరిష్కారానికి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పాదయాత్ర



**శేరిలింగంపల్లి, మే 25 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి డివిజన్ లోగల బాపునగర్, గోపినగర్ లలో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు, డ్రైనేజీ,పలు సమస్యలపై స్థానిక నాయకులతో కలిసి పాదయాత్ర చేస్తూ ప్రజల సమస్యలు తెలుసుకున్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.స్థానిక ప్రజల నుండి వినతులు స్వీకరించారు.పారిశుధ్య పనులు క్రమంగా నిర్వహించడం లేదని,ఓపెన్ డ్రైనేజీ చెత్త నిండిపోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కార్పొరేటర్ దృష్టికి తెచ్చారు.పలు సమస్యలను తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోగా, మరికొన్నింటిని త్వరలో పరిష్కరిస్తామని స్థానికులకు కార్పొరేటర్ హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. రోడ్డుకు అడ్డుగా ఉన్న ఎలక్ట్రికల్ పోల్స్ ను తొలగించి క్రమబద్ధంగా అమర్చుటకై సంబంధిత ఏఈ వెంకట్ రామ్ రెడ్డితో ఫోన్లో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేసిన కార్పొరేటర్ అధికారులకు, కాంట్రాక్టర్లకు ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని,అవసరమైతే ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామని కార్పొరేటర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో బాపునగర్ హనుమాన్ యూత్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, ప్రభాకర్, మహేష్ చారీ, వీరేందర్, జనార్దన్, చంద్రయ్య, శంకరయ్య, సైదులు, స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

## అల్లాపూర్ మాజీ సర్పంచ్, ఉప సర్పంచ్‌లు కాంగ్రెస్ లోనే కొనసాగింపు

- పార్టీ కోసం పని చేయండి మీకోసం నేనున్నానంటూ
- కార్యకర్తలకు అభయమిచ్చిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి





**తాండూర్ మే 25 ప్రజా జ్యోతి :** తాండూర్ మండలం అల్లాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ నందిని గౌడ్, మాజీ ఉపసర్పంచ్ యాదయ్య గౌడ్ కాంగ్రెస్ పార్టీలో తనకు ప్రాధాన్యత ఇవ్వడం లేదనే ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఇట్టి విషయం తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి దృష్టికి వెళ్లడంతో యాదయ్య ను మాట్లాడిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి యాదయ్య నువ్వు పార్టీని వీడాల్సిన అవసరం లేదని పార్టీ కోసం పని చేయాల్సిన కార్యకర్తలు వెనకడుగు వేయడం సరైన పద్ధతి కాదని స్వయంగా చెప్పడంతో రాజీనామా చేసిన యాదయ్య గౌడ్ వెనక్కి తగ్గారు. ఆదివారం రోజు అల్లాపూర్ గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే నివాసానికి చేరుకున్నారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ పార్టీ కి చెందిన ఒక్క కార్యకర్త కూడ పార్టీని వీడవద్దని కార్యకర్తలకు ఏ అవసరం వచ్చిన తాను ఉన్నానని భరోసా కల్పించారు. పార్టీలో గ్రామ స్థాయిలో ఉన్న కార్యకర్తలే ముఖ్యమైన వ్యక్తులుగా భావిస్తున్నామని చెప్పారు. అంతేకానీ పార్టీకి రాజీనామా చేయడం కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీకి దూరం అవ్వడం సమంజసం కాదని చెప్పారు. తాండూర్ ఎమ్మెల్యే అభ్యర్థిగా మీ ముందుకు వచ్చిన సమయంలో నా విజయం కోసం పనిచేసిన మీకు నేను ఎల్లపుడు అండగా ఉంటానని స్వయంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అల్లాపూర్ మాజీ ఉపసర్పంచ్ యాదయ్య గౌడ్ కు భరోసా కల్పించారు. గ్రామ అభివృద్ధి కోసం గ్రామ ప్రజలకు కావలసిన సంక్షేమ పథకాల కోసం ఎప్పుడైనా తన వద్దకు రావచ్చని భరోసా కల్పించారు. ఎవరో ఏదేదో చెబుతున్నారని అనవసరంగా ఇబ్బందులకు గురి కావద్దని చెప్పారు. ముఖ్యంగా పార్టీ కోసం ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందించే విషయంలో ముందుండి నడిపించాల్సిన బాధ్యత ఉందని చెప్పారు. ఎమ్మెల్యే నివాసంలో కలిసిన వారిలో అల్లాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు సురేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సంజీవ రెడ్డి, వీరయ్య గౌడ్,కృష్ణ రెడ్డి, ప్రశాంత్ గౌడ్.బి రమేష్,శ్రావణ్ గౌడ్, మోహన్ రాథోడ్, నారాయణ చారి మరియు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ఉన్నారు.

## తాండూర్‌లో కాంగ్రెస్ పార్టీ మూడు ముక్కలాట అనేది అవాస్తవం

- కాంగ్రెస్ పార్టీ అంటే ఒక కుటుంబం లాంటింది - కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకే నామినేటెడ్ పదవులకు అవకాశం ఇచ్చారు
- ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కొత్త పాత తేడా లేకుండా సముచిత స్థానం కల్పిస్తున్నారు - బషీరాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ జి మాధవరెడ్డి



**బషీరాబాద్ మే 25 ప్రజా జ్యోతి :** బషీరాబాద్ మండల మార్కెట్ చైర్మన్ జి మాధవరెడ్డి ఆదివారం రోజు ఒక ప్రకటనలోమాట్లాడుతూ తాండూరులో కాంగ్రెస్ పార్టీ మూడు ముక్కలాట అనేది ఒక పత్రికలో రావడం జరిగింది అది అవస్తవం అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే ఒక కుటుంబం లాంటిది, తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి కొత్త పాత తేడా లేకుండా ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్తకు సముచిత స్థానం గౌరవం కల్పించారు. తాండూర్ నియోజకవర్గంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులకే మార్కెట్ కమిటీ, చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లుగా, దేవాదాయ శాఖ చైర్మన్లుగా, సభ్యులకు అవకాశం ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీకి కష్టపడ్డ వారికి కూడా భవిష్యత్తులో మంచి అవకాశం ఇస్తామని ఎమ్మెల్యే అన్నారని మార్కెట్ కమిటీ చైర్మన్ జి మాధవరెడ్డి పేర్కొన్నారు. స్థానిక సంస్థ ఎన్నికల్లో అందరం కలిసికట్టుగా పనిచేసి ఎమ్మెల్యేనాయకత్వంలో తాండూర్ నియోజకవర్గంలో నాలుగు మండలాల్లో కాంగ్రెస్ పార్టీకి ఎక్కువ స్థానాలు గెలిపించే విధంగా కృషి చేస్తామని అన్నారు. పార్టీ ఆదేశాల ప్రకారంగా మండల గ్రామ పార్టీ నిర్మాణ కమిటీలో సీనియర్ కాంగ్రెస్ వారికి సముచిత స్థానం కల్పిస్తామనిఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారని మార్కెట్ చైర్మన్ జి మాధవరెడ్డి అన్నారు.

## తాండూర్ నిరుద్యోగులకు సువర్ణ అవకాశం

- ఈనెల 29న జరిగే మెగాజాబ్ మేళాను
- సద్వినియోగం చేసుకోవాలి
- వికారాబాద్ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు శంకరప్ప



**బషీరాబాద్ మే 25 ప్రజా జ్యోతి :** తాండూర్ నియోజకవర్గ నిరుద్యోగ యువతీ యువకులకు గొప్ప సువర్ణ అవకాశంగా తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో తాండూర్ పట్టణంలోని వినాయక కన్వెన్షన్ హాల్‌లో ఈనెల 29న ఉదయం 9 గంటల నుంచి 5 గంటల వరకు జరిగే మెగా జాబ్ మేళాను తాండూర్ నియోజకవ ర్గం నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని వికారాబాద్ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు శంకరప్ప ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మెగా జాబ్ మేళాను తెలంగాణ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఎంప్లాయిమెంట్ జనరేషన్ అండ్ మార్కెటింగ్ మిషన్ (ఈ జీ ఎం ఎం) సహకారంతో 50 కంపెనీలతో దాదాపుగా పది వేల ఉద్యోగాలు కల్పిస్తున్నారని అన్నారు. ఈ మెగా జాబ్ మేళాలో విద్యా అరతగా పది,ఇంటర్,డిగ్రీ, పీజీ, బిటెక్ చదువుకున్న నిరుద్యోగులకు మార్కెటింగ్, ఐటీ, బ్యాంకింగ్, నర్సింగ్ తదితర రంగాలలో ఉద్యోగం కల్పిస్తారని తెలియజేశారు. ఈ అవకాశంతో నిరుద్యోగులు ఆయా రంగాలలో ఉద్యోగం పొంది ఆర్థికంగా ఎదగాలని పేర్కొన్నారు. ఈ మంచి అవకాశాన్ని తాండూర్ నియోజకవర్గంలో నాలుగు మండలాల్లో యువత ముందుకు వచ్చి వారికి వచ్చిన అవకాశాన్ని వదులుకోవద్దని సూచించారు. ఇట్టి జాబ్ మేళా నిర్వహించిన తాండూర్ ఎమ్మెల్యే బియ్యాని మనోహర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు అని వికారాబాద్ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు శంకరప్ప అన్నారు.

## లక్ష గృహాలు - లక్ష్మీ నిలయాలు

ముఖ్యఅతిథిగా పాల్గొన్న దామర్చేడ్ శ్రీ శ్రీ శంకరయ్య గురు స్వామి





**కొడంగల్ మే 25 ప్రజా జ్యోతి :** ఆదివారం కోడంగల్ నియోజకవర్గ కేంద్రంలో గల శ్రీ మహాదేవుని ఆలయంలో లక్ష గృహాలు - లక్ష్మీ నిలయాలు అనే కార్యక్రమం పూజ్యా పాదులు దామర్చేడ్ శ్రీశ్రీ శంకరయ్య గురు స్వామి ఆధ్వ ర్యంలో 108 మంది ముత్తయిదువలతో కుంకు మార్చన మరియు లక్ష్మీ అష్టోత్తరం, లలిత సహ స్రనామాల పారాయణం నిర్వహించారు. అంత కుముందు శ్రీ మహాదేవుని ఆలయంలో ఆలయ అర్చకులు గడ్డం రాచయ్యా గడ్డం శేఖర్ అయ్యా లతో పూజపాధులు దామర్చేడ్ శ్రీశ్రీ శంకరయ్య గురు స్వామి వారలచే శివలింగా నికి ప్రత్యేక పూజా కార్యక్రమంలో భాగంగా రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం 108 మంది ముత్తైదు వాలకు లక్ష్మీ అమ్మవారి విగ్రహాలు అందజేశారు. అనంతరం భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ సనాతన ధర్మంలో మహిళలు వారి పాత్రపై చెబుతూ ఒక్కో యుగంలో యువ ధర్మాన్ని అనుసరించి అమ్మవారు ఒక్కో రూపంలో జన్మించి దుష్ట శిక్షణ శిష్ట రక్షణ గావించి ప్రజలను భక్తులను కాపాడారని ఆడదంటే అబల కాదని శక్తి స్వరూపిణి అని అమ్మతనం ఆడతనం అంటే ఏమిటో అనేక సందర్భాలలో ఆ జగన్మాత అప్పుడే ఆ ఇల్లు లక్ష్మీ నిలయంగా మారుతుందని తెలిపారు. భక్తులకు అన్న ప్రసాద వితరణ గావించారు. కార్యక్రమంలో ధార్మిక సత్సంగ సభ్యులు, పుర ప్రముఖులు, భక్తులు, పుర ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గచ్చిబౌలి డివిజన్ నల్లగండ్ల చౌరస్తాలో భారీ అక్రమ నిర్మాణం

- చోద్యం చూస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు - స్థానికులు ఫిర్యాదు చేసిన తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్న జిహెచ్ఎంసి అధికారులు



**శేరిలింగంపల్లి, మే 25 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవ ర్గంలోని గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ నల్లగండ్ల చౌరస్తాలో భారీగా అక్రమ నిర్మాణం జరుగుతున్న జిహెచ్ఎంసి అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదని స్థానిక ప్రజలు విమర్శిస్తున్నారు. నిత్యము వేల మంది ప్రజలు తిరుగుతున్న చౌరస్తాలో ఇంతటి భారీ అక్రమ నిర్మాణం జరుగుతున్న చోద్యం చూస్తున్న అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్న తీరుపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. జిహెచ్ఎంసిలో అవినీతి అక్రమాలు చేయడంలో సిబ్బంది అధికారులు ఒకరిని మించి ఒకరు ముందు వరుసలో వెళ్తున్నారు.వీళ్లకు ఉద్యోగం కంటే నెలకు వచ్చే అక్రమ సంపాదనే అధికమంటే అతి యోశక్తి కాదేమో? ప్రభుత్వ నిబంధనలను బేకదరు చేస్తూ అనుమతులకు మించి అడ్డగోలుగా భవనాలు వెలుస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న తీరుపై పలు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. స్టేట్ బ్యాక్ నిబంధనలు పార్కింగ్ స్థలాలు నిర్మాణం ఎత్తు పరిమితులు వంటివి పట్టించుకో కుండా తమ ఇష్టానుసారం నిర్మాణాలు చేపడుతున్నారు.ఎటువంటి సెట్ బ్యాక్ లేకుండా ఆకాశమే హద్దుగా అంతస్తులపై అంతస్తులు నిర్మిస్తున్నా జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదు చేసిన ఫలితము శూన్యం. ఏవైనా ప్రమాదాలు జరిగితేనే జిహెచ్ఎంసి అధికారులు హడావుడి చేస్తారు కానీ నిర్మాణ దశలో ఉన్నప్పుడు ఇటు వంటి అక్రమ నిర్మాణాలను పట్టించుకోరు, ఈ మధ్యనే చందానగర్ సర్కిల్లో రెండు భవనాలు అగ్ని ప్రమాదం జరిగి బుగ్గిపాలయ్యాయి. కనీసం ఫైర్ ఇంజన్ వచ్చి మంటలు ఆర్పడానికి కూడా స్థలము లేకుండా నిర్మాణాలు నిర్మిస్తున్నారని జిహెచ్ఎంసి అధికారులు ఇట్టి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతు న్నారు. ఇక్కడి అధికారులు ముడుపులే ధ్యేయంగా పనిచేస్తున్నారని క్రింది స్థాయి నుండి పై స్థాయి వరకు ముడుపులు ఎవ్వరికి అందేవి వారికి అందుతున్నాయని అందువలన అక్రమ నిర్మాణాలను పెంచి పోషిస్తున్నారని స్థానిక ప్రజలు మండిపడుతున్నారు. జిహెచ్ఎంసి అధికారులకు అక్రమ నిర్మాణాలపై ఉన్న శ్రద్ధ మౌలిక వసతులు కల్పించడంలో లేదని స్థానికులు అంటున్నారు. ఇప్పటికైనా టౌన్ ప్లానింగ్ అధికారులు ఏసిపి వెంకట్ రమణారెడ్డి, టిపిఎస్ సంతోష్ కుమార్, చైన్ మెన్ ఐలయ్య అక్రమ నిర్మాణాలను పరిశీలించి అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## శంషాబాద్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

- లారీ అదుపుతప్పి రెండు పోలీస్ పెట్రోలింగ్ వాహనాలను, పోలీసులులను ఢీ
- ఒక కానిస్టేబుల్ మృతి, మరో ఇద్దరు కానిస్టేబుల్‌కు తీవ్ర గాయాలు ఆసుపత్రికి తరలింపు
- రెండు పోలీస్ పెట్రోలింగ్ వాహనాలు ధ్వంసం
- శంషాబాద్ మండలం పెద్ద షాపూర్ జాతీయ రహదారి వద్ద ట్రాఫిక్ క్లియర్ చేస్తుండగా ఘటన



**రాజేంద్రనగర్, మే 25 (ప్రజా జ్యోతి) :** జాతీయ రహదారిపై ఓ లారీ ప్రమాదానికి గురై రోడ్డుకు అడ్డంగా ఉండడంతో దానిని పోలీసులు క్లియర్ చేస్తున్నగా మరోలారి అదుపుతప్పి అతివేకంగా వచ్చి రెండు పోలీసు వాహనాలను, క్లియర్ చేస్తున్న పోలీసులను ఢీకొనడంతో ఒక కానిస్టేబుల్ మృతి చెంది, మరో ఇద్దరు కానిస్టేబుళ్లకు తీవ్ర గాయాలైన ఘటన శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్ద షాపూర్ వద్ద చోటుచేసుకుంది. శంషాబాద్ సిఐ నరేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం శనివారం రాత్రి రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పెద్ద షాపూర్ గ్రామం వద్ద జాతీయ రహదారిపై (%ఖిs 04 అ఼% 8209) లారీకి ప్రమాదం జరిగిందని డయల్ 100కు ఫోన్ రావడంతో లారీని తీయడానికి పెట్రోల్ మొబైల్ 1 పోలీసులు విజయ్ కుమార్, చెన్నయ్య వెల్లారు హైవే పెట్రోల్ మొబైల్ 2 పోలీసులు యాదయ్య, డ్రైవర్ శ్రీనివాస్ ప్రమాద స్థలానికి హాజరై ప్రమాదానికి గురైన (%ఖిs 04 అ఼% 8209) లారీని హైవే పైనుండి క్లియర్ చేయడానికి ప్రయత్నిస్తున్న గా ఒక్కసారిగా కర్ణాటక రాష్ట్రానికి చెందిన (%చిజు% 56 6430) లారీ డ్రైవర్ లారీని అతివేగంగా నిర్లక్ష్యంగా నడిపి ట్రాఫిక్ మొబైల్ -2 (%ఊఐ 09 ఆజు% 6597) మరియు పిఏస్ పెట్రో మొబైల్-1 (%ఊఐ 09 ఆజు% 3610) లను అతివేగంగా ఢీకొట్టాడు ఈ ప్రమాదంలో శంషాబాద్ పోలీస్ స్టేషన్ కు చెందిన కానిస్టేబుల్ విజయ్ కుమార్ తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మరణించగా( ట్రాఫిక్ మొబైల్- 2) కానిస్టేబుల్ యాదయ్య, డ్రైవర్ శ్రీనివాస్ ఇద్దరికీ తీవ్ర గాయాలు కావడంతో హాస్పటల్ తరలించడం జరిగిందన్నారు ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్ రమేష్ కంబల్లేను అరెస్టు చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## శంషాబాద్‌లో అరుదైన శాస్త్ర చికిత్స

- ఆరు నెలలుగా క్యాన్సర్ గడ్డతో యువకుడు నరకయాతన
- ర్కాన్ ఆస్పత్రిలో 8 గంటలు కష్టపడి క్యాన్సర్ గడ్డ తొలగించిన డాక్టర్లు
- ఇండియాలోనే ఇది అరుదైన ఆపరేషన్- చాతి సర్జన్ డాక్టర్ అరుణ్






**రాజేంద్రనగర్, మే 25 (ప్రజా జ్యోతి) :** ఇండియాలోనే ఇది అరుదైన ఆపరేషన్ అనజ చాతి సర్జన్ డాక్టర్ అరుణ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం మేడిపల్లి గ్రామానికి చెందిన కృష్ణ అనే యువకుడికి గత ఆరు నెల క్రితం వ్యవసా యం చేస్తుండగా ట్రాక్టర్ చాతికి తగిలి గాయపడ్డాడు అది కాస్త క్యాన్సర్ గడ్డగా మారి ఎంతో ఇబ్బంది పడుతున్నాడని ఎన్ని ఆసుపత్తులు తిరిగిన తక్కువకపోవడంతో డాక్టర్ వంశీ సహ యంతో శంషాబాద్‌లోని ఆర్కాన్ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స తీసుకొని అమెరికా, సింగాపూర్ రిటన్ చాతి సర్జన్ డాక్టర్ అరుణ్ సహకారంతో ఆర్కన్ ఆసుపత్రిలో 8 గంటలుగా సర్జరీ లో కష్టపడి యువకుడు ఇబ్బంది పడుతున్న జాతిలోని క్యాన్సర్ గడ్డను తొలగించారు. ఈ సందర్భంగా చాతి సర్జన్ డాక్టర్ అరుణ్ మాట్లాడుతూ కృష్ణ అనే పేషెంట్‌కు చాతిలో అరుదైన క్యాన్సర్ సోకిందని ఈ క్యాన్సర్‌ను కాండ్రోస్ అరుకోమా అంటారు. ఈ ఆపరేషన్ ఇండియాలోనే అరుదైన ఆపరేషన్ అన్నారు. ఈ ఆపరేషన్ హైదరాబాద్ లోని ఇతర ఆస్పత్రులలో చేస్తే దాదాపు పది లక్షల పైగా ఖర్చు అవుతుందన్నారు. శంషా బాద్‌లోని ఆర్కాన్ ఆసుపత్రిలో అన్ని వస్తువులు ఉండడంతో డాక్టర్ చంద్రకాంత్ రెడ్డి మిగతా డాక్టర్ రా సహకారంతో తక్కువ ఖర్చుతో యువకుడికి సర్జరీ చేసి చాతిలోని బోన్స్ ప్లాస్టిక్ సర్జరీ తో చేసి ఆపరేషన్ చూసి క్యాన్సర్ గడ్డను తొలగించి సర్జరీ సక్సెస్ చేయడం జరిగిందన్నారు. ఎనిమిది గంటలు కష్టపడి యువకుడికి జాతిలో ఉన్న క్యాన్సర్ గడ్డను పూర్తిగా తొలగించడం జరిగిందన్నారు. ఏడు రోజులపాటు పేషెంట్ ను అబ్జర్వేషన్‌లో ఉంచి పూర్తిగా నయమయ్యాకే ఈరోజు డిశ్చార్జి చేయడం జరిగిందన్నారు. ఇకముందు కూడా పేషెంట్ ఆరు నెలలకు ఒకసారి జనరల్ చెకప్ చేసుకోవాలని అన్నారు. ఈ సర్జరీకి సంబంధించి ఆల్ ఇండియా గ్రూపులో కూడా డిస్కస్ చేయడం జరిగిందని అందరూ అభినందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్కాన్ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ చంద్రకాంత్ రెడ్డి, డాక్టర్లు వంశీ, ఖదీర్ ఖాన్, మధు వినయ్, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# హరిత హోమ్స్ కాలనీ సమస్యల పరిష్కారానికై ఏమ్మెల్యే డా.సంజయ్ కుమార్ కి వినతి

జగిత్యాల్ టౌన్, మే 25,(ప్రజాజ్యోతి)

జగిత్యాల పట్టణంలోని తులసి నగర్ (పల్లి గ్రౌండ్) కు చెందిన హరిత హోమ్స్ అసోసియేషన్ కాలనీవాసులు జగిత్యాల శాసనసభ్యులు సంజయ్ కుమార్ ని



క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రం సమర్పించారు .హరిత హోమ్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ పరిచయ కార్యక్రమం జరిగింది. అనంతరం కాలనీలో డ్రైనేజీ , సిసి రోడ్లు, కరెంట్ పోల్స్ లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నామని తెలుపగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే నిధుల కేటాయింపుకు కృషి చేస్తానని అన్నారు. త్వరలోనే మంజూరు చేయిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ని శాలువా పుష్పగుచ్చంతో కాలనీవాసులు సత్కరించారు. కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ కౌన్సిలర్ ఆరూముళ్ళ నర్సమ్మ తనయులు ఆరుముళ్ళ పవన్ కాలనీ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బైరం హరికిరణ్ సమిండ్ల రాజేష్ ఆర్థిక కార్యదర్శి కాసం రాజశేఖర్ ఉపాధ్యక్షులు భీమనాతి లక్ష్మణ్ సహాయ కార్యదర్శి దాత్రిక రాజు అధ్యక్షులు నూనె శ్రీనివాస్ నల్లెల మల్లేశం చింత చంద్ర శేఖర్ జైశెట్టి శ్రీనివాస్ ప్రకాశ్ భువనగిరి శ్రీధర్ బల్గూరి సత్యం రావు అన్నమనేని శ్రీనివాస్ మాధవ్ రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల జిల్లాలో ప్రశాంతంగా గ్రామ పాలన అధికారి పరీక్ష

**జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**

**149 మంది గాను 142 మంది అభ్యర్థులకు హాజరులి**

జగిత్యాల, మే25,ప్రజాజ్యోతి

గ్రామ పాలన అధికారి రాత పరీక్ష – 2025 ప్రశాంతంగా జరిగిందని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు. జగిత్యాల లో ఏర్పాటుచేసిన పరీక్షా కేంద్రంలో 149 అభ్యర్థులకు గాను 142 మంది అభ్యర్థులు హాజరై పరీక్ష రాశారు. 7 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు. గ్రామ పాలన ఆఫీసర్స్ పరీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు. పరీక్షా కేంద్రంలో ఏర్పాట్లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇంతకుముందు రెవెన్యూ శాఖలో పనిచేసిన వీఆర్వోలు, వీఆర్ఏలు గ్రామ పాలన ఆఫీసర్స్ పరీక్షను రాశారు. కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, సూపరింటెండెంట్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వాపుర్-కొత్తపల్లి గ్రామములో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ

**పాల్గొన్నా ఎమ్మెల్యే మెడిపెల్లి సత్యం**

మల్యాల,మే25,ప్రజాజ్యోతి

జాతీయ నేత, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని



ఆవిష్కరించారు . సర్వాపూర్–కొత్తపల్లి గ్రామంలోఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చేతుల మీదుగా విగ్రహా ఆవిష్కరణ జరిగింది.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, “అంబేద్కర్ గారు అందించిన రాజ్యాంగం ప్రజల హక్కులను రక్షించే గొప్ప పత్రిక. ఆయన చూపిన మార్గంలో నడిచినప్పుడే సమాజం ప్రగతిపథంలోకి చేరుతుంది” అని అన్నారు. గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

కార్యక్రమంలో స్థానిక నాయకులు, యువజన సంఘాలు, విద్యార్థులు పాల్గొన్నారు. గ్రామంలో డా. అంబేద్కర్ విగ్రహం నెలకొనడం పట్ల గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఇట్టి కార్యక్రమములో ఎమ్మెల్యే సత్యం తో పాటు ఎఎంసి ఛైర్మెన్ మల్లీశ్వరిశ్రీనివాస్ గౌడ్ , కాంగ్రెస్ నాయకుడు మ్యక లక్ష్మన్ ,దొంగ అనందరెడ్డి, దారం ఆదిరెడ్డి , ముత్యం శంకర్, శనగరపు తిరుపతి, జంగిలి హన్మంతు, సదాశివ రెడ్డి, మీర్జీ శ్రీనివాస్, నలువల సంజీవ్, బండి రవి గౌడ్, బీవీ రమణ, సంత ప్రకాష్ రెడ్డి మరియు అంబేద్కర్ యువజన సంఘ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# సిరి హాస్పిటల్ వారి ఉచిత వైద్యం

మెట్ పల్లి ప్రతినిధి, మే25 ,ప్రజా జ్యోతి:

డివిజన్ పరిధిలోని ఇబ్రహీంపట్నం మండల లోని గ్రామపంచాయతీ ఆవరణలో చిన్న పిల్లలలో వచ్చే సంబంధిత వ్యాధులకు ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని డాక్టర్ చిలుక చైతన్య తెలిపినారు . పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ చైతన్య సిరి పిల్లల హాస్పిటల్ మెట్‌పల్లి ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించి చిన్నపిల్లలకు సంబంధించిన వివిధ రకాల వ్యాధులకు డాక్టర్ చైతన్య ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందజేసినారు .




# జాతీయ స్థాయిలో మెట్ పల్లి కరాటే విద్యార్థులు

మెట్ పల్లి ప్రతినిధి, మే 25, ప్రజా జ్యోతి :

జె.కె.ఏ ఇండియా షోటోకాన్ కరాటే అసోసియేషన్ జగిత్యాల జిల్లా ఆర్గనైజేషన్ నుండి 12 మంది విద్యార్థులు బెల్టు పరీక్షలో పాల్గొన్నారు. ఇందులో మెట్పల్లి కేంద్రానికి చెందిన పదిమంది విద్యార్థులు శనివారం రోజున జె.కె.ఏ ఇండియా జపాన్ కరాటే అసోసియేషన్ ప్రధాన కార్యాలయం హైదరాబాదులో జరిగిన బెల్ట్ పరీక్షా కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన శిక్షకులు, ఎగ్జామినర్ రాపోలు సుదర్శన్ మాస్టర్ అధ్వర్యంలో నిర్వహించిన బ్లాక్ బెల్ట్ పరీక్షలో మెట్ పల్లి కేంద్రానికి చెందినా ఐదుగురు విద్యార్థులు వి. శ్రివస్తావ్, జి. శ్రేయాన్ కార్తిక్, జి. శ్రికేష్, ఎ. కృతిక్, వి. శ్రీనిధి లు బ్లాక్ బెల్ట్ లో అత్యుత్తమ ప్రతిభ



కనబర్చి ఉత్తీర్ణత సాధించారు. అలాగె అంతర్జాతీయ జపాన్ బ్రౌన్ బెల్టు పరీక్షలో అయిదుగురు విద్యార్థులు ఎస్. హర్షిని బి.హిరణ్య ఎం. నిఖిల్, బి. చైతన్య వి. శ్రీకృపలు ఉత్తీర్ణత సాధించారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు తెలంగాణా రాష్ట్ర ప్రధాన శిక్షకులు రాపోలు సుదర్శన్ మాస్టర్ గారి చేతుల మీదుగా బ్లాక్ బెల్ట్ లు సర్టిఫికేట్లు, అవార్డులు అందజేసారు. అనంతరం విద్యార్థుల బ్లాక్ బెల్ట్ సాధనకు శిక్షణను ఇచ్చి కృషి చేసిన మెట్ పల్లి బ్రాంచ్ కరాటే మాస్టర్ వంశీ నాయుడును రాష్ట్ర ప్రధాన కరాటే శిక్షకులు రాపోలు సుదర్శన్, జిల్లా ప్రధాన శిక్షకులు ప్రవీణ్ కుమార్ ఘనంగా సన్మానించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కరాటే శిక్షకులు రాపోలు సుదర్శన్ మాస్టర్, జిల్లా ప్రధాన కరాటే శిక్షకులు ప్రవీణ్ కుమార్, కరాటే మాస్టర్లు వంశీ నాయుడు, ప్రశాంత్, కృష్ణా, భగవత్, విద్యార్థులు, తల్లితండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# రోహిణి కార్తె ప్రారంభ ఆదివారం సందర్భంగా శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో ప్రత్యేక పల్లకి సేవ

జగిత్యాల, మే25,ప్రజాజ్యోతి:

జగిత్యాల పట్టణంలోని చింతకుంట చెరువు సమీపంలో లో గల శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం లో ఘనంగా సూర్య భగవానుని పల్లకిసేవ భక్తుల చే నిర్వహించారు 25 వ తారీకు రోహిణి కార్తె ప్రారంభ సందర్భంలో దేశంలోని ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని రోహిణిలో తీవ్రమైన ఎండలు ఉంటాయి కాబట్టి ప్రజలందరికీ ఎక్కువ కాకుండా కొంత ఎండ ఉండి ప్రజలందరూ చల్లగా ఉండాలని సూర్య భగవంతుని ప్రత్యేక పూజలు చేశారు ఈ సందర్భంగా సూర్య భగవానుని విశిష్టత ను ఆలయ అర్చకులు చిలుక ముక్కు నాగరాజు ఆచార్యులు వివరిస్తూ ఆదివారం సూర్య భగవానుని ప్రత్యేక దినం అని ఆదివారం హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానుని (సూర్యుని)కి అంకితమైన పవిత్రమైన రోజుఈ రోజు సూర్యదేవుని ఆరాధించడం వల్లఆరోగ్యము,ఆయుష్మానుభవం, విజయం,



ధనం, మరియు ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది.

సూర్యదేవుని వారమంతట్లో మొదటి రోజు అయిన ఆదివారంఆరాధిస్తారు అని ఈ ఆదివారం రోజున సూర్య భగవానుని పూజించి వారంలో తొలి రోజు ప్రారంభ సందర్భంలో స్వామి వారికి సకల పూజలు చేసి అలాగే ఈ రోజు ప్రతిరోజు పశు పక్షాదులకు తమ తమ శక్తి మేర ఆహారాన్ని అందిస్తే అన్ని శుభాలు కలిగి ఆరోగ్యం గా వుంటారు అని వివరించారు అలాగే ప్రతి ఆదివారం రోజున మద్యం, మాంసం తినకుండా ఉండి కూరగాయలతో ఆహారాన్ని తిన్నట్టు అయితే శుభం కలుగుతుంది అని వివరించారు యింతంటి పర్వదినం పురస్కరించుకొని జగిత్యాల లో కొలువైన శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగ వానుకి, ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించారు

యిట్టి కార్యక్రమములలో ఫౌండర్అండ్ ఛైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న, ఆర్గనైజింగ్ సెక్రెటరి వోడ్నాల శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి వడ్లగట్ట శంకర్, గౌరవ అధ్యక్షులు నాయినివిద్యాసాగర్రావు,లత,ధర్మకర్త భారతాలసాగర్,గీత,దేవదాస్, ప్రదీప్, రవీందర్ రాజు,మల్లారెడ్డి, సత్యనారాయణ,అర్చకులు చిలక ముక్కు నాగరాజు భక్తులు తదితరులు పాల్గొన్నారు

# భార్య జ్ఞాపకార్థంగా దుస్తులు, సరుకుల పంపిణీ

రామగిరి, మే 25 (ప్రజాజ్యోతి):



కల్వచర్ల గ్రామానికి చెందిన బండి మల్లేష్, తన భార్య బండి లక్ష్మీ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆమె జ్ఞాపకార్థంగా గ్రామపంచాయతీ సపాయి 16 మంది సిబ్బందికి దుస్తులు, ఒక నెలకు సరిపడా నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, భార్యాభర్తల మధ్య ప్రేమకు బండి మల్లేష్ ఒక ఉదాహరణగా నిలిచారని ప్రశంసించారు. గ్రామంలో జరుగుతున్న సేవా కార్యక్రమాల మధ్య ఈ పంపిణీ చర్చకు దారితీసిందన్నారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ వేము కనకయ్య, వెన్నం శ్రీనివాస్, బండి శ్రీకాంత్, సురాం శ్రీనివాస్, బండి సంపత్, కుందరపు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# వివేక్ కుటుంబం కుల రాజకీయాలు మానాలి

**- ఐఎన్‌టియూసీ నాయకుల హెచ్చరిక**

రామగిరి, మే 25 (ప్రజాజ్యోతి):

చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి కుటుంబం



కుల రాజకీయాలు మానుకోవాలని ఐఎన్‌టియూసీ నాయకులన్నారు. శనివారం సెంటినరీ కాలనీలోని శ్రీపాద భవన్ ఐఎన్‌టియూసీ కార్యాలయంలో ఈ మేరకు నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ కుటుంబం కాంగ్రెస్ పార్టీకి గతంలో ద్రోహం చేసినట్లే ఇప్పుడు మళ్లీ ద్రోహం చేస్తోందని ఐఎన్‌టియూసీ నేతలు ఆరోపించారు. మంథని నియోజకవర్గంలో కుల రాజకీయాలకు తావు ఉండదని, మంత్రి శ్రీధర్ బాబుపై చేస్తున్న విమర్శలు ఉద్దేశపూర్వకమైనవేనని అన్నారు. ఐఎన్‌టియూసీ ఆర్‌జీ–3 %ఒ% ఏపీఏ ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోట.రవీందర్ రెడ్డి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, బీసీ విభాగాల నాయకులు రామిల్ల మనోహర్, కిషన్ నాయక్, సదానందం, నారెడ్ల శ్రీనివాసరావు, మండల కొమురయ్య, ఎండి జుబేర్ మాట్లాడారు.

వారు మాట్లాడుతూ, మంత్రి శ్రీధర్ బాబు చొరవతో మంథనిలో భారీ మెజార్టీ సాధించిందన్నారు. కాకా వెంకటస్వామి సేవలు గుర్తు చేస్తూ, కాంగ్రెస్ పార్టీ వారి కుటుంబానికి గౌరవం ఇచ్చిందని, కానీ అదే కుటుంబం పార్టీకి నష్టం చేసేలా వ్యవహరించడం బాధాకరమన్నారు. మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు తప్పుడు ఆరోపణలతో కాంగ్రెస్‌లో చిచ్చు పెట్టే ప్రయత్నం చేయడం సరైంది కాదన్నారు. ఈ సమావేశంలో గడ్డం తిరుపతి యాదవ్, ఎల్లంకి రామారావు, రాజకుమార్, సత్రం సమ్మయ్య, సాయి కృష్ణ, బెల్లం శ్రీను, కె. సుధాకర్, వెంకటస్వామి, ఈ. కుమారస్వామి, ఎల్. సందీప్, రవి, ఈ. శ్రీనివాస్, సతీష్, నరేందర్, జి. రవి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాస్ పథకానికి సివిల్ స్కోర్ నిబంధన ఉన్నట్ల లేనట్లా

**లేదని ఉపముఖ్యమంత్రి ప్రకటన ఎలాంటి మార్గదర్శకాలు రాలేదని అధికారులు**

**అయోమయానికి గురవుతున్న దరఖాస్తుదారులు**

కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి మే 25

చదువుకొని ఉన్న నిరుద్యోగ యువతీ యువకుల కు ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని సాహూ ఉద్దేశంతో ప్రవేశపెట్టిన రాజు వికాస్ దరఖాస్తు దారులు ప్రభుత్వం సివిల్ స్కోర్ అనే నిబంధన పెట్టడం మరోసారి సివిల్ స్కోర్ సంబంధం లేదని స్వయాన ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కప్రకటించడంతో ఓవైపు అధికారులు దరఖాస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క సివిల్ స్కోర్ కు పథకానికి సంబంధం లేదని ప్రకటించడంతో ఆనందం వ్యక్తం చేశారు ప్రకటన చేసిన అప్పటికి జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేయకపోవడంతో ఎంపిక చేసే మండల పరిషత్ అధికారులు సివిల్ స్కోర్ ఉన్న దరఖాస్తుదారుల పేర్లను పరిశీలించడం బట్టి చూస్తే సివిల్ స్కోర్ ఉన్నట్టే అని తెలుస్తుంది గత ప్రభుత్వ పాలనలో యువతి యువకులను విస్మరించిందని కాంగ్రెస్ రేవంత్ సర్కారు మళ్లీ రాజీవ్ యువ వికాస్ పథకాన్ని పెట్టడంతో ఆనందించిన యువతీ యువకులు సివిల్ స్కోర్ అనే నిబంధన పెట్టడంతో తీవ్రంగా కాంగ్రెస్ సర్కారుపై మండిపడుతున్నారు సివిల్ స్కోర్ అనే నిబంధన పెట్టడం ఏందని పలువురు ప్రశ్నిస్తున్నారు సివిల్ స్కోర్ అనే నిబంధన ఉంటే తీవ్రంగా ప్రభుత్వం మీద వ్యతిరేకత వచ్చే పరిస్థితి ఉంది ఇప్పటికైనా ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ప్రకటించిన విధంగా సివిల్ స్కోర్ అనే నిబంధన తొలగించి నట్లు జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేసి నిరుద్యోగ యువతీ యువకులకు రుణ సదుపాయం అందించి ఆదుకోవాలని యువత కోరుతున్నారు

# నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపిన జూనియర్ లెక్చరర్లు

జగిత్యాల టౌన్, మే25, ప్రజాజ్యోతి:

తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆదివారం రోజున జగిత్యాల జిల్లా వ్యాప్తంగా




ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేసే జూనియర్ లెక్చరర్లు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేసే జూనియర్ లెక్చరర్ లకు రెండవ వార్షిక ఇంక్రిమెంట్ ఆయా కళాశాల ప్రిన్సిపాల్నిలుపుదలచేసినందుకు నిరసనగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేసే జూనియర్ లెక్చరర్లు నల్ల బ్యాడ్జీలు ధరించి ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్ష విధులకు హాజరైనారు. తమకున్యాయబద్ధంగా వచ్చేటువంటి వార్షిక ఇంక్రిమెంట్ ను కొందరుప్రిన్సిపల్స్అన్యాయంగా నిలిపివేశారు అని జూనియర్ లెక్చరర్లు ఆరోపించారు. తక్షణమే ఇంటర్మీడియట్ ఉన్నతఅధికారులు స్పందించి తమకు వార్షికఇంక్రిమెంట్ ను ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో జగిత్యాల జిల్లా గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ బి711 అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర నాయకులు, ప్రాథమిక సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సేంద్రియ పంటలను పండించే రైతులకు ప్రభుత్వం సహకరించాలని ప్రభుత్వ విప్ కు వినతి

కోనరావుపేట:మే. 25((ప్రజా జ్యోతి)



మండలం ధర్మారం గ్రామంలో దశరథ సేంద్రియ వ్యవసాయ క్షేత్రం నిర్వాహకులు మూగాల ఆదర్శ్ కుమార్ ఈ రోజున ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను తన క్యాంపు కార్యాలయంలో కలిసి సేంద్రియ పంటలను పండించే రైతులను ప్రోత్సాహించాలని అలాగే రాష్ట్రం లో ఒక చోట సేంద్రియ పంటలను అమ్మే మార్కెట్ యార్డ్ ను ఏర్పాటు చేసే విధంగా తోడ్పాటు అందించాలని కోరారు దీనికి అతను సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ భవిష్యత్ తరాలకు మంచి పంటలను అందించే ఆలోచన మంచిదని తప్పకుండా తనవంతు సహాయసహకారాలు అందిస్తానని తెలిపారు .అలాగే సేంద్రియ మార్కెట్ యార్డ్ ఎక్కడ ఏర్పాటు చేయాలనే ఒక ప్రణాళిక తయారు చేసి ఇవ్వమని తెలిపారు .ఈ కార్యక్రమంలో సేంద్రియ పంటలు పండించే రైతులు మల్లేశం ,రాజు ,శేఖర్ ,సురేష్ లు పాల్గొన్నారు .

## లక్ష్మీ తాయారమ్మకు నివాళు లర్పించిన సంభాని.

సత్తుపల్లి మే25(ప్రజా జ్యోతి)

కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు శివవేణు వారి మాతృమూర్తి లక్ష్మీతాయారమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతించారు. ఆదివారం



సంభాని చంద్రశేఖర్ బేతుపల్లి లోని వారి స్వగృహానికి వెళ్లి ఆమె చిత్రపటానికి, పూల మాలలు వేసి నివాళులర్పించినారు. మృతికి గల కారణాలు తెలుసుకొని కుటుంబ సభ్యులకు సంతాపం సానుభూతి వ్యక్తం చేశారు. సంతాపం వ్యక్తం చేసిన వారిలో గోళ్ళ అప్పారావు, కొర్రపాటి సాల్మన్ రాజు,పెద్ద బోయిన దుర్గాప్రసాద్,శివ బాబురావు,తోట రాజేష్, వెలిశాల వెంకటాచారి, జొన్నలగడ్డ శ్రీనివాసరావు, రేపగా నరసింహారావు తదితరులు ఉన్నారు.

## కొప్పుల రామారావు ఆధ్వర్యంలో 52వ డివిజన్ సందర్శించిన తుమ్మల యుగంధర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి



స్థానిక ఖమ్మం లెనిన్ నగర్ 52వ డివిజన్లో సరిత క్లినిక్ వెనకాల బ్యాక్ సైడ్ గుట్ట మీద నివసిస్తున్న ప్రజల ఆహ్వానం మేరకు 52వ డివిజన్ సందర్శించిన రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగేందర్ కు పూలమాలతో ఘనంగా స్వాగతం పలికిన డివిజన్ ప్రజలు. అనంతరం డివిజన్లో ఉన్న నీరు, కరెంటు, స్ట్రీట్ లైట్స్ సమస్యలను తుమ్మల యుగంధర్ కు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తుమ్మల యుగంధర్ మాట్లాడుతూ మీ సమస్యలను తెలుసుకున్నాను.మీ సమస్యలను మంత్రి తుమ్మల నాగేశ్వరావు దృష్టికి తీసుకువెళ్లి మీ సమస్యలను పరిష్కరిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రజలు,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు మాజీ మంత్రి తన్నీరు, ఎమ్మెల్సీ దాసోజు, ప్రముఖులతో కలిసి ప్రెస్ మీట్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు,




ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్ కుమార్, ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేష్,బండారి లక్ష్మారెడ్డి, మాజీక్ రావు తదితర ప్రముఖులతో కలిసి విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు.మాజీ మంత్రి,సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ఆదివారం హైదరాబాద్ తెలంగాణ భవన్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి ఎంపీ రవిచంద్ర, ఎమ్మెల్సీ శ్రవణ్ కుమార్,ఎమ్మెల్యేలు వెంకటేష్, లక్ష్మారెడ్డి, మాజీక్ రావు, మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వీ.దేవీప్రసాదరావులు హాజరయ్యారు.

## గొర్రె మాధవరావు కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

రఘునాథపాలెం ప్రజా జ్యోతి

స్థానిక రఘునాథపాలెం మండలం చిమ్మపూడి గ్రామంలో ఇటీవల



కాలంలో మరణించిన మాజీ వార్డు మెంబర్ గొర్రె మాధవరావు కుటుంబాన్ని పరామర్శించి కుటుంబానికి అన్ని విధాల కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చి పార్టీ తరఫున 50 కేజీల బియ్యాన్ని అందజేసి కుటుంబాన్ని పరామర్శించడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు జోనబోయిన పాపయ్య జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు కోటేరు నర్సిరెడ్డి,యూత్ అధ్యక్షులు గుండ్ల గోవర్ధన్, కోటేరు శశిధర్ రెడ్డి, తూము సత్యనారాయణ, పొన్నం యాదగిరి, దొంతు వెంకన్న, కణతాల వెంకన్న, వల్ల పిన్ని మాధవయ్య,ముద్రబోయిన పుల్లయ్య, పరిమిశెట్టి శ్రీను, ముత్యాల రాంబాబు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దాసరి మధుబాబు సేవలు అభినందనీయం

సత్తుపల్లి మే25(ప్రజా జ్యోతి)

ప్రతి మనిషి స్వార్థం కోరుకుంటూ,స్వార్థంతో జీవిస్తూ ఎలా అభివృద్ధి చెందాలో, ఎంత మందిని మోసం చేసి నేను ఒక్కడినే ఉన్నత స్థాయికి ఎదగాలి అని కోరుకునే రోజుల్లో కూడా సమాజానికి సేవ చేయాలి పేద ప్రజలకు అండగా ఉండాలి, అనే ఆలోచన రావటమే గొప్ప దానిని ఆచరణలో పెట్టడం ఆ కుటుంబానికి వెన్నతో పెట్టిన విద్య లాగా చిన్నప్పటినుంచి దాసరి కుటుంబం అంటేనే గంగారం గ్రామం చుట్టుపక్కల, గ్రామాల్లో చిన్నపిల్లల దగ్గర నుంచి పెద్దవారి వరకు తెలియని వారు అంటూ ఎవరూ ఉండరు అనే దృఢ సంకల్పం గంగారం చుట్టూ గ్రామాలను దాసరి కుటుంబం అంటిపెట్టుకొని ఉంటుంది. శ్రీమంతుడికి మారుపేరుగా దాసరి కుటుంబం గంగారం గ్రామంలో ఎంతోమందికి, ఎన్నో దేవాలయాలు, చర్చిలు,నిరుపేదలకు, ఆసుపత్రిలో ఉన్నవారికి, చిన్నపిల్లలకు నోట్ బుక్స్ పంపిణీ, తక్షణ సహాయం అందించి అండగా నేనున్నాను అని మనో ధైర్యాన్ని కలిపిస్తున్న ఆ కుటుంబానికే దక్కింది. మండల పరిధిలోని గంగారం గ్రామానికి చెందిన మాజీ వైస్



ఎంపీపీ, (పటేల్) దాసరి వెంకటరామిరెడ్డి వారి తనయుడు దాసరి మధుమోహన్ రెడ్డి (మధుబాబు) గ్రామంలో ఎవరైనా నిరుపేదలు చనిపోతే వారి దశదినకర్మలకు బియ్యం, నిత్యవసర సరుకులు పంపిణీ చేసి మానవత్వాన్ని చాటుకుంటున్నారు. జలగం నగర్1 తిరుపతి వీరమ్మ అనారోగ్యంతో చనిపోవడంతో ఆమె దశదినకర్మ కావటంతో ఆ కుటుంబానికి బియ్యం నిత్యవసర సరుకులు పంపిణీ చేసి ఆదుకున్నారు. చుట్టుపక్కల గ్రామాల్లో కూడా ఎవరు చనిపోయిన ఆయన బియ్యం సరుకులు ఇవ్వడం పట్ల గ్రామస్తులందరూ చిన్న వయసులోనే ఇంత సేవా దృక్పథం కలిగినందుకు ప్రతి ఒక్కరు అభినందనలు తెలియజేస్తున్నారు.

## సింగిల్ విండో వ్యవస్థను ప్రవేశపెట్టాలి

### జిల్లా సూపరింటెంటింగ్ ఇంజనీర్ ఇనుగుర్తి శ్రీనివాసాచారి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక హెచ్ టి సర్వీసుల మంజూరుకు సింగిల్ విండో వ్యవస్థను శ్రీకారం వినియోగదారుల హెచ్ టీ. 11 కెవి , 33 కెవి ఆ పై వోల్టేజి సర్వీసుల మంజూరు వేగవంతం చేయడానికి సింగిల్ విండో వ్యవస్థను ప్రవేశపెట్టామని ఖమ్మం సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్, ఇనుగుర్తి శ్రీనివాసా చారి తెలిపారు. హెచ్ టి. 11 కెవి , 33 కెవి, ఆ పై వోల్టేజి సర్వీసుల మంజూరుకు మరింత సరళీకృతం చేయడానికి హెచ్ టి మానిటర్ సెల్ ను సర్కిల్ ఆఫీస్, కార్పొరేట్ ఆఫీస్ లో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు . ఇందులో భాగంగా 11 కెవి వోల్టేజి దరఖాస్తులను సర్కిల్ ఆఫీస్ ఏ.డీ. ఈ కమర్షియల్ అధికారి మానిటర్ చేస్తారని, అలాగే 33 కెవి వోల్టేజి, ఆపై వోల్టేజి దరఖాస్తులను ఏ.డి. ఈ కమర్షియల్ కార్పొరేట్ ఆఫీస్ అధికారి మానిటర్ చేస్తారన్నారు . ఈ సింగిల్ విండో కొత్త విధానం వలన మొదట వినియోగదారులు టీజీఎస్పీడీసీఎల్ పోర్టల్లో అవసరమైన పత్రాలతో హెచ్ టి దరఖాస్తులు( టీజీ ఐపాస్ లో నమోదు కానటువంటివి) నమోదు చేసుకున్న తర్వాత కొత్త అప్లికేషన్ నంబర్ (%ఖణ%) ఉత్పన్నమవుతుంది . అలా వచ్చిన కొత్త దరఖాస్తులు టీజీఎస్పీడీసీఎల్ యొక్క సంబంధిత సర్కిల్లలో డాష్ బోర్డులో కనిపిస్తుంది. ప్రతిరోజూ ఏడీఈ కమర్షియల్ అధికారులు డాష్ బోర్డుని మానిటర్ చేస్తూ ఉంటారు.. దరఖాస్తు నమోదు చేసుకున్న తర్వాత 11కెవి , 33 కెవి ఆ పై వోల్టేజి దరఖాస్తులను సంబంధిత అధికారులకు ఎస్టిమేట్ల కొరకు పంపించబడుతుందని , ఏ డి ఈ,కమర్షియల్ సర్కిల్ ఆఫీస్ ఫీల్డ్ స్టాఫ్ ఫీజిబిలిటీ కోసం అవసరమైన మౌలిక సదుపాయాల కోసం లోకేషన్ను సందర్శిస్తారు. 33 కెవి మరియు ఆ పై వోల్టేజి ఎస్టిమేట్లను కార్పొరేట్ ఆఫీస్ అధికారులు అనుమతులు ఇస్తారు. ఇక 33%ఖ% ఆ పై వోల్టేజి దరఖాస్తులు అయితే, ఆన్లైన్లో సంబంధిత సి ఇ,కమర్షియల్, ఆర్ ఏ సి టీజీ ట్రాన్స్కో కి ఫీజిబిలిటీ కోసం పంపించబడుతుంది. 11కెవి వోల్టేజి దరఖాస్తులు పరిశీలించి ఫీజిబిలిటీ ఉంటే రెండు రోజుల్లో అప్రూవ్ చేయబడుతుంది. వివిధ కారణాల వల్ల సాధ్యపడకపోతే, రెండు రోజులలోపు రిమార్కులు వినియోగదారునికి ఎస్ఎంఎస్ ఎస్ రూపేణా పంపబడుతుంది. అలాగే 33 కెవి, ఆపై వోల్టేజి దరఖాస్తులు పరిశీలించి వాటికి కావాల్సిన మౌలిక వసతుల ఏర్పాటుకు పొందుపరచిన సమయానుగుణంగా మంజూరు చేయడం జరుగుతుందన్నారు . సింగిల్ విండో వ్యవస్థ వలన త్వరిత గతిన సర్వీసుల మంజూరు అవుతాయని, ప్రతి సారి ఆఫీసులకు రాకుండా ట్రాక్ చేసుకునే సౌకర్యం ఉందని అన్నారు . దీని వలన అత్యంత పారదర్శకత పెరుగుతుందని, వినియోగదారులు దరఖాస్తుల స్థితి గతులను ఎప్పటి కప్పుడు ఎస్ఎంఎస్ రూపేణా సమాచారం పంపబడుతుందని వివరించారు .

## సీనియర్ జర్నలిస్టు మునీర్ కు టీడబ్ల్యూజేఎఫ్ సంతాపం

- సింగరేణి ప్రత్యేక కాలమిస్టుగా గుర్తింపు
- తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక

ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి

స్థానిక సీనియర్ జర్నలిస్టు, కాలమిస్టు మునీర్ కు టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ ఆదివారం సంతాపం ప్రకటించింది. గత కొంతకాలంగా అనారోగ్యంతో చికిత్సపొందుతున్న ఆయన మల్టీ ఆర్గాన్స్ ఫెయిల్యూర్ తో మృతిచెందారు. మునీర్ తన ఊపిరి కోల్పోయే నాల్గురోజుల ముందువరకూ అనునిత్యం ప్రజా సమస్యలపై, జాతీయ అంతర్జాతీయ పరిణామాలపై, సింగరేణి కార్మికుల ఇబ్బందులపై పనిచేశారు. దేశంలో ఏ మారుమూలన ప్రజలకు అన్యాయం జరిగినా తన కలంతో ప్రభుత్వాల తీరును ఎండగట్టారు. తెలంగాణ సింగరేణి ప్రాంతంలో దిక్కుమొక్కు లేని జనం మునీర్ మృతితో ఓ పెద్ద దిక్కును కోల్పోయినట్లయింది. ప్రజల కోసం, తెలంగాణ కోసం నిబద్ధ కొట్లాడినవాడు మునీర్. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో భాగంగా హైదరాబాద్ ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో 10 వేల మంది జర్నలిస్ట్ లతో



నిర్వహించిన సభకు మునీర్ అధ్యక్షత వహించారు. తెలంగాణ ఉద్యమంలో సింగరేణి జేఏసీ చైర్మన్ గా పని చేశారు. ఆంధ్రజ్యోతి పత్రికలో కోల్ బెల్ట్ బ్యూరో చీఫ్ గా వ్యవహరించారు. హక్కుల సాధన కోసం సింగరేణి ఉద్యోగాన్ని సైతం వదులుకున్నారు. 'న్యూస్ ఈజ్ పీపుల్ పీపుల్స్ ఆర్ మై లైఫ్' అనే సరికొత్త నినాదాన్ని ఎత్తుకున్న మునీర్ లేకపోవడం జర్నలిస్టు లోకానికి తీరని లోటని



టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ ప్రకటించింది. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మునీర్ స్వస్థలం మంచిర్యాల జిల్లా మందమర్రిలో నిర్వహించిన అంతిమ యాత్రలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకుడు, వి6 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో చీఫ్ సయ్యద్ ఖదీర్, టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకుడు, జనం సాక్షి ఖమ్మం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ షేక్ సుభాన్, కుసుమంచి గ్లోబల్ రియల్ న్యూస్ కరస్పాండెంట్ మహమ్మద్ ఇర్షాద్ అహ్మద్, షేక్ అజీజ్ పాల్గొన్నారు.

## జవహర్ నగర్ దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించిన ఎమ్మెల్యే మట్టా రాగమయి.

### జవహర్ నగర్ అభివృద్ధికి అండగా ఎమ్మెల్యే,ఏఎంసి దోమ.

సత్తుపల్లి మే25(ప్రజా జ్యోతి)

సత్తుపల్లి మున్సిపాలిటీ లో ఉన్న జవహర్ నగర్ అభివృద్ధికి నోచుకోక 15 సంవత్సరాల నుండి అక్కడ ప్రజలకు విద్యుత్ వెలుగులు అర కొరగా ఉండటం, త్రాగునీరు సమస్య ఎన్నో ఏళ్ల నుండి ఇబ్బంది పడుతుండటే,ట్రాక్టర్ తో మంచినీరు ట్యాంకర్ తో ఇప్పటివరకు నీటిని సప్లై చేసేవారు. జవహర్ నగర్ ప్రజలందరూ, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబుతో కలిసి సత్తుపల్లి శాసన సభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ దృష్టికి తీసుకెళ్లినారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మీ సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తానన్న ఆమె ఇచ్చిన మాట ప్రకారం, ప్రభుత్వం ఏర్పడిన తరువాత జవహర్ నగర్ మొత్తాన్ని పరిశీలించి, కరెంటు స్తంభాలు ఎన్ని పడతాయో ఎస్టిమేషన్ ఏర్పాటు చేసి కచ్చితంగా వారందరికీ కరెంటు సప్లై, నీటికీ ఇబ్బంది కూడా ఉండకూడదు అని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఏర్పడిన తర్వాత అధికారులు పిలిపించి జవహర్ నగర్ కు 80 కరెంటు స్తంభాలు అవసరం ఉంటాయని ట్రాన్స్కో డి ఈ రాములు తెలియజే యడంతో,దానికి సంబంధించిన చెక్కును రూ ..14 లక్షలు రూపాయలను అధికారులకు అందజేశారు. వెంటనే కరెంటు స్తంభాలు ఏర్పాటు చేసేందుకు శనివారం రాత్రి ఎమ్మెల్యే సమక్షంలో ఒక పండగ వాతావరణం లో వాటికి పూజలు చేసి కరెంటు స్తంభాలను నిర్మించినారు. అదేవిధంగా వర్షాలు వస్తే నడవని స్థితిలో రోడ్లు ఉండటంతో 5 సిసి రోడ్లను నిర్మించారు. ఇవి చేయడం వలన ప్రజల ఇబ్బంది పడటంతో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు సమక్షంలో జవహర్ నగర్ ఎంత అభివృద్ధి చేసినందుకు సత్తుపల్లి శాసన సభ్యురాలు





జంగాల కాలనీ తోపాటు జవహర్ నగర్ కు నీటి సరఫరాకు ఎటువంటి అంతరాయం లేకుండా ఉంటుందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇంతగా అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే ని చూసి ప్రతి ఒక్కరు అభినందనలు తెలియజేశారు. జవహర్ నగర్ పై ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నందుకు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు ఏ ఎం సి దోమా. పట్టణాన్ని ఆనుకొని ఉన్న జవహర్ నగర్ ఎన్ని సంవత్సరాల నుంచి అభివృద్ధికి నోచుకోక డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కు జవహర్ నగరం ప్రజలందరూ తరఫున ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. గత ప్రభుత్వ కాలంలో ఎంతమందికి ఎన్నో వినతులు అందించినా, ఉపయోగం లేకుండా పోయిందని,కాంగ్రెస్ ప్రభుత్వం లోనే అభివృద్ధి ముందుకు సాగిందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్కో డి ఈ రాములు,ఏఈ శరత్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, వల్లభ నేని శ్రీనివాసరావు, కమల్ పాషా, గొర్లమూరి రామ్మోహన్ రెడ్డి, తోట సుజల రాణి జవహర్ నగర్ గ్రామస్తులు,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులు లేరనే నెపంతో గురుకులాలను మూసివేయడం హేయమైన చర్య

### ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బయ్య అభిమన్యు

టేకులపల్లి,మే25,(ప్రజాజ్యోతి):తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సాంఘిక సంక్షేమ శాఖ పరిధిలోని 12 ఇంటర్మీడియట్ గురుకులాలను విద్యార్థులు లేరనే నెపంతో సర్కారు మూసివేయాలని చూస్తోందని వారు తెలిపారు. ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం తక్షణమే వెనుకకు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి బయ్య



అభిమన్యు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురుకులాలలో పేద , బలహీన వర్గాల నుండి వచ్చిన విద్యార్థులు చదువుతున్నారని వీటిని మూసి వెయ్యడం ద్వారా వారు విద్యకు దూరం అవుతారని వారు అన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థలను మూసి వేసి ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థలకు కట్టబెట్టేలా రాష్ట్ర ప్రభుత్వం కుట్ర చేస్తోందని వారు మండి పడ్డారు. ఈ మూసివేసే విద్యాసంస్థలలో భద్రాచలం గురుకులం కూడా ఉందని ఏజెన్సీ ప్రాంత విద్యార్థులు ఇందులో చదువుతున్నారని దీనిని మూసివేయడం ద్వారా వారి తమ విద్యకు దూరం అయ్యే ప్రమాదం ఉంది అని వారు అన్నారు. ప్రభుత్వ విద్య వ్యవస్థను అభివృద్ధి చేయాల్సిన ప్రభుత్వమే వాటిని మూసివేయడం సిగ్గుచేటు అని ఈ నిర్ణయాన్ని తక్షణమే వెనుకకు తీసుకోవాలని లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని వారు అన్నారు.

## పశువుల అక్రమ రవాణాలను అరికట్టాలి

### - కొండ చరణ్ బీఎస్పీ చర్ల మండల అధ్యక్షులు

చర్ల, మే25, ప్రజాజ్యోతి: చర్ల మండలంలో ఆవుల అక్రమ రవాణా రోజు రోజుకి విపరీతంగా పెరిగిపోతుందని తక్షణమే ఈ అక్రమ రవాణాని అధికారులు అరికట్టాలని బీఎస్పీ చర్ల మండల అధ్యక్షుడు కొండా చరణ్ డిమాండ్ చేశారు. నిబంధనలను తుంగలో తొక్కుతూ అధిక సంఖ్యలో ట్రాలీలలో లారీల ల్లో పశువులను అత్యంత దారుణంగా కుక్కి కుక్కి మెడలు విరిచి కాళ్ళు కట్టేసి నీరు లేకుండా గడ్డి పెట్టకుండా అత్యంత హింసాత్మకంగా పశువుల రవాణా చర్ల మండల కేంద్రంగా కొనసాగుతుందని అన్నారు. అతి పవిత్రంగా భావించే ఆవులు అక్రమ రవాణాకు గురి కావడం పట్ల చర్ల మండల



హిందూ సమాజం ఆందోళన వ్యక్తం చేస్తుందని అన్నారు. రాత్రి పగలు తేడా లేకుండా ఆవుల అక్రమ రవాణా జరుగుతుంటే స్థానిక అధికారులు ఏం చేస్తున్నారని మండిపడ్డారు. సంత పాటదారుల కనుసన్నల్లోనే ఈ అక్రమ రవాణా కొనసాగుతున్నట్లు విస్తృతంగా ప్రజల్లో ప్రచారం జరుగుతుందని తెలిపారు. అధికారులు ఈ విషయాన్ని పట్టించుకోకపోవడం పట్ల అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఆవుల అక్రమ రవాణాని అరికట్టాలని హిందూ సంఘాలు డిమాండ్ చేస్తున్నప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. చర్ల నుండి ములుగు వైపుగా హైదరాబాదుకు ఈ పశువులను తరలిస్తున్నారని అన్నారు. అధికారులు ఈ విషయాన్ని చూసి చూడనట్లు ఉండడంతో కొందరు అక్రమార్కులు ఎటువంటి భయం లేకుండా యథేచ్ఛగా మూగజీవాలను అక్రమ రవాణా చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు. కొన్నిసార్లు ప్రజలు ఫిర్యాదు చేస్తున్నప్పటికీ చర్యలు శూన్యంగా ఉంటున్నాయని అన్నారు. ఒక్కోసారి వార్తలు రాస్తున్న విలేకరులపై కూడా దాడులకు దిగుతున్నారని అన్నారు. కేవలం ఆదివారం ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే జరగవలసిన పశువుల సంత చర్లలో నిరంతరం ప్రతి రాత్రి యథేచ్ఛగా కొనసాగుతుందని తెలిపారు. పంచాయతీ చూపించిన పరిమిత ప్రదేశాల్లో కాకుండా మండలంలో ఇతర ప్రాంతాలలో కూడా ఆవులను అధిక సంఖ్యలో కట్టేస్తున్నారని పశువుల క్రయవిక్రయాలపై కేంద్రం ఎన్నో నిబంధనలు విధించినప్పటికీ ఏమి కూడా పాటిస్తున్నట్టు కనిపించడం లేదని ఆరోపించారు. అంతేకాకుండా బహిరంగ ప్రదేశాల్లో కొన్నిచోట్ల ఆవులు ఎద్దులు గేదలను కబేళాలకు విక్రయాలు చేస్తున్నారని వాటిని హైదరాబాద్ కి తరలిస్తున్నారని తెలుస్తోందని అన్నారు. అధికారులు తప్పనిసరిగా ఈ విషయంపై దృష్టి సారించాలని కోరారు. పశు రవాణా చట్టం 1978 ద్వారా పశువులను ఇతర ప్రాంతాలకు తరలించాలంటే మండల స్థాయి తీర్మానం చేయాల్సి ఉంటుందని ఒక ట్రాలీ అయితే రెండు పశువులు, లారీ అయితే నాలుగు పశువులను మాత్రమే ఎక్కించాలని వాటికి నీరు, మేత తప్పకుండా ఉండాలని ప్రతి అరగంటకు ఒకసారి పశువులను వాహనం దింపి సేదతీరే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. గర్భంతో ఉన్న పశువులను ఎట్టి పరిస్థితుల్లో తరలించకూడదని అలా కాదని రవాణా చేస్తే ఆ వాహనాన్ని పోలీసులు సీజ్ చేయాలని తరలిస్తున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. అయితే ఇక్కడ పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయని జరుగుతున్న పరిణామాల ద్వారా అర్థమవుతుందని, అధికారుల నిర్లక్ష్యం కారణంగా చర్ల మండల కేంద్రం నుంచి భారీ ఎత్తున గోవులు చర్ల మండలం నుండి జిల్లాలకు రాష్ట్రాలకు తరలిస్తున్నారని అన్నారు. తక్షణమే ఈ అక్రమ రవాణాని ఉన్నతాధికారుల జోక్యం చేసుకొని నిలిపివేయాలని అక్రమ పశువుల రవాణాదారులపై కఠినమైన చర్యలు తీసుకొని మూగజీవాలను అక్రమ రవాణా దారుల నుంచి కాపాడాలని డిమాండ్ చేశారు. లేని ఎడల గోవుల రక్షణ కొరకు ఉద్యమిస్తామని హెచ్చరించారు.

## ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

ఇల్లందు అర్బన్, మే 25, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఏరియా జీయం వీసం. కృష్ణయ్య కోరారు. ఆదివారం స్థానిక జీయం కార్యాలయంలో ఏరియాలోని అన్ని గనులు, విభాగాల అధిపతులతో వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జీయం మాట్లాడుతూ జూన్ 2న నిర్వహించే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అన్ని గనులు, డిపార్ట్మెంట్లలో ఉదయం జాతీయ పతాకాన్ని ఎగురవేయాలని, గనులు, కార్యాలయాలలో మామిడి తోరణాలతో కొబ్బరి ఆకులు, అరటి చెట్లు, రంగురంగుల విద్యుత్ దీపాలు, రంగు కాగితాలతో అలంకరించాలని సూచించారు. తెలంగాణ పరుగులో అధిక సంఖ్యలో పాల్గొనాలని, సాయంకాలం జెకె కాలనీ లోని బ్లాక్ డైమండ్ స్టేడియంలో నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ రకాల ప్రదర్శనశాలలు, తెలంగాణ రుచులను తెలిపే తినుబండరాలా శాలలు తెలంగాణ సాంస్కృతిని తెలిపే సాంస్కృతిక కార్యక్రమాలు ఉ ండాలని సూచించారు. ఈ వేడుకలకు హాజర్త ఉద్యోగులు వారి కుటుంబాలు సంతోషించేలా వినోద కార్యక్రమాలు ఏర్పాటు చేసి వేడుకలను ఘనంగా నిర్వహించాలని, అందుకు కావలసిన ప్రణాళికను రూపొందించుకోవాలని సంబంధిత అధికారులకు పలు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ సమావేశంలో ఎస్ఓటూ జీయం రామస్వామి, ఏజి యం (ఐఈడి) యం. గిరిధర్ రావు, జెకె ఓసీ పీఓ కృష్ణ మోహన్, డిజియం (పర్సనల్) జీవీ. మోహన్ రావు, డిజియం (సివిల్) రవి కుమార్, ఈఈ (వర్క్ షాప్) వి. పవన్ కుమార్, సెక్యూరిటీ అధికారి అంజి రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మీసేవ కేంద్రాలకు "పరీక్షా" కాలం

– మీసేవ కేంద్రాల ప్రస్తావన లేకున్నా మూసి ఉంచాలని నోటీసులు

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మే 25.
మండల కేంద్రంలో ఇంటర్మీడియట్ పరీక్షల నేపథ్యంలో ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5:30 గంటల వరకు జిరాక్స్ కేంద్రాలు మూసి ఉంచాలని పోలీసు శాఖ జిరాక్స్ కేంద్రాల నిర్వాహకులకు నోటీ సులు జారీచేసింది. పరీక్షల్లో మాస్ కాపీయింగ్ నివారణకు మైక్రో జిరాక్సు తీయకుండా చర్యలు తీసుకోవడం సహజమే. ఇదంతా బాగానే ఉన్నప్పటికీ గతంలో ఎన్నడూలేని విధంగా ఈ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు




జరుగుతున్న సమయంలో మీ సేవ కేంద్రా లను సైతం మూసి ఉంచాలని పోలీసులు నోటీసులు జారీచేశారు. నోటీసులో మీ సేవ కేంద్రాల ప్రస్తావన లేనప్పటికీ నోటీసులు జారీ చేశారు. దీంతో మండలంలో ఈ నెల 22 నుంచి మీ సేవ కేంద్రాలు ఉదయం నుంచి సాయంత్రం వరకు మూసి ఉంచుతున్నారు. కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు మొదలు కొని సుమారు 350కి పైగా పౌర సేవలు అందించే మీ సేవ కేంద్రాలను మూసి ఉంచడం వల్ల ప్రజలు, దరఖాస్తుదారులు ఇబ్బందులు పడుతున్నారు. పూర్తి అయినా సర్టిఫికెట్లు ప్రింట్ అవుట్ ఇవ్వలేక సతమతమవుతున్నారు. అసలే విద్యార్థులు ధ్రువీకరణ పత్రాలు పొందేకాలం కావడంతో కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి నెలకొంది. అదే జరిగితే ఈ నెల 28 వరకు మీ సేవలు మూసి ఉంచాల్సి వస్తుందని నిర్వాహకులు వాపోతున్నారు. ఉన్నతా ధికారులు స్పందించి జిరాక్స్ మిషన్స్ లేని మీ సేవ కేంద్రాలకు మిన హాయింపు ఇవ్వాలని మీ సేవ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు సునిల్, తెలంగాణ మీ సేవ ఆపరేటర్ అసోసియేషన్ అధ్యకుడు బలవంతరావ్, ఉపాధ్యక్షుడు దేవరగట్టు రాజేశ్వర్ , మీసేవ నిర్వాహకులు కోరుతున్నారు.

## మిల్లా మ్యాగీ ఆరోపణలపై రాష్ట్ర ప్రభుత్వం విచారణ

మొదటిపేజీ తరువాయి..

డీసీపీ సాయి శ్రీ ఆధ్వర్యంలో విచారణ చేపట్టింది. మిస్ వరల్డ్ కంటిస్టెంట్‌లను అడిగి పోటీల నిర్వహణ తీరు, ఏమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారా, మిస్ ఇంగ్లండ్ మిల్లా మాగీ ఆరోపణల్లో ఏ మేరకు నిజం ఉందన్న వివరాలను అడిగి తెలుసుకుంటున్నారు. వీడియోలను సైతం రికార్డు చేస్తుండటం గమనార్హం. దేశ పరువు, ప్రతిష్టకు సంబంధించిన అయిన నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి నేరుగా ఏప్పటికప్పుడు విచారణ వివరాలను అడిగి తెలుసుకుంటున్నట్టు సమాచారం. కంటిస్టెంట్‌లతో పాటు మిస్ వరల్డ్ సీఈఓ జూలియా మోర్లీ, పర్యాటక శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్ నుంచి సైతం పోటీల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మిల్లా మాగీ పాల్గొన్న డిన్నర్ లో ఎవరెవరు పాల్గొన్నారు, ఆరోజు ఆమెతో కూర్చున్న వారి వివరాల వంటి వాటితో పాటు పూర్తి వివరాలను సేకరించి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనున్నారు. మిస్ ఇంగ్లండ్ చేసిన ఆరోపణల్లో వాస్తవం లేదని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ తెలిపారు. మిస్ ఇంగ్లండ్ కేవలం 8 రోజులు మాత్రమే ఇక్కడ ఉన్నారని, ఆమె ఆరోపణల నేపథ్యంలో కంటెస్టెంట్లతో మాట్లాడామని, ఎక్కడ తమకు ఇబ్బంది ఎదురుకాలేదని కంటెస్టెంట్ల చెప్పారని అన్నారు. చౌమహల్లా ప్యాలెస్ విందులో మిస్ ఇంగ్లండ్, మిస్ వేల్స్ ఒకే టేబుల్ వద్ద ఉన్నారని, అక్కడ ఎవరూ తమతో తప్పుగా ప్రవర్తించలేదని మిస్ వేల్స్ చెప్పారని, ఎక్కువ మంది సెల్ఫీల అడగడంతో ఇబ్బంది



పడినట్లు తెలిపారని పేర్కొన్నారు. మిస్ ఇంగ్లండ్ కూర్చున్న దగ్గర ఓ సీనియర్ ఐఏఎస్ అధికారి కుటుంబంతో ఉన్నారని, ఆ సీనియర్ ఐఏఎస్ గురించి అందరికి తెలుసని, అలాంటి వ్యక్తి కాదని తెలిపారు. ఆరోపణలపై నిర్వాహకులు యూకేలో విచారణ జరుపుతున్నారని, మిస్ ఇంగ్లండ్ ఆరోపణలపై వార్త రాసిన టాబ్లెయిడ్‌కి ప్రాధాన్యత లేదని, ఈ నెల 31న జరిగే ఫైనల్ కోసం ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. హైదరాబాద్‌లో ఉన్న టైంలో ధనవంతులైన పురుష స్పాన్సర్లను అలరించాలనడంతో ఎంతో ఒత్తిడికి గురయ్యాని మిస్ ఇంగ్లండ్ మిల్లా మాగీ మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్‌పై మిస్ ఇంగ్లండ్ మిల్లా మాగీ సంచలన ఆరోపణలు చేశారు. తెలంగాణపై గౌరవం పెరిగిందని, అతిథ్యం బాగుందని మెచ్చుకుంటూనే తాము పోటీలకు వచ్చామో, దేనికి వచ్చామో అర్థం కాలేదని, ఇవేం పోటీలని పేర్కొన్నారు. మిస్ వరల్డ్ 2025 పోటీల నుంచి అర్ధాంతరంగా వైదొలిగిన ఆమె ఇంగ్లాండ్ చేరిన తరువాత చేసిన ఈ వ్యాఖ్యల్ని బ్రిటిష్ మీడియా ప్రచురించింది. ఈ కథనాలను మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్ సీఈవో జూలియా మోర్లే ఖండించారు. ఆ వాదనలు నిరాధారమైనవని తెలిపారు. మిల్లా మ్యాగీ చేసిన సంచలన ఆరోపణలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. మిస్ వరల్డ్ లాంటి అంతర్జాతీయ వేదికలపై మహిళల పట్ల వివక్షాపూరిత ఆలోచనలు ఉన్న వారిని, వ్యవస్థను ఎదిరించడానికి చాలా ధైర్యం కావాలన్నారు కేటీఆర్. ఈ విషయంలో ఇంగ్లాండ్‌కు చెందిన మిస్ వరల్డ్ కంటెస్టెంట్ మిల్లా మ్యాగీ ఓ బలమైన మహిళగా నిలిచారు. మా తెలంగాణ రాష్ట్రంలో మీరు చేదు అనుభవాన్ని ఎదుర్కొన్నందుకు మేం చింతిస్తున్నాం అన్నారు.

వాస్తవానికి తెలంగాణలో మహిళలను గౌరవించే గొప్ప సంస్కృతి, సాంప్రదాయాలు ఉన్నాయి. మా రాష్ట్రంలో మహిళలను పూజిస్తాం, గౌరవిస్తాం, వారి అభివృద్ధికి సమాన అవకాశాలను కల్పిస్తాం. రాణి రుద్రమ, చిట్యాల ఐలమ్మ వంటి ధీర వనితలు పుట్టింది మా తెలంగాణ మట్టిలోనే. దురదృష్టవశాత్తూ మీరు (మిల్లా మ్యాగీ) ఎదుర్కొన్న ఈ చేదు అనుభవం నిజమైన తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేది కాదు. . మీరు ఈ బాధ నుంచి త్వరగా రికవర్ కావాలని కోరుకుంటున్నాం. ఏ ఒక్క మహిళ, ఆడపిల్ల గానీ ఇలాంటి భయానక అనుభవాలను ఎదుర్కోకూడదని ఒక అమ్మాయి తండ్రిగా నేను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. బాధితురాలిని విమర్శించడం, ఆమెను తప్పుగా చూపించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను. అదే సమయంలో తెలంగాణలో తనకు జరిగిన చేదు అనుభవంపై మిస్ ఇంగ్లాండ్ మిల్లా మ్యాగీ చేసిన ఆరోపణలపై పూర్తి స్థాయిలో విచారణ జరగాలని' బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా కేటీఆర్ చేసిన పోస్ట్ హాట్ టాపిక్ అవుతోంది.తెలంగాణ ప్రభుత్వం పట్ల అందాల పోటీలో పాల్గొనేందుకు వచ్చి తిరిగి స్వదేశానికి వెళ్లిపోయిన మిస్ ఇంగ్లండ్ చేసిన సంచలన ఆరోపణలపై సీపీఐ నారాయణ స్పందించారు. వాస్తవానికి అందాల పోటీలు మంచివి కావు, ఆడవారిని కించపరిచే విధంగా ఈ పోటీలు ఉంటాయని చెప్పినందుకు కొందరు నాపై తీవ్ర విమర్శలు చేశారు. నేను ఎందుకు అలా మాట్లాడనో ఇప్పుడైనా అర్థమైందా అని సీపీఐ నారాయణ ప్రశ్నించారు.

# మహిళల సిందూరం తుడిస్తే ఏం జరుగుతుందో చూపించాం

### ఆపరేషన్ సిందూర్ విజయవంతం నేపథ్యంలో పట్టణంలో బీజేపీ ర్యాలీ
### దాడులు చేస్తే చూస్తూ ఊరుకోమన్నా మాజీ మంత్రి

ఎల్లారెడ్డి మే 25 (ప్రజా జ్యోతి ):
జమ్మూ కాశ్మీర్ పహాల్గం పాకిస్తాన్ ఉగ్రవాదుల దాడిలో హతమైన భారత పౌరుల మహిళల సింధూరం తుడిపిస్తే ఏం జరుగుతుందో చూపించమని మాజీ మంత్రి నేరెళ్ల ఆంజనేయులు, బిజెపి జిల్లా అధ్యక్షులు నీలం రాజులు అన్నారు. ఆదివారం ఎల్లారెడ్డి పట్టణంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఆర్మీ జవానులకు మద్దతుగా అంబేద్కర్ చౌరస్తా నుంచి బస్టాండ్ మీదుగా గాంధీ చౌక్ వరకు సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. పాకిస్తాన్ ఉగ్రవాద ముఖాలపై భారత సైన్యం విరోచితంగా పోరాడుతూ ఆపరేషన్ సింధూరం విజయవంతం చేసిన సందర్భంగా నిర్వహించమన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి నేరెళ్ల ఆంజనేయులు మాట్లాడుతూ, జాతీయ జెండాను చూడగానే ప్రతి ఒక్కరిలో దేశభక్తి, ఉద్వేగం ఉప్పొంగుతాయని అన్నారు. మహిళల సిందూరం తుడిస్తే ఏం జరుగుతుందో ఆపరేషన్ సిందూర్ నిరూపించిందని ఉగ్రవాదులు ఈ దేశం వైపు కన్నెత్తి చూడకుండా ప్రధాని నరేంద్ర మోడీ గట్టిగా జవాబిచ్చాంమన్నారు. మన సైనిక దళాల పరాక్రమాన్ని దేశ ప్రజలంతా చూశారు. శత్రు భూభాగంలోకి వెళ్లి ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేశాం అని ఆయన పేర్కొన్నారు. ఉగ్రవాదులు



ఎక్కడున్నా అంతం చేయాలన్నదే ప్రధాని మోదీ సంకల్పమని, భారత్‌పై దాడి చేస్తే అదే వారికి చివరి రోజవుతుందని మాజీ మంత్రి హెచ్చరించారు. దేశానికి సరైన సమయంలో మోదీ సరైన నాయకుడిగా నిలిచారని ప్రశంసించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు నీలం రాజులు మాట్లాడుతూ..దేశాన్ని పాలించుకోలేక భారత్ లో కల్లోలం సృష్టిస్తున్నారన్నారు. భారత్‌లో జరిగిన ఉగ్రదాడులన్నింటి వెనుక పాకిస్థాన్ హస్తం ఉందని ఆరోపించారు. వారి దేశాన్ని వారు పాలించుకోలేక, అభివృద్ధి చెందుతున్న భారత్‌లో కల్లోలం సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారు. దేశ విభజన జరిగినప్పటి నుంచి మనపై అనేక దాడులు జరిగాయని మన అభివృద్ధిని చూసి పాకిస్థాన్ అసూయతో రగిలిపోతోందని అన్నారు. ఇలాంటి కీలక సమయంలో ప్రధాని మోదీకి అండగా నిలిచారన్నారు. దాడులు చేస్తే చూస్తూ ఊరుకోమని, ఇది కొత్త భారతం అని పాకిస్థాన్ గ్రహించాలని స్పష్టం చేశారు. ఉద్యమంలో పాల్గొన్న ఆర్మీ, నేవి సేవలకు కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యమంలో పాల్గొని తిరిగి ఇంటికి వచ్చిన ఆర్మీ జవాన్ శివకు బిజెపి నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి నేరెళ్ల ఆంజనేయులు, రాష్ట్ర నాయకులు, అసెంబ్లీ ఇన్చార్జ్ భాణల లక్ష్మారెడ్డి, జిల్లా అధ్యక్షులు నీలం రాజులు,



డాక్టర్, మర్రి రామి రెడ్డి, మర్రి బాలకిషన్, బత్తిని దేవేందర్, బాబు రెడ్డి, జిల్లా జనరల్ సెక్రెటరీ రవీందర్ రావు, గంగారెడ్డి,సాయిలు, మహిళా మోర్చ అధ్యక్షురాలు హారిక, సుజాత, అసెంబ్లీ ఇంచార్జ్ లింగారావు, వివిధ మండలాల అధ్యక్షులు ఎల్లారెడ్డి ఇంచార్జ్ రాజ్ మోహన్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు రాజేష్, మండల అధ్యక్షులు నర్సింలు, లింగంపేట్ మండల అధ్యక్షులు క్రాంతి, జనరల్ సెక్రెటరీ నరేష్, బీజేవైయం పట్టణ అధ్యక్షులు శంకర్,మాజీ పట్టణ అధ్యక్షులు సతీష్, సీనియర్ నాయకులు నక్క గంగాధర్, బాలరాజ్, ప్యాలాల రాములు, పోచయ్య రమేష్ ,గజానంద్, సాయిరెడ్డి,గణేష్, శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# మిల్లా మాగీ ఆరోపణలపై విచారణ జరపాలి..?

జె.జె.సి.పి. బాబూ రావు రీసెర్చ్ స్కాలర్

రామారెడ్డి, మే 25 (ప్రజా జ్యోతి)
తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న మిస్ వరల్డ్ 2025 పోటీలపై నిరసనలతో పాటు అంతే తీవ్రంగా విమర్శలు వెలువెత్తుతూనే ఉన్నాయి. మొత్తంగా 'అందాల పోటీలను రద్దు చేయాలి' అని అంటూ మహిళా సంఘాలు తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అనేక ఆందోళనలు నిర్వహించారు. నిరసనలు తెలియజేయకుండా ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా పోలీసులు ప్రగతిశీల మహిళా సంఘం జాతీయ నాయకురాలు వి.సంధ్యని ఏకంగా గృహ నిర్బంధానికి గురిచేసి అనేక మంది మహిళా సంఘాల నాయకురాలను మరియు కార్యకర్తలను అక్రమంగా అరెస్ట్ చేసి ప్రజాందోళనల మేరకు విడుదల చేశారు. ఎన్నికల్లో మహిళలకి తాయిలాలు ప్రకటించి వారి ఓట్లతోనే గద్దెనెక్కి అంతిమంగా వారి పైననే నిర్బంధం కొనసాగించడం నిర్బంధ పాలనకు నిదర్శనంగా నిలుస్తుంది అని చెప్పవచ్చు.

**రాష్ట్రంలో ఎన్నో సమస్యలు తిష్ట..!**

పరచుకుని ఉండగా ప్రభుత్వం వాటిని విస్మరించి నిర్బంధాన్ని ప్రయోగించి మొండి పట్టుదలతో అందాల పోటీలను నిర్వహిస్తూనే ఉంది. కాని ఈ అందాల పోటీల నిర్వహణ వలన పేద మరియు మధ్య తరగతి ప్రజలకు ఒరిగేది ఏమి లేదు. మార్కెట్ ప్రపంచంలో కార్పొరేట్ల మరియుసామ్రాజ్యవాదుల ప్రయోజనాల కోసమే అందాల పోటీలను నిర్వహిస్తున్నారు అని అనడంలో ఏమాత్రం అతిశయం లేదు అని చాలా స్పష్టంగా చెప్పవచ్చు. ఇది ఇలా ఉండగా గత వారం కిందట ఐకానిక్ రామప్ప ఆలయాన్ని సందర్శించిన సమయంలో స్థానిక మహిళలు అందాల పోటీదారుల పాదాలను కడిగించడంపై అనేకంగా విమర్శలు వెల్లువెత్తాయి. ప్రపంచ సుందరి కిరీటాన్ని సాకారం చేసుకోవాలనే



లక్ష్యంతో మే 7 నాడు హైదరాబాద్ చేరుకున్న 24 ఏళ్ల మిస్ ఇంగ్లాండ్ మిల్లా మాగీ ఇటీవల ఆ అందాల పోటీల నుంచి మధ్యలోనేనిష్క్రమించడం ప్రపంచవ్యాప్తంగా పెను సంచలనం సృష్టించింది అని చెప్పవచ్చు. ఈ రకంగా 72 ఏండ్ల ప్రపంచ సుందరి పోటీల్లో ఇంగ్లండ్ నుంచి ఓ పోటీదారు అర్థాంతరంగా పోటీ మధ్యలోనే వైదొలగడం ఇదే మొదటిసారి కావడం గమనార్హం.

**మిల్లా మాగీ అందాల పోటీలలో తాను...!**

ఎదుర్కొన్నఅవమానాలను బ్రిటీష్ మీడియాతో తీవ్రమైన మనోవేదనతో వ్యక్తీకరించడాన్ని సైతం చాలా స్పష్టంగా గమనించవచ్చు. 'మిస్ వరల్డ్ పోటీలు విలువలతో కూడి ఉంటాయి అని నేను భావించాను. సమాజంలో మార్పు కోసం ముఖ్యంగా భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిగా నిలిచి ప్రపంచ కిరీటం సాధించాలన్న ఆశతో నేను ఈ పోటీల్లో పాల్గొనడానికి వెళ్ళాను. కాని ఊహించని అనుభవాలు ఎదురయ్యాయి. ఏదో ఆటబొమ్మలా కూర్చోవాల్సి వచ్చింది. అక్కడ కొనసాగడానికి నా నైతికత ఒప్పుకోలేదు. ఏదో వినోదం పండించడానికే వచ్చినట్టు నిర్వాహకులు నన్ను చూశారు. ధన్యవాదాల పేరుతో ధనవంతులైన కొందరు మధ్య వయసు మగవారిని ఎంటర్‌టైన్ చేయమని నాకు చెప్పారు. మగ స్పాన్సర్ల ముందు నన్ను నడిపించారు. నాకు అది చాలా తప్పు అనిపించింది. ధనవంతులను అలరించేందుకు నేను ఇక్కడికి రాలేదు అని నాకు అనిపించింది. నేను ఏ అంశంపై సేవా కార్యక్రమాల గురించి ప్రచారం చేస్తున్నానో దాని గురించి మాట్లాడాలి అని అనుకున్నప్పుడల్లా అక్కడున్న మగవారు సంబంధ లేని విషయాల గురించి నాతో మాట్లాడుతూ తీవ్ర ఇబ్బందులకు గురిచేసేవారు. ఉదయం నుంచి రాత్రి వరకు ఈవినింగ్ గౌనులు ధరించి విపరీతమైన మేకప్ వేసుకొని ఉండాలి. ఇంకా ఇలాంటి అనేక చేదు అనుభవాలు నేను చెప్పుకోలేని తీవ్ర ఇబ్బందులకుగురిచేశాయి. మొత్తంగా నిర్వాహకుల తీరుతో 'నేనేమైనా వేశ్యనా' ఏంటి? అనే భావన నాలో కలిగింది. అంతిమంగా నేను ఒక వేశ్య అనుకునే స్థాయికి నన్ను దిగజారేలా చేశారు. నిర్వాహకులు నా పట్ల వ్యవహరించిన తీరు ఎంతో దారుణంగా ఉండేది. అది నాకు అస్సలు నచ్చలేదు. ఈ అనైతిక వ్యవహారాలు నచ్చకపోవడం వల్లే నేను అందాల పోటీల నుంచి వైదొలగాలి అని నిర్ణయించుకున్నాను. నిర్వాహకుల వ్యవహారాలతో కొన్ని రోజుల పాటు నాకు నిద్ర కూడా పట్టలేదు. పోటీల నుంచివైదొలుగబోతున్నట్టు ముందుగానే అమ్మకు చెప్పాను. ఇంగ్లండ్ చేరుకోగానే అమ్మను పట్టుకొని ఏడ్చేశాను. నన్ను మరియు ఇతర పోటీదారులను వారు అంగడి సరుకుగా చూశారు. నా బాధలను అమ్మతో చెప్పుకొన్నాను' అని మిల్లా మాగీ బ్రిటిష్ టాబ్లాయిడ్ 'ది సన్' కి ఇచ్చిన ఇంటర్వ్యూలో సంచలన వ్యాఖ్యలు చేయడం నేడు సర్వత్రా చర్చనీయాంశంగా మారాయి. మిల్లా మాగీని ఇలా పురుషాధిక్యత సవాల్ విసురుతుంటే ఇక సామాన్య మహిళల పరిస్థితులు మరెంత తీవ్రంగా ఉండగలవో ఊహించవచ్చు. అయితే 'మిస్ ఇంగ్లండ్ మిల్లా మాగీ చేసిన ఆరోపణలు నిరాధారమైనవి. యు.కె పత్రికా కథనాలు వాస్తవ దూరం. అవి మిస్ వరల్డ్ సంస్థ ప్రతిష్ఠను దిగజార్చేలా ఉన్నాయి. భారత్‌లో పోటీ జరుగుతున్న సమయంలో మిల్లా మాగీ చాలా సంతోషంగా ఉన్నారు. వాటికి సంబంధించిన వీడియోలు కూడా విడుదల చేశాం. తన తల్లి ఆరోగ్యం క్షీణించిందని మిల్లా మాగీ చెప్పడంతోనే పోటీల నుంచి వైదొలగడానికి ఆమెకు అనుమతినిచ్చాం' అని మరోవైపు మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్ సీఈవో, ఛైర్‌పర్సన్ జూలీ మోర్లే పేర్కొనడం గమనార్హం. అయితే మిల్లా మాగీ ఆరోపణలపై జాతీయ మహిళా కమిషన్ సుమోటోగా విచారణను జరిపిస్తే పూర్తిస్థాయి వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఆ రకంగా సంబంధిత బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం నేడు ఎంతైనా ఉంది.

**అందాల ఆరబోతల ద్వారా...!**

అంతర్జాతీయ కంపెనీల నుంచి తెలంగాణకు పెట్టుబడులను తీసుకురావాలి అనే ప్రభుత్వ విపరీతబుద్ధిని ప్రజానీకం తీవ్రంగా ప్రతిఘటిస్తూనే ఉన్నారు. 'ప్రపంచ సుందరి పోటీలకు కాలం చెల్లింది. ప్రపంచాన్ని మార్చడానికి నీ గొంతు విప్పడం ముందు ఆ కిరీటాలు, సాషేలు ఎందుకూ పనికిరావు' అని మిస్ ఇంగ్లాండ్ మిల్లా మాగీ పేర్కొనడం గమనార్హం. మిల్లా మాగీ ఆరోపణలతో మొత్తంగా అందాల పోటీల అస్తిత్వం ప్రమాదంలో పడినది అని నిస్సందేహంగా చెప్పవచ్చు. 'మిస్ వరల్డ్' పోటీల నిర్వహణ డొల్లతనాన్ని మిల్లా మాగీ వెలుగులోకి తీసుకువచ్చి సాటి



మహిళలకు కనువిప్పు కలిగించారు అని చాలా స్పష్టంగా చెప్పవచ్చు. ఏది ఏమైననూ అందాల పోటీల ముసుగులో కొనసాగుతున్న అనైతికతను ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాల్సిన అవసరం తప్పకుండా ఉంది. అంతేకాకుండా అందాల పోటీలను సమూలంగా నిషేధించే దిశగా ప్రజలు ఉద్యమించాల్సిన అవసరం నేడు ఎంతైనా ఉంది.

# సైనిక దళాల పారాక్రమం అద్భుతం

మొదటిపేజీ తరువాయి..

కానీ వంచిత, పీడిత, అణగారిన, దళితులు, వెనుకబడినవర్గాలను ప్రధాన స్రవంతిలోకి తేవటమే లక్ష్యం. ఆపరేషన్ సిందూర్‌లో సైనిక దళాలు ధైర్య సాహసాలు ప్రదర్శించాయని ప్రధాని మోదీ చెప్పారు. శరవేగంతో వికసిత్ భారత్ కోసం పనిచేయాలని, బలోపేతం కావటంతోపాటు సాధికారత సాధించటంపై దృష్టి సారించాలని ప్రధాని చెప్పారని జేపీ నడ్డా తెలిపారు. ఆదివారం ఒక్కరోజు జరిగే ఈ సమావేశంలో ప్రధాని మోదీతోపాటు కేంద్రమంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్‌సింగ్, జేపీ నడ్డా పాల్గొన్నారు. టీడీపీ అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు మినహా 19 ఎన్‌డీఏ పాలిత రాష్ట్రాల సీఎంలు, డిప్యూటీ సీఎంలు ఈ సమావేశానికి హాజరయ్యారు. వారిలో అసోం సీఎం హిమంత బిశ్వ శర్మ, ఉత్తర్‌పదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్, దిల్లీ సీఎం రేఖా గుప్తా, మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్, బిహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్, రాజస్థాన్ సీఎం భజన్‌లాల్ శర్మ, నాగాలాండ్ సీఎం నెఫ్యూ రియో, మేఘాలయ సీఎం కాన్రాడ్ సంగ్మా, త్రిపుర సీఎం మాణిక్ సాహా, అరుణాచల్ ప్రదేశ్ సీఎం పెమా ఖండూ, ఒడిశా ముఖ్యమంత్రి మోహన్‌చరణ మాఝి, హరియాణా సీఎం నయాబ్ సింగ్ సైనీ, ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి, గోవా సీఎం ప్రమోద్ సావంత్, మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్, గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్ ఉన్నారు.

కాగా.. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా దేశమంతా ఏకమైందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో సైన్యం చూపించిన ధైర్య సాహసాలకు ప్రతి భారతీయుడు గర్వపడుతున్నట్లు చెప్పారు. 122వ మన్ కీ బాత్ రేడియో కార్యక్రమంలో భాగంగా దేశ ప్రజలను ఉద్దేశించి ప్రధాని మాట్లాడారు. నక్సలిజానికి వ్యతిరేకంగా పోరాటం కొనసాగుతోందని ప్రధాని మన్ కీ బాత్‌లో తెలిపారు. మావోయిస్టుల హింసాత్మక చర్యలు క్రమంగా తగ్గుతున్నాయని, దంతెవాడ ఆపరేషన్‌లో జవాన్లు ఎంతో సాహసం చూపారని మోదీ కొనియాడారు. ఆపరేషన్ సిందూర్‌తో దేశ ప్రజలందరూ భావోద్వేగానికి గురయ్యారని తెలిపారు.'ఉగ్రవాదానికి వ్యతిరకేంగా చేసే పోరాటంలో ఆపరేషన్ సిందూర్ కొత్త ఉత్సహాన్ని నింపింది. మన సైన్యం ప్రదర్శించిన ధైర్యసాహసాలు ప్రతి భారతీయుడిని తల ఎత్తుకునేలా చేసింది. కచ్చితత్వంతో పీవోజేకేలోని ఉగ్రవాద క్యాంపులపై సైన్యం జరిపిన దాడులు అద్భుతం. మొత్తం దేశం ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఏకమైంది. ఉగ్రవాదాన్ని అంతం చేయాలనేది ప్రతి భారతీయుడి సంకల్పం. మన రోజువారీ జీవితంలో సాధ్యమైనంత వరకు దేశంలోనే తయారైన వస్తువులను వాడాలి. ఇది కేవలం ఆర్థిక ఆత్మ నిర్భరత కోసం మాత్రమే కాదు. జాతి నిర్మాణంలో ఒక భావన లాంటింది' అని మోదీ అన్నారు. ఆపరేషన్ సిందూర్ కేవలం సైనిక చర్య మాత్రమే కాదు. మన సంకల్పం, ధైర్యం, దేశభక్తితో నిండిన నవభారతానికి నిదర్శనం. అనేక



కుటుంబాలు దీనిని తమ జీవితాల్లో భాగంగా చేసుకున్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో పుట్టిన పిల్లలకు సిందూర్ అని పేరు పెట్టారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత అనేక నగరాలు, గ్రామాలు, పట్టణాల్లో తిరంగ యాత్రలు నిర్వహించారు. సివిల్ డిఫెన్స్ వాలంటీర్లుగా అనేక నగరాల నుంచి యువత ముందుకు వచ్చారు. కవితలు రాయడం, సంకల్ప గీతాలు పాడటం, పిల్లలు గొప్ప సందేశాలతో చిత్రాలను వేశారు' ప్రధాని మోదీ చెప్పారు. మరోవైపు మావోయిస్టుల హింసాత్మక చర్యలు క్రమంగా తగ్గుతున్నాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. దంతెవాడ ఆపరేషన్‌లో జవాన్లు చూపిన సాహసాన్ని ఆయన కొనియాడారు. నక్సలిజానికి వ్యతిరేకంగా పోరాటం కొనసాగుతోందని చెప్పారు. నక్సలిజం నిర్మూలనలో గర్వించే విజయం సాధించామన్నారు. తెలంగాణలోని సంగారెడ్డి మహిళల గురించి ప్రధాని మోదీ మన్‌కీ బాత్‌లో ప్రస్తావించారు. వ్యవసాయంలో డ్రోన్ల వినియోగాన్ని ఆయన ప్రశంసించారు. ఇదిలా ఉండగా, ఎన్‌డీఏ మీటింగ్‌కు హాజరయిన సీఎంలు, డిప్యూటీ సీఎంలు, మంత్రులు అందరూ మన్‌కీ బాత్ కార్యక్రమంలో మోదీ మాటాలను ఆలకించారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967